epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శ్రీకాకుళం
29-12-2024 ఆదివారం
సంపుటి: 30 సంచిక: 331
పేజీలు: 16 వెల: 8.00
Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
WWW.VAARTHA.COM fb.com/vaartha

# మరింత నాణ్యమైన వైద్య సేవలు


శనివారం వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

**190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు నిర్ణయం: సిఎం చంద్రబాబు**

**108 అంబులెన్స్ సిబ్బంది, డ్రైవర్లకు అదనంగా రూ.4వేలు**

**ఇన్సూరెన్స్ పద్ధతిలో ఎన్టీఆర్ వైద్యసేవ**

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోం దని సిఎం చంద్రబాబు వెల్లడించారు.,. వైద్య ఆరోగ్యశాఖను మళ్లీ గాడిన పెట్టి, పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా పలు కీలక ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదంతెలిపారు. ఉండవల్లి లోని తననివాసంలో వైద్య ఆరోగ్య శాఖపై >>2


శనివారం న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో మన్మోహన్ పార్థివ దేహంవద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ తదితరులు

# మన్మోహన్‌కు కన్నీటి వీడ్కోలు

## న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

2లో



**మెల్‌బోర్న్‌లో నితీశ్‌రెడ్డి సిక్సర్ల రికార్డు..**

కడప జిల్లాలో

## ఘోర విషాదం

**ఒకే కుటుంబంలో నలుగురు మృతి**

2లో






29-12pg2exHMNWJQE.qxd:29-12pg2exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1



# మెల్‌బోర్న్‌లో నితీష్‌రెడ్డి సిక్సర్ల రికార్డు..



శనివారం మెల్‌బోర్న్ టెస్ట్‌లో సెంచరీ చేసిన నితీష్ కుమార్ రెడ్డి

**మెల్‌బోర్న్, డిసెంబరు 28:** బాక్సింగ్‌డే టెస్టులో యువ ఆటగాడు నితీష్‌కుమార్‌రెడ్డి తన మొదటి హాఫ్ సెంచరీ సాధించి 'పుష్ప' తరహాలో సంబరాలు చేసుకున్న తర్వాత, సెంచరీ చేయడం విశేషం. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024,25 నాలుగో టెస్ట్ మ్యాచ్ మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతోంది. తాజాగా భారత యువ ఆటగాడు నితీశ్‌కుమార్ రెడ్డి సెంచరీ చేయడం చర్చనీయాంశంగా మారింది. నితీష్‌కుమార్‌కి ఇదే తొలి టెస్టు సెంచరీ కాగా, అభిమానులు సోషల్ మీడియా వేదికగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. సూపర్, గ్రేట్ అని మెచ్చుకుంటూ కామెట్లు చేస్తున్నారు. ఆస్ట్రేలియాపై నితీష్ కుమార్‌రెడ్డి తన టెస్టు కెరీర్‌లో తొలి అర్ధసెంచరీని నమోదు చేసి, తాజాగా సెంచరీ కూడా పూర్తి చేశాడు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న తన టెస్ట్ కెరీర్‌లో మూడో మ్యాచ్‌లో ఆరో ఇన్నింగ్స్‌లో ఆయన ఈ అర్ధసెంచరీని సాధించాడు. మిచెల్ స్టార్క్ వేసిన వైడ్ డెలివరీలో నితీష్ బంతిని ఆఫ్ సైడ్‌లోకి ముందుకు పంపించాడు. ఆ క్రమంలో నితీష్ మొదటి టెస్ట్ హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఈ అద్భుతమైన షాట్ తర్వాత నితీష్ టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ పుష్ప సినిమా స్టైల్‌లో తన క్రికెట్ బ్యాట్‌ను తగ్గేదేలే అంటూ ఒక స్టిల్ ఇచ్చాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25లో నితీష్ భారత్ తరఫున టెస్టు క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఆడిన ప్రతి టెస్టు మ్యాచ్‌లో నితీష్ 40కి పైగా పరుగులు చేశాడు.

**నితీష్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు :**

బోర్డర్ గవాస్కర్ టెస్ట్ ట్రోఫీ 2024లో ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్‌లో జరుగుతున్న నాలుగవ టెస్టు మ్యాచ్‌లో సెంచరీ సాధించిన విశాఖపట్నం యువకుడు కె.నితిష్ కుమార్ రెడ్డికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. టెస్టు మ్యాచ్‌లలో ఈ ఘనత సాధించిన భారతీయ క్రికెటర్లలో మూడో అతి పిన్న వయస్కుడు కావడం మరింత సంతోషం కలిగిస్తున్నదన్నారు. రంజీలో ఆంధ్రా తరఫున ఎన్నో విజయాలు సాధించిన నితీష్ అండర్ 16లో సైతం అద్భుత విజయాలు అందుకున్న విషయం మనకు తెలిసిందేనని అన్నారు. ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని, భారత క్రికెట్ జట్టులో ఉండి దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింప జేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.

**మంత్రి లోకేశ్ అభినందనలు:** మెల్‌బోర్న్ టెస్టులో శతకం సాధించిన నితీశ్‌కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. విశాఖ కుర్రాడు నితీష్‌రెడ్డి ఆసీస్‌పై అద్భుత శతకం చేశారని కొనియాడారు. ఒత్తిడిలోనూ నితీష్ అద్భుత శతకం సాధించారని, అతని ధైర్యం, పట్టుదల, సంకల్ప శక్తిని చూసి గర్విస్తున్నామన్నారు.

**నితీష్‌కు రూ.25 లక్షలు నగదు ప్రోత్సాహం:**

ఎసిఎ తరఫున క్రికెటర్ నితీశ్‌కు రూ.25 లక్షలు నగదు ప్రోత్సాహకాన్ని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్ ప్రకటించారు. నితీష్‌కు అభినందనలు తెలిపిన శివనాథ్, త్వరలోనే సిఎం చేతుల మీదుగా నగదు బహుమతిని అందిస్తామని అన్నారు. దేశంలోనే అత్యాధునిక వసతులతో స్టేడియాన్ని అమరావతిలో నిర్మిస్తామని, ఐపిఎల్ మ్యాచ్‌లు ఆడేలా విశాఖ స్టేడియం సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఎపికి కూడా ఐపిఎల్ టీమ్ ఉండేలా ఎసిఎ ఆలోచన చేస్తోందని వెల్లడించారు.



నిగమ్‌బోధ్ ఘాట్‌వద్ద మన్మోహన్ పాడెమోసిన రాహుల్ గాంధీ





శనివారం నిగమ్‌బోధ్ ఘాట్‌వద్ద మన్మోహన్ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న సోనియా గాంధీ

# మన్మోహన్‌కు కన్నీటి వీడ్కోలు

### న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్‌ఘాట్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

### కడసారి భౌతిక కాయాన్ని దర్శించి నివాళుర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు ఖర్గే, సోనియా, రాహుల్, తెలంగాణ సిఎం రేవంత్ తదితర ప్రముఖ నేతలు

### భూటాన్ రాజు వాంగ్చుక్, మారిషస్ విదేశాంగమంత్రి తదితర విదేశీ ప్రముఖులు సైతం హాజరు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్థివదేహానికి లక్షలాది మంది కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు ముగిశాయి. ఎఐసిసి ప్రధాన కార్యాలయం నుంచి ఆర్మీ ఫిరంగిరైలులో పార్థివదేహాన్ని ఉంచిన అంతిమయాత్ర ఊరేగింపుగా సాగిన తర్వాత ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. మన్మోహన్ చితికి ఆయన పెద్దకుమార్తె ఉపిందర్‌సింగ్ నిప్పంటించారు. మన్మోహన్‌సింగ్‌ను గురుతుల్యుడుగా భావించే కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ పాడె మోశారు. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డా, కిరణ్‌రిజిజు, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా హాజరై మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తుది వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. ఆ సమయంలో మూడు సైన్యాలు మాజీ ప్రధానికి సెల్యూట్ చేశాయి. ఈక్రమంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్థివదేహాన్ని త్రివర్ణ పతాకంతో కప్పి ఉంచారు. అంత్యక్రియలకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, మారిషస్ విదేశాంగమంత్రి, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు సందర్శనార్థం శనివారంఉదయం ఎఐసిసి ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంకగాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపి మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడి నుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటేఉన్నారు. 92 యేళ్ల మన్మోహన్‌సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటి వద్ద అకస్మాత్తుగా స్పృహకోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు

**అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతాపం..**

అంతకుముందు మన్మోహన్‌సింగ్ మరణానికి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్‌సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

## ప్రభుత్వ కార్యాలయాలు

# వైఎస్సార్సీ జాగీర్లు కాదు

### 11 మంది ఎమ్మెల్యేలనే ఇచ్చినా వైఎస్సార్సీకి బుద్ధిరాలేదు: డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

**గాలివీడు, డిసెంబర్ 28(ప్రభాతవార్త):** ప్రభుత్వ కార్యాలయాలు వైఎస్సార్సీ జీగీర్లు కాదని, అధికారులపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదని డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కల్యాణ్ హెచ్చరించారు. శనివారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడుతో కలిసి గాలివీడు పట్టణంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జవహర్‌బాబుపై జరిగిన దాడిని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపిపి కుమారుడు జల్లా సుదర్శన్‌రెడ్డి ఎంపిపి ఛాంబర్ తాళాలు ఇవ్వాలని అడుగగా ఎంపిపి పద్మావతమ్మ వస్తే ఇస్తానని, ఇతరులకు ఇవ్వలేమని సమాధానమివ్వగా ఉద్వేగంతో ఊగిపోయిన జల్లా సుదర్శన్‌రెడ్డి ఆయన అనుచరుడు వెంకటరెడ్డి మరో 15 మంది అనుచరులతో ఎంపిడిఒను తన గదిలో నిర్బంధించి ఎంపిడిఒ ఛాతిపై సుదర్శన్‌రెడ్డి తన్ని కింద పడవేసి పిడిగుద్దులతో, కుర్చీలతో అమానుషంగా దాడి చేశారన్నారు. అక్కడితో ఆగక అడ్డొచ్చిన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా చితకబాదారన్నారు. వెంటనే అప్రమత్తమైన కార్యాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది తలుపులు బద్దలు కొట్టి ఎంపిడిఒను రక్షించారన్నారు. అంతటి దాడికి పాల్పడిన సుదర్శన్‌రెడ్డి తన అనుచరులు దర్జాగా మరో గంట వరకు ఎంపిడిఒ కార్యాలయంలో స్వైరవిహారం చేయడం వారి బరితెగింపుకు నిదర్శనమన్నారు. సత్వరం స్పందించిన ఎస్ఐ రామకృష్ణ, సీఐ కొండారెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకుని దాడులకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకున్నారన్నారు. వైసీపీ నాయకుడు జల్లా సుదర్శన్‌రెడ్డికి ఇలాంటి దాడులు కొత్తేమీ కాదని గతమంతా కూడా నేరచరిత్రేనన్నారు. గతంలో గాలివీడు మండలంలో ఎంపిడిఒలుగా విధులు నిర్వహించిన ప్రతాప్, శ్రీనివాసులురెడ్డి, శేఖర్‌నాయక్‌లపైకూడా అనేకమార్లు తన అనుచరులతో దాడులకు పాల్పడ్డారన్నారు. వైకాపాకు ప్రజలు 11 మంది ఎమ్మెల్యేలను కట్టబెట్టి బుద్ధి చెప్పినా ఇంకా వారికి బుద్ధి రాలేదన్నారు. ఉపాధి పనులకు అనుమతుల విషయంలో వైకాపా మండలాధ్యక్షులు అడ్డు తగులుగుతున్నారని ఇకపై అభివృద్ధికి అడ్డుతగిలితే సహించబోమని 14 రోజుల సమయం ఇచ్చి అప్పటికీ వారు స్పందించి వారి గౌరవాన్ని వారు దక్కించుకోకపోతే కలెక్టర్ విచక్షణా అధికారులు ఉపయోగించకునేలా చర్యలకు ఉపక్రమిస్తామన్నారు. ఎంపిడిఒ జవహర్‌బాబుపై దాడులకు పాల్పడిన వారందరికీ ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. ఇలంటి దాడులపై ఇప్పటికే జిల్లా ఎస్పీ చట్టపరంగా నిక్కచ్చిగా వ్యవహరించాలని సూచించామన్నారు. అవసరమైతే డిజిపితో చర్చించి కఠినమైన చర్యలు తీసుకునేలా ముందుకెళ్తామన్నారు. ఇక్కడి చర్యలు ఏ స్థాయిలో ఉంటాయో చెప్పడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు అండగా మేము ఉంటామన్న భరోసా కల్పించడానికే వచ్చామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుఎంతో సహనంతో ఉన్నారని, అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారన్నారు. వైసీపీ నాయకులు పిచ్చిపిచ్చి వేషాలు వేసి అధికారు లను భయభ్రాంతులకు గురిచేస్తే అన్నమయ్య జిల్లాలోనే క్యాంపు ఆఫీసును ఏర్పాటు చేసుకుని రౌడీమూకలను ఏరివేస్తానని హెచ్చరించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 539295
2nd Prize Rs.7000/- 87356
3rd Prize Rs.3500/-
36020 43097 43458 53659 57872
59876 64967 67835 78321 99806
4th Prize Rs.200/-
1257 1448 1709 2365 3022
3313 4120 4776 4876 7242
5th Prize Rs.100/-
0529 0700 1347 2155 3244
4008 4612 5406 7451 7723
6th Prize Rs.50/-
0106 1930 3847 5793 7307 8782
0322 2000 3881 5890 7459 8783
0481 2049 3906 6265 7540 8902
0629 2126 3935 6308 7690 8911
0680 2226 4001 6313 7696 8963
0745 2396 4081 6497 7721 9067
0759 2448 4242 6517 7804 9107
0841 2620 4402 6549 7853 9215
0907 2667 4716 6582 7894 9416
0933 2693 4947 6594 8047 9457
0954 2770 5254 6641 8066 9542
1096 3224 5275 6748 8135 9621
1178 3483 5319 6915 8379 9771
1364 3489 5390 6991 8407 9778
1658 3522 5416 7066 8505 9885
1774 3641 5494 7097 8670
1908 3724 5618 7190 8700

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 893644
2nd Prize Rs.7000/- 60152
3rd Prize Rs.3500/-
01019 23961 35313 54708 61616
70069 75408 87257 89014 93318
4th Prize Rs.200/-
0027 0960 1004 1718 2213
3403 4897 7052 8078 8444
5th Prize Rs.100/-
0881 4118 4409 5464 5590
7136 7994 8038 8099 9319
6th Prize Rs.50/-
0126 1892 3372 5033 6391 8527
0147 2058 3467 5108 6590 8543
0174 2075 3659 5138 6602 8551
0350 2108 3807 5477 6903 8569
0448 2114 3906 5508 7039 8790
0718 2151 3942 5703 7151 9104
0749 2329 4053 5715 7490 9130
0783 2340 4176 5742 7686 9237
0847 2363 4198 5888 7747 9331
0917 2472 4209 5908 7757 9368
0984 2743 4251 5935 7786 9732
1013 3023 4432 5971 7871 9733
1027 3026 4470 6045 7977 9824
1028 3072 4608 6262 7986 9934
1416 3240 4721 6331 8207 9944
1480 3339 4727 6338 8320
1675 3345 4731 6343 8333

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 512139
2nd Prize Rs.7000/- 45792
3rd Prize Rs.3500/-
18231 26859 31383 36010 46575
46779 48671 69051 75624 98514
4th Prize Rs.200/-
0096 0905 1723 3117 5465
5524 6582 7655 9224 9717
5th Prize Rs.100/-
0766 1871 3751 3937 4457
5126 5533 6188 7979 9387
6th Prize Rs.50/-
0093 1575 3520 4550 6116 8726
0246 1623 3528 4678 6282 8942
0278 1773 3601 4791 6392 8958
0305 1799 3669 4811 6485 9152
0365 1980 3758 4872 6684 9296
0491 2030 3903 5057 6919 9392
0666 2445 4022 5069 6953 9511
0791 2588 4057 5108 7166 9544
0804 2631 4071 5129 7654 9618
0839 2971 4203 5221 7901 9668
1115 2991 4278 5320 7983 9710
1138 2993 4299 5479 8079 9756
1207 3126 4381 5799 8125 9771
1314 3226 4435 5821 8161 9808
1330 3345 4495 5891 8238 9849
1458 3396 4542 5927 8473
1540 3482 4548 6049 8537

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 477333
2nd Prize Rs.7000/- 56917
3rd Prize Rs.3500/-
15954 18628 22083 28468 41180
57990 77448 83632 92976 97142
4th Prize Rs.200/-
0073 0541 0792 1905 2679
2735 2783 4387 4598 7605
5th Prize Rs.100/-
1046 1910 2042 2250 2935
5979 6153 6910 7552 9680
6th Prize Rs.50/-
0042 2091 3202 4792 6995 9016
0489 2125 3436 4811 7020 9084
0538 2320 3587 5056 7091 9192
0691 2469 3597 5060 7137 9349
0754 2472 3648 5130 7145 9374
0939 2492 3651 5221 7253 9390
1089 2552 3696 5351 7449 9440
1144 2576 3710 5552 7510 9445
1198 2695 3749 5924 7683 9527
1333 2720 3975 6002 7776 9762
1341 2846 3988 6199 8056 9796
1343 2857 4318 6628 8125 9816
1534 2886 4345 6657 8346 9821
1731 2924 4401 6706 8403 9885
1739 2982 4545 6840 8780 9918
1918 3069 4567 6948 8956
2063 3107 4694 6991 8986

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 824939
2nd Prize Rs.7000/- 52816
3rd Prize Rs.3500/-
42573 43550 56383 56865 58362
62376 64854 73337 84817 93462
4th Prize Rs.200/-
1703 1708 2972 4225 5465
5979 8015 8266 8740 8971
5th Prize Rs.100/-
1276 3016 4641 6851 7566
7846 9022 9427 9766 9891
6th Prize Rs.50/-
0208 1269 2413 4921 6663 8466
0212 1454 2627 4928 6911 8709
0299 1469 2817 4982 6980 8823
0373 1504 3079 5012 7148 8899
0605 1564 3117 5088 7189 8929
0633 1668 3254 5215 7207 8951
0761 1679 3372 5336 7398 8970
0899 1797 3525 5368 7433 8979
0921 1825 3599 5445 7444 9273
0937 2043 3799 5803 7521 9366
0945 2070 4139 5934 7775 9437
1016 2073 4150 5971 7798 9473
1062 2099 4712 6223 7860 9529
1118 2217 4734 6380 8038 9621
1211 2241 4792 6390 8133 9947
1229 2285 4805 6636 8253
1240 2405 4919 6657 8389

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 136798
2nd Prize Rs.7000/- 48252
3rd Prize Rs.3500/-
10398 27423 28094 28474 30534
30535 49815 68873 79472 85548
4th Prize Rs.200/-
0889 3129 4270 4423 4781
4907 5202 5833 5948 8343
5th Prize Rs.100/-
1714 2232 4594 5792 6623
6975 8280 8296 8560 9642
6th Prize Rs.50/-
0240 2109 3896 5409 7284 8583
0337 2144 4017 5442 7364 8783
0338 2216 4075 5589 7383 8832
0543 2245 4137 5699 7421 8835
0710 2289 4208 5719 7467 8880
1237 2424 4297 5728 7478 8948
1362 2507 4347 6015 7509 8980
1431 2672 4852 6130 7566 9223
1448 2741 4878 6386 7683 9279
1494 2799 4969 6392 7727 9355
1509 2915 4990 6420 7942 9384
1575 3108 5175 6589 8062 9438
1577 3332 5196 6590 8097 9519
1719 3485 5216 6789 8105 9783
1760 3531 5286 6826 8150 9801
1923 3589 5333 6927 8154
1972 3731 5381 7116 8430

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 982690
2nd Prize Rs.7000/- 10764
3rd Prize Rs.3500/-
01293 09616 15369 39233 64204
67663 71620 81118 81396 88789
4th Prize Rs.200/-
0411 1587 1843 2992 3103
3217 3663 3869 4782 8957
5th Prize Rs.100/-
1067 4360 5215 5519 6702
7042 8005 8094 8175 9542
6th Prize Rs.50/-
0049 1666 3274 4777 7062 9081
0141 1757 3345 5043 7126 9119
0150 1821 3376 5044 7188 9144
0400 1936 3404 5259 7457 9207
0550 1962 3443 5329 7707 9369
0662 2044 3552 5454 7734 9379
0737 2598 3691 5502 7757 9410
0791 2630 3704 5666 7793 9493
0849 2646 3814 5902 7896 9509
0928 2772 3890 5986 7915 9655
1070 2927 3942 5996 8406 9660
1122 3039 3970 6017 8532 9770
1141 3047 3974 6058 8640 9826
1261 3054 4197 6092 8660 9852
1391 3099 4271 6207 8771 9943
1414 3143 4533 6332 8828
1465 3224 4598 6780 9041

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 378175
2nd Prize Rs.7000/- 77153
3rd Prize Rs.3500/-
35162 38039 39686 46896 55732
72162 86552 92344 94653 97166
4th Prize Rs.200/-
0777 2110 2705 5444 6467
7155 7434 8285 8388 8438
5th Prize Rs.100/-
0565 1792 3295 3520 5103
5489 5826 6048 9058 9146
6th Prize Rs.50/-
0141 2174 3749 5120 6369 8073
0161 2184 3781 5171 6378 8219
0193 2198 3794 5370 6398 8327
0389 2384 3974 5425 6419 8348
0593 2394 4060 5448 6572 8489
0747 2407 4079 5556 6671 8647
0801 2410 4146 5647 6702 8917
0850 2564 4306 5664 6951 8962
1073 2751 4316 5894 7061 9011
1298 2921 4323 5918 7226 9328
1343 2943 4450 5942 7351 9359
1553 3036 4542 6003 7369 9685
1726 3344 4680 6028 7480 9691
1810 3434 4729 6079 7534 9789
1937 3473 4886 6151 7569 9923
1956 3524 4983 6258 7841
2142 3592 4992 6363 7878

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 764302
2nd Prize Rs.7000/- 15646
3rd Prize Rs.3500/-
03246 03508 18933 27511 31797
41157 49586 57450 65959 72110
4th Prize Rs.200/-
1750 2886 3087 3412 3902
5517 6383 6611 8612 9441
5th Prize Rs.100/-
0095 0588 2997 3065 5302
5363 7121 8707 9069 9639
6th Prize Rs.50/-
0487 2275 3363 5561 7128 8941
0511 2383 3469 5648 7182 8945
0708 2534 3772 5758 7467 8980
0840 2548 4091 5798 7486 9088
0969 2670 4214 5824 7519 9156
1064 2752 4323 5842 7647 9176
1092 2783 4329 5915 7939 9204
1146 2826 4355 6005 7983 9385
1281 2827 4434 6159 8170 9424
1346 2862 4609 6309 8184 9685
1466 2869 4680 6617 8209 9757
1541 2957 4748 6643 8279 9839
1605 2970 4773 6769 8565 9900
1653 3031 4790 6848 8646 9908
1762 3139 4817 6914 8752 9974
2218 3225 4933 6958 8861
2225 3357 5052 7102 8915

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 635760
2nd Prize Rs.7000/- 59686
3rd Prize Rs.3500/-
02649 19916 20642 66019 68711
70335 71107 71862 72961 94872
4th Prize Rs.200/-
2623 2906 3126 4452 5114
5278 6380 7523 8212 8775
5th Prize Rs.100/-
0914 1725 1792 2077 3748
5881 6618 7550 8666 9066
6th Prize Rs.50/-
0358 2003 3957 5038 6621 8466
0378 2033 3983 5096 6716 8720
0632 2087 4015 5154 6747 8758
0688 2207 4038 5169 6907 8891
0702 2226 4075 5449 6946 9068
0741 2291 4154 5557 6962 9140
0743 2348 4231 5568 6993 9158
0847 2442 4429 5755 7131 9302
0956 2630 4581 5799 7426 9539
1003 2941 4738 5858 7499 9728
1157 2976 4792 5950 7560 9761
1293 2991 4861 6014 7692 9852
1312 3080 4867 6486 7850 9971
1390 3113 4881 6501 7856 9984
1453 3253 4897 6520 7936 9987
1822 3449 4924 6529 8300
1852 3722 5014 6619 8336

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 527319
2nd Prize Rs.7000/- 62434
3rd Prize Rs.3500/-
16474 27485 38256 49195 51133
51516 62190 73166 84504 95202
4th Prize Rs.200/-
0048 1773 4117 5547 5740
5858 6884 7505 7685 7698
5th Prize Rs.100/-
0933 0975 1542 2391 3018
4926 5685 6946 8729 8866
6th Prize Rs.50/-
0003 1718 3570 5428 7384 8493
0058 1858 3716 5702 7467 8549
0210 1986 3753 5741 7563 8603
0338 2002 3764 5778 7579 8682
0394 2044 3774 6172 7599 9188
0462 2221 3899 6289 7647 9237
0464 2403 3932 6480 7711 9278
0519 2427 3942 6655 8094 9284
0579 2475 4013 6694 8109 9330
0640 2485 4067 6755 8111 9430
0757 2592 4074 6855 8187 9450
0773 2758 4105 6956 8210 9593
0811 2846 4904 6975 8311 9675
1005 2964 5010 7008 8329 9796
1197 2987 5197 7020 8360 9862
1400 3111 5214 7153 8401
1539 3186 5384 7237 8434

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 237858
2nd Prize Rs.7000/- 72729
3rd Prize Rs.3500/-
15308 26901 37334 48525 48874
59429 61430 61911 72346 83379
4th Prize Rs.200/-
1243 1728 4398 5690 6001
6540 7184 7528 8702 8830
5th Prize Rs.100/-
0223 0934 1636 3836 4329
4591 5222 6576 8196 9474
6th Prize Rs.50/-
0187 2427 3522 4627 6767 8782
0351 2592 3526 4650 6793 8783
0398 2627 3599 4922 6863 8804
0560 2633 3631 5152 6898 8844
0607 2658 3640 5160 6955 8917
0823 2670 3689 5301 7272 9454
0875 2979 3863 5313 7296 9517
0939 2988 3891 6085 7415 9560
1051 3158 3952 6096 7443 9634
1212 3204 4036 6098 7502 9659
1353 3254 4117 6105 7670 9689
1626 3267 4156 6131 8016 9732
1679 3297 4159 6224 8071 9780
1797 3405 4344 6501 8290 9878
2079 3417 4400 6579 8556 9953
2185 3445 4482 6731 8562
2360 3457 4565 6742 8563

# మరింత నాణ్యమైన వైద్యసేవలు

>> శనివారం సిఎం సమీక్ష చేశారు. వైద్య శాఖలో పేరుకుపోయిన సమస్యలు, తీసుకురానున్న సంస్కరణలపై చర్చించారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్‌పై వైద్య ఆరోగ్య శాఖ దృష్టిపెట్టాలని సిఎం సూచించారు. 104 సర్వీసుల ద్వారా రక్త పరీక్షలు సహా పలు టెస్టులు చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలసుకునే విధానాన్ని పైలెట్‌గా ప్రారంభించాలని సిఎం నిర్ణయాంచారు. ప్రజల హెల్త్ రిపోర్టులు రూపొందించడం, ప్రభుత్వ పరంగా ఆరోగ్య పరీక్షలు చేసి హెల్త్ కార్డ్ ఇచ్చే విధానాలను అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సిఎం అన్నారు. వైద్యంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవను సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు రచించాలని సిఎం సూచించారు. కొత్త అంబులెన్స్‌ల కొనుగోలుకు నిర్ణయం, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం, 108, 104 సేవలు, ఎన్టీఆర్ వైద్య సేవను బీమా విధానంలో తీసుకువచ్చి నాణ్యమైన వైద్యసేవలు అందించే విషయంపైనా అధికారులతో సిఎం చర్చించారు. గత ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసింది. గ్రామాల్లో వైద్య సేవలు అందించడంలో కీలకమైన 104 అంబులెన్స్‌లను బలోపేతం చేసేందుకు ల్యాబ్ టెక్నిషియన్ ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల టెస్టులు చేసే సౌలభ్యాన్ని మళ్లీ తీసుకురానున్నారు. 108 సిబ్బందికి అదనంగా రూ.4 వేలు108 సర్వీసులో సిబ్బంది, డ్రైవర్ 12 గంటల పాటు డ్యూటీలో ఉంటారని.. వీరికి జీతంతో కలిపి అందనంగా రూ.4 వేలు చెల్లించేవారు. అయితే గత ప్రభుత్వం రూ.2 వేలు మాత్రమే ఇచ్చింది. దీన్ని తిరిగి పెంచి....గతంలో ఇచ్చినట్లు ఇకపై జీతానికి అదనంగా రూ.4 వేలు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. 58 మహాప్రస్థానం వాహనాలను సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా అందుబాటులోకి తేనున్నారు. దీనికి యేడాదికి రూ.9.45 కోట్లు అదనంగా ఖర్చు అవనుంది. ఆరోగ్య బీమాతో నాణ్యమైన వైద్య సేవలుఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు చెందిన 4.30 కోట్లమందికి ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. ఎన్టీఆర్ వైద్య సేవలో 3,257 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల మేర హెల్త్ కవరేజ్ ఉంటుంది. ట్రస్ట్ పద్ధతిలో ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం నిర్వహిస్తుండగా....ఈ కార్యక్రమాన్ని బీమా విధానంలో తీసుకొచ్చే అంశంపై చర్చించారు. ఆరోగ్య బీమా విధానం వల్ల మరింత మెరుగ్గా, నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించి బీమా విధానాన్ని ప్రారంభిచనున్నారు. పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు సెక్టార్‌లో ఉన్న బీమా కంపెనీల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ లబ్ధిదారులు అందరికీ ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధానాలను కూడా పరిశీలించి అధికారులు చేసిన ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. అదే విధంగా జన్ ఔషధి మందుల షాపులను ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో ఘోర విషాదం

**పులివెందుల, డిసెంబరు 28, ప్రభాతవార్త :** వ్యవసాయం అనుకూలించక కాలం కలిసి రాక అప్పుల ఊబిలో చిక్కుకుని కనికరం లేని కఠినాత్ముల హింసను భరించలేక ఒక అన్నదాత కుటుంబం అంతా ఆశువులు బాసిన సంఘటన పులివెందుల నియోజకవర్గం లోని సింహాద్రిపురం మండలంలోని దిద్దెకుంట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. సింహాద్రిపురం మండల ఎస్సై తులసి నాగ ప్రసాద్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. దిద్దెకుంట గ్రామానికి చెందిన కొమ్మెర నాగేంద్ర(40), భార్య వాణి(38), కుమారుడు భార్గవ్(13) కుమార్తె గాయత్రి(12) లు శుక్రవారం రాత్రి ఆత్మ హత్య చేసుకున్నారు. దిద్దెకుంట నుంచి రావుల కొలను గ్రామంలోని తమ పొలం వద్దకు మొదటగా భార్యను, తర్వాత కుమార్తెను చివరగా కుమారుని తీసుకెళ్లి తాడుతో మెడను చిదివేసి హత్య చేసిన అనంతరం తాను ఉరి వేసుకుని మృతిచెందడం జరిగింది. ఇంట్లో ఎవరూలేకపోవడంతో నాగేంద్ర తల్లి పొరుగు వారికి సమాచారం ఇవ్వడంతో అందరూ వెతకగా పొలంవద్ద మృతదేహాలు కనిపించాయి. వెంటనే మృత దేహాలను పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. బావ మరిది రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

**అప్పుల బాధ తోనే ఆత్మహత్య :**

అప్పులు అధికం కావడంతోనే తనతో పాటు కుటుంబ సభ్యులందరని నాగేంద్ర చంపి తానూ ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. తనకు ఉన్న 1.42 ఎకరాల పొలంలో చీనీ సాగు చేస్తున్నారు. అదేవిధంగా మరో 15 ఎకరాలు కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో కౌలుకు తీసుకున్న పొలం నుంచి ఆశించిన మేర దిగుబడులు రాకపోవడంతో పాటు పెట్టుబడి వ్యయం పెరిగి అప్పుల పాలయ్యారు. దాదాపు రూ20 లక్షలు బయటివ్యక్తులనుంచి అప్పులు తీసుకున్నట్లు తెలిసింది. ఏది కలసి రాకపోవడం అప్పులు ఇచ్చిన వారు ఒత్తిడి పెట్టడంతో చేసేది ఏమీ లేక ఆత్మ హత్య చేసుకోవాలని నాగేంద్ర నిర్ణయించుకున్నట్లుంది. తానుచనిపోతే తనకుటుంబం కూడా వీధిన పడుతుం దని కుటుంబంతో సహా ఉరివేసుకుని మృతి చెందాడు.

## వారం - వర్జ్యం

తేది : 29-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి తె.4.02
జ్యేష్ఠ రా.11.21
వర్జ్యం : తె.4.04-5.45
దు.సా.4.18-5.02
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. మిత్రుల పరిచయాలు.

**వృషభం:** పనులన్నీ ఆశావహంగా పూర్తికాగలవు. ప్రయత్నాలలో పురోగతిని సాధిస్తారు.

**మిథునం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. ధనలాభం కలుగుతుంది.

**కర్కాటకం :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన విషయాలు గ్రహిస్తారు.

**సింహం:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలు చర్చిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** వ్యతిరేక వాతావరణంలోను అనుకూల ఫలితాలను సాధిస్తారు. పలుకుబడి పెరుగుతుంది.

**వృశ్చికం:** స్వంత మనుషులు ఆత్మీయులని భావించిన వారి కోసం మీ పరపతిని ఉపయోగిస్తారు.

**ధనుస్సు:** జీవితసారం ఏమిటి అనే వైద్యధోరణిని కనబరుస్తారు. ఇందుకు ప్రత్యేక కారణాలు ఉండవు.

**మకరం:** ప్రత్యర్థుల నుండి గట్టిపోటీని ఎదుర్కొంటారు. అయినా నిలబడతారు.

**కుంభం:** విదేశీయాన ప్రయత్నాలు సానుకూలపడతాయి. ముందుచూపుతో వ్యవహరించగలుగుతారు.

**మీనం :** స్వయంకృతాపరాధాలు చోటు చేసుకోకుండా జాగ్రత్త పడగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

29-12Pg3exHMNWJQEC.qxd OK:29-12Pg3exHMNWJQEC.qxd 1/1/02 7:11 AM Page 1



# తిరుమల సమాచారం

## 50రోజుల్లో రూ.55లక్షలు విరాళాలు

### కియోస్క్‌యంత్రం ద్వారా దాతలు అందజేత



**తిరుమల,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశ విదేశాల నుండి ప్రతిరోజూ దేవదేవుని దర్శనం కోసం తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా అందిస్తున్న టిటిడి అన్నప్ర సాదం విభాగానికి దాతలు భారీగానే విరాళా లిస్తున్నారు. సామాన్యభక్తులు కూడా తమ విరాళాలను 1రూపాయి నుండి లక్షరూపాయల లోపు అందించేందుకు వీలుగా అన్నప్రసాదం భవనంలో కియోస్క్‌యంత్రాలు(సెల్ఫ్ ఆపరేటెడ్ ఆన్‌లైన్ పేమెంట్)ద్వారా 50 రోజుల్లో 55లక్షలు రూపాయులు విరాళాలందాయి. అన్నప్రసాదానికి విరాళాలివ్వాల్సి న భక్తుల కోసం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నేతృత్వంలో వివిధ బ్యాంకుల కియోస్క్ యంత్రాలను ఏర్పా టుచేసిన విషయం విదితమే. ఈ మిషన్లద్వారా అన్నప్రసాదం ట్రస్టుకు 55లక్షలు రూపాయలు విరాళం అందడం ఆనందదాయకం, తిరు మలలోని అన్నప్రసాదం భవనం, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, ఒంటిమిట్ట కోదం డరామస్వామి ఆలయాల్లో కూడా ఈ మిషన్లు ప్రారంభించారు. ఈ మూడు ఆలయాల్లో ఈ మిషన్ల ద్వారా 15రోజుల్లో 5లక్షలు రూపాయలు విరాళంగా అందినట్లు అదనపు ఇఒ వెంకయ్య చౌదరి తెలిపారు. తాజాగా శనివారం తిరుపతి పేరూరు సమీపంలోని వకుళమాత ఆలయం లోనూ కియోస్క్ ఏర్పాటుచేశారు. రానున్న వారంరోజుల్లో విజయవాడ, చెన్నై, హైదరాబాద్ లోని శ్రీవారి ఆలయాల్లో భక్తులకు కియోస్క్ యంత్రాలు అందుబాటులోకి తీసుకురాను న్నారు. ప్రస్తుతం అన్నప్రసాదానికి మాత్రమే విరాళం ఇచ్చే అవకాశం ఉంది. త్వరలో టిటిడి ఆలయాల్లో అన్ని సేవలకు కియోస్క్ మిషన్ల ద్వారా నగదు రహిత చెల్లింపులు చేసే విధానం టిటిడి అందుబాటులోకి తీసుకురానుంది.

## రేపటి నుంచి తిరుమలలో అధ్యయనోత్సవాలు

**తిరుమల,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** ధను ర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11రోజుల ముందు దివ్యప్రబంధ అధ్యయనంగా పిలిచే అధ్యయ నోత్స వాలు 30వతేదీ సోమవారం నుండి మొదలవుతున్నాయి. రానున్నజనవరి 23వతేదీ వరకు అధ్యయనోత్స వాలు వైభవంగా జరిపి స్తారు. స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్ఠిగానం చేస్తారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4వేల పాశురాలను 25రోజుల పాటు తిరుమలేశుని ఆలయంలోపల రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారా యణం చేస్తారు. తొలి 11రోజులు పగల్‌పత్తు అని, మిగిలిన 10రోజులు రాపత్తు అని వ్యవహ రిస్తారు. 22వరోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వరోజు రామానుజ నూత్రందాది. 24వ రోజులు స్వామివారి శాత్తుమొర, 25వరోజు అధ్యయనోత్స వాలు పూర్తవుతాయి.

# ఆ పదిరోజులు టిక్కెట్లు, టోకెన్లు ఉంటేనే దర్శనానికి రావాలి



### జనవరి 15నుండి సుప్రభాతసేవ పునరుద్ధరణ

### జనవరి 9న ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో వైకుంఠ దర్శన టోకెన్లు

### టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** పవి త్రమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినంతో బాటు మరో ఎనిమిదిరోజులు ఆలయంలో తెర చివుంచే వైకుంఠద్వార దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు పొందిన భక్తులను మాత్రమే ఆలయం లోనికి అనుమతించబడుతుందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. గోవిందమాల ధరిం చిన భక్తులు కూడా తిరుపతిలో టోకెన్లు పొంది స్వామివారిని దర్శించుకోవాలని స్పష్టం చేశారు. జనవరి 10నుండి 19వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వార దర్శనం సందర్భంగా పదిరోజులు ఎలాంటి సిఫార్సులేఖలు స్వీకరించబడవని, విఐపి బ్రేక్ రద్దుచేశామన్నారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికి పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేయడం జరు గుతుందన్నారు. శనివారం ఉదయం 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం ముందు దేశవ్యాప్తంగా ఉన్న భక్తులనుద్దేశించి వైకుంఠద్వార దర్శనాలు, ఏర్పాట్లు, సౌకర్యాలు, టోకెన్లు జారీ, టిటిడి తిరుమలలోని ఆలయ విశేషాలు గురించి ఇఒ శ్యామలరావు వివరించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి ఇతర అధికారులతో కలసి పలు అంశాలను వెల్ల డించారు. రానున్న నూతన ఆంగ్లసంవత్స రంలో జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజుల పాటు భక్తులకు శ్రీవారి ఆలయంలో వైకుం ఠద్వార దర్శనం కోసం ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. ఆ పదిరోజులపాటు సామాన్యభక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సి న అవసరం లేకుండా భక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తామన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 1.40లక్షలు విడుదల చేశామని, శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి 1,500టిక్కెట్లు, మిగిలిన రోజుల్లో రోజుకు 2వేల టిక్కెట్లు,గదులు కోటాను భక్తులు అందుకున్నారన్నారు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు ఆ పదిరోజులు మహాలఘు దర్శనం ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో దర్శనం బుక్‌చేసుకున్న దాతలను 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్‌ద్వారా దర్శనానికి అనుమతిస్తామన్నారు. సామాన్యభక్తుల సౌకర్యా ర్థం జనవరి 8వతేదీ నుండి 11వతేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు, మిగిలిన రోజుల్లో దాతలు యధావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో జనవరి 9నుండి టైమ్‌స్లాట్ టోకెన్లు మంజూరుచేస్తామన్నారు. జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. జనవరి 15వతేదీ నుండి ఆల యంలో స్వామివారికి సుప్రభాతసేవ పునరు ద్ధరణ జరుగుతుందన్నారు. ఈనెల 30వతేదీ సోమవారం నుండి అధ్యయనోత్స వాలు ప్రారం భమవుతుందన్నారు. 2025 సంవత్స రం టిటిడి క్యాలండర్లు, డైరీలు తిరుమల,తిరుపతితో బాటు చెన్నై,హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం లోని శ్రీవారి ఆలయాలు, ముంబై, న్యూఢిల్లీ, వేలూరులోని సమాచార కేంద్రాల్లో అందు బాటు లో ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌ద్వారా వీటిని బుక్ చేసుకుని పొందే సౌకర్యాన్ని కల్పించా మన్నారు. జనవరి 13వతేదీ నుండి అలహా బాద్‌లోని ప్రయాగ్‌రాజ్ వద్ద శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేసి, భక్తులకు స్వామివారి దర్శనం, కైంకర్యాలు, ఉత్స వాలు నిర్వహి స్తామని ఇఒ శ్యామలరావు తెలిపారు. ఉత్తరాది భక్తులు స్వామివారి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా తిరుమల తరహాలో స్వామివారిని దర్శించుకునే అవకాశం టిటిడి కల్పిస్తున్న దన్నారు. జనవరి 18,26,ఫిబ్రవరి3,12తేదీల్లో శ్రీవారి కల్యాణాల కు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## పవన్ మన్యం పర్యటనలో ఫేక్ ఐపిఎస్



**పార్వతీపురం మన్యం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ మన్యం, సా లూరు నియోజకవర్గం పాచిపెంట మండలానికి వచ్చిన సమయంలో ఆయన వెన్నంటే ఉండి ఐపిఎస్ ఆఫీసర్‌లా ప్రవర్తించాడో వ్యక్తి పర్యటన అనంతరం కింద స్థాయి సిబ్బందితో ఫొటోలకు ఫోజులు ఇచ్చాడు. అధికారులు కూడా అతను నిజమైన ఐపిఎస్ అనుకున్నారు. అయితే ఫొటోలు బయటకు రావడంతో అసలు ఆ ఐపిఎస్ ఎవరు అన్న డౌట్ వచ్చింది. డిపార్ట్‌మెంటు మొత్తం ఆరా తీశారు. దీంతో నకిలీ అని గుర్తించారు. వెంటనే అతను ఎవరో గుర్తించి శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. విజయనగరం రూరల్ పోలీసులు నకిలీ ఐపిఎస్ ఆఫీసర్ గరివిడి మండలానికి చెందిన బలివాడ సూర్యప్రకాష్ అనే వ్యక్తిగా గుర్తిం చారు. ఘటనపై సీరియస్ అయిన ఉన్నతా ధికారులు విచారణ చేపట్టారు. అసలు డిప్యూ టీ సీఎం పర్యటనను పోలీసులు చాలా సీరి యస్‌గా తీసుకుని భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అది సున్నితమైన ప్రాంతం కావడంతో పోలీ సులు అసలు పర్యటన విషయంలో ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోమన్నారు. కానీ పవన్ వెళ్ళాల్సిందేనని పట్టుబడటంతో ఏర్పాట్లు చేశారు. పర్యటన సక్సెస్ అయ్యింది. అయితే అసలు భద్రత ఏం డొల్లగా చేశారన్నది ఇప్పుడు బయటపడింది. ఏ ఉద్దేశ్యంతో అతను పవన్ కల్యాణ్‌తో కలిసి ఐపిఎస్‌గా తిరిగారు బయటకు లాగుతున్నారు. అయితే ఇది చిన్న సెక్యూరిటీ బ్రీచ్ కాదు ఎవరైనా హాని తలపె ట్టాలన్న ఉద్దేశ్యంతో ఇలా చేరి ఉంటే పరిస్థితి ఏమయ్యేదన్న ఆలోచన వస్తేనే పోలీసు వర్గా ల్లో ఆందోళన నెలకొంది. ఎందుకు గుర్తించ లేకపోయారన్న దానిపైన విచారణ జరుగు తుందన్నారు.



శనివారం పంటలు పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

## ఖరీఫ్‌లో ఆశాజనకంగా వరి దిగుబడి

**ఏలూరు, డిసెంబరు 28 ప్రభాతవార్త:** ఏలూరు జిల్లాలో 2024-25 ఖరీఫ్ సీజన్‌కు పంటకోత ముగింపు దశలో ఉన్నట్లు జిల్లా అర్థగణాంక అధికారి కుమారి బి.శ్రీదేవి పేర్కొన్నారు. దిగు బడి ఆశాజనకంగా ఉన్నట్లు తెలియజేసారు. ఇప్పటివరకు జిల్లాలో సరాసరి దిగుబడి ఎకరానికి 32 నుండి 35 బస్తాల వరకు వచ్చి నట్లుగా తెలియజేశారు. ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 318 యూనిట్లలో 1344 ప్రయో గములు నిర్వహించవలసి యుండగా దాదాపు అన్నిచోట్ల పంటకోత ప్రయోగములు పూర్తి అయ్యాయని తెలిపారు. పంటకోత ప్రయోగ ములు పర్యవేక్షణ నిమిత్తం రాష్ట్ర సంచాలకులు, అర్థ గణాంక శాఖ వారి కార్యాల యం నుండి ఉప సంచాలకులు జే.సౌజన్య ముగ్గురు సహాయ సంచాలకులు యు. రమేష్‌బాబు,రామారావు, ఎస్.భీమరాజు, ఇద్దరు ఉపగణాంక అధికార్లు. ఎస్వి.శేషుబాబు, జి.వి.వెంకటేశ్వర రావు, ఇద్దరు సహాయగణాంక అధికార్లు శ్రీనివాస ప్రసాద్ ఎ.వి.ఎస్.నాగబాబులతో కలసి రాష్ట్ర కార్యాల యం నుండి పర్యవేక్షణ నిమిత్తం శనివారం ముదినేపల్లి, మండపల్లి, ఏలూరు, పెదపాడు మండలములలో పంటకోత ప్రయోగముల పర్య వేక్షణ చేశారు.పర్యవేక్షణ ప్రయోగముల ద్వారా దిగుబడి ఆశాజనకంగా ఉన్నట్లు ఎకరా నికి సరా సరి దిగుబడి 35బస్తాలు వరకు దిగుబడి నమో దు అయినట్లు రాష్ట్ర అర్థగణాంక శాఖ ఉప సం చాలకులు కె.సౌజన్య తెలిపారు.



శనివారం మీడియతో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ నాయకర్

## ఉనికి కోసమే వైఎస్సార్సీ కొత్త నాటకం: నాయకర్

**నరసాపురం,డిసెంబరు,28: ప్రభాతవార్త:** ఉనికిని చాటుకోవడం కోసమే జగన్,వైసిపి నేతలు సరికొత్త నాటకానికి తెరతీశారని ప్రభుత్వ విప్. నర్సా పురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం నరసాపురం ప్రభుత్వ విప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామాంజనేయరాజు (రామ రాజు)తో కలిసి నాయకర్ మాట్లాడారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో పెంచిన విద్యుత్తు చార్జీలకు ఇప్పుడు ప్రతిపక్ష హో దాలో నిరసన కార్యక్రమాలు చేయడం విడ్డూరంగా ఉం దన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారో గుర్తు చేసుకోవాలని అన్నారు. ఎన్డీయే కూటమి హయాంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన ఉంటుందని, నియోజ కవర్గంలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తు న్నామని, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో నియోజవర్గంలో అవసరమైన ప్రాంతాల్లో రహదారులు నిర్మాణం త్వరితగతిన చేపడుతున్నామన్నారు.

సమా వేశంలో నాయకులు కొల్లాటి గోపి,జక్కం శ్రీమ న్నారాయణ తదితరులు ఉన్నారు.

# లడ్డూప్రసాదం తడిగా ముద్దగా ఉంది!

### ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుకింగ్‌లో పేమెంట్ గేట్‌వే సమస్య

### 'డయల్ యువర్ ఇఒ' కు భక్తులు



**తిరుమల,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని కోరినరోజు, ప్రశాంత దర్శనం చేసుకునేలా ఆన్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు లభిస్తున్నాయి కానీ వసతి లభిం చడంలేదని,లడ్డూప్రసాదం తడిగా ముద్దగా ఉంటోందని హైదరాబాద్‌కు చెందిన మురళి ఫిర్యాదు చేశారు. శ్రీకాకుళంనుండి కిరణ్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి టిక్కెట్లు బుకింగ్‌లో పేమెంట్ గేట్‌వే వద్ద సమస్య వస్తోందని, వర్చువల్ టైమ్‌లో తేడాలున్నాయని తెలిపారు. ఈ ప్రశ్నలకు టిటిడి ఇఒ శ్యామలరావు సమాధానమిస్తూ ఆన్‌లైన్‌లో నాలుగైదు లక్షలమంది బుకింగ్‌కు ప్రయత్నించడం వల్ల ఎస్ఇడి టిక్కెట్లు కొద్దినిమిషాల్లోనే అయి పోతాయి. ఇక దేవుని లడ్డూప్రసాదం దిట్టం ప్రకారమే తయారుచేస్తున్నామని, ఒకసారి పరి శీలిస్తామన్నారు. టిక్కెట్లు బుకింగ్ పేమెంట్ సమస్యపై సంబంధిత అదికారులు మాట్లాడి పరిశీలిస్తారని తెలిపారు. శనివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ 'కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుండి భక్తులు ఫోన్‌ద్వారా తమ సూచనలు,సలహాలు, ఫిర్యాదులు, అభిప్రాయాలను టిటిడి ఇఒ దృష్టికి తీసుకువచ్చారు. వీటన్నిటిపై ఇఒ శ్యామలరావు టిటిడిలోని అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, సిఎస్ఒ ఎస్వీవిరామ్‌కుమార్, డిప్యూటీ ఇఒలు లోకనాథం, హరీంద్రనాథ్, భాస్కర్,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమతో కలసి సమాధానమిచ్చారు. తిరుమలలో వయోవృద్ధులకు పాతపద్ధతిలోనే ఆధార్‌కార్డుతో శ్రీవారి దర్శనం కల్పించాలని విశాఖపట్నంనుండి సత్యానందరెడ్డి,శ్రీకాళహస్తినుండి లక్ష్మి కోరారు. దీనిపై స్పందించిన ఇఒ ఆన్‌లైన్‌లోనే వయోవృద్ధులు, దివ్యాంగులు శ్రీవారి దర్శనం టోకెన్లు పొందాలని, ఆఫ్‌లైన్‌లో అనుమతించడం వీలుకాదన్నారు. ఎస్వీబిసిలో భాగవతం నిలిపివేశాని, పునరుద్దరించాలని బళ్లారి నుండి రఘు, కాకినాడ నుండి కృష్ణమూర్తి, వనస్థలిపురం నుండి సాయికుమార్, హైదరాబాద్‌నుండి నరసింహారావు మాట్లాడుతూ గత నాలుగేళ్ళుగా ప్రసారం చేసిన ఈ భాగవతం నిలిపివేయడం సరికా దన్నారు. ఇందుకు ఇఒ స్పందించి పరిశీలించి తగిన విధంగా ప్రసారం చేస్తామన్నారు. హైదరబాద్‌నుండి ప్రకాశ్‌రావు,చిత్తూరునుండి రాజశేఖర్ మాట్లాడుతూదేవదేవుని దర్శనం కోసం తిరుమల ఆలయంలోనికి వచ్చిపుడు అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది దురుసుగా ప్రవర్తించారని, సన్నిధిలో శ్రీవారి సేవకులు, మహిళ సిబ్బందిని నియమించాలని సూచించారు. దీనిపై ఇఒ శ్యామలరావు స్పందనగా భక్తులతో దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని, మహిళ ఉద్యోగులను నియమిస్తామని తెలిపారు. వరంగల్‌నుండి సుమన్, రాజంపేటనుండి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ అంగప్రదక్షణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేయాలని, ఆన్‌లైన్‌లో టోకెన్లు పొందిన భక్తులు చాలావరకు రావడం లేదని తెలిపారు. ఇఒ సమాధానంగా ఆఫ్‌లైన్‌లో అంగప్రదక్షణ టోకెన్లు జారీచేయడం కుదరదని తేల్చేశారు. శ్రీరంగంనుండి దేవకి మాట్లాడుతూ 90రోజుల ముందుగా తిరుమలేశుని దర్శన టిక్కెట్లు విడుదల చేసి, టిక్కెట్లు పొందిన భక్తులు ఆ రోజు రాలేకుంటే ఆ టిక్కెట్లపై అదే నెలలో మరోరోజు స్వామివారిని దర్శించుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ శ్యామలరావు సమాధానంగా స్వామివారి దర్శనానికి సంబంధించి అన్ని రోజులు అన్ని స్లాట్‌లు బుక్‌అయిపోతాయని, దీనికారణంగా మరో అదకాశం వీలుకాదని తెలిపారు. కాగా గత నవంబర్‌నెలలో 20.35లక్షలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా కానుకల రూపంలో హుండీ ఆదాయం 111.30కోట్లు రూపాయలు చేకూరింది. 97.01లక్షల లడ్డూలు విక్రయించారు. 7.31లక్షలమంది భక్తులు మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించారు.

## దేశ ఆర్థికతకు వెన్నుదన్ను ఎస్‌బిఐ

### ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి



శనివారం తిరుపతి కరకంబాడిలో నూతన పరిపాలన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చల్లా శ్రీనివాసులు శెట్టి

**తిరుపతి,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యున్నత బ్యాంకింగ్ వ్యవస్థ భారతీయ స్టేట్ బ్యాంకు వినియోగదారులకు సేవలందించడమే కాదని, భారతదేశ ఆర్థిక చరిత్రకు వెన్నుదన్నుగా నిలిచిన సంస్థఅని ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి తెలి పారు. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగబ్యాంకుగానే ఎస్‌బిఐ కేవలం బ్యాంకు మాత్రమే కాదని, వినియోగదారుల శ్రేయస్సే ధ్యేయంగా సేవలందించడం జరుగుతోందన్నారు. నూతన ప్రాజెక్టు చేపట్టడంవల్ల తిరుపతి జిల్లా ప్రాంత ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహా దపడుతుందని ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి తెలిపారు. ప్రాజెక్టు ప్రాముఖ్యత, ఎస్‌బిఐ తన పరిధిని విస్తరించడం, వినియోగదారులకు మరింత మెరుగైన సేవలం దించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తారన్నారు. ఈ సేవలే వినియో గదారుల నుండి మన్ననలు, ప్రాజెక్టు విస్తరణకు ఉపయోగకరంగా ఉందన్నారు. ఎస్‌బిఐ నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత శనివారం ఉదయం తొలిసారిగా తిరు పతికి వచ్చిన చల్లా శ్రీనివాసులుశెట్టి తిరుపతి కరకంబాడిలో నూతన పరిపాలన భవనం నిర్మాణానికి భూమిపూజ చేపట్టారు. ఈ ప్రాజెక్టు విజయవంతంగా సకాలంలో పూర్తిచే యడానికి ,ఉద్యోగుల శ్రేయస్సుకోసం ఈ భవనం నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమం అనంతరం తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి 37.1లక్షల రూపాయలు విలువైన వైద్య పరికరాలను, స్విమ్స్ కి 1.16కోట్ల రూపాయలు విలువైన వైద్యపరికరాలను సిఎస్ఆర్ కార్య కలాపాల క్రింద అందించడం జరిగిందని ఛైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్‌పటేల్,జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.లేఖా మీనన్, తిరుపతి ప్రాంతీయ కార్యాలయం,జోనల్ కార్యాలయం అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు భేష్: సిఎం

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వ హించుకోవడం తెలుగువారందరికీ గర్వకారణం. మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తోన్న ఈ మహాసభలు జరిగే ప్రాం గణానికి, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడం ఆ మహానుభావుడు తెలుగు జాతికోసం చేసిన అద్వితీయ త్యాగాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తోంది. అలాగే ప్రధాన వేదికకు తెలుగు భాషాభివృద్ధి కోసం గణనీయ కృషి చేసిన రామోజీరావు పేరు పెట్టడం కూడా అభినందనీయం.ఈ మహాసభలకు విచ్చేసిన అతిథులకు, పాల్గొంటున్న తెలుగు భా షాభిమానులకు అందరికీ ధన్యవాదాలు. ఈ మహా సభలు విజయవంతం అవ్వాలని కోరు కుంటూ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను అంటూ ట్వీట్ చేశారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్‌ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్‌ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్‌ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-01-25) అమలాపురం-మెయిన్ రోడ్; PGC2SGL9565135, 9581389, 9727984, 9728752, 9789871, 9789692, 9799232. అనంతపురం - సుభాష్ రోడ్; PGA7SGL9663084, 9714358, 9784609, 9833140. చిరాల - సంత బజార్; PEJ9SGL9574177, 9675434, 9753686, 9805700. ఏలూరు - వసంత మహల్ వీధి; PEG8SGL9654245. గుడివాడ - బిజిఎల్; P563SGL6282590. గూడూరు; P5N7SGL8708895. గుంతకల్ - వెజిటబుల్ మార్కెట్; PBV9SGL9652539. గుంటూరు - అరుండేల్‌పేట; PEK1SGL8930548. జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్; PGH1SGL9630223. కాకినాడ - జగన్నాధపురం; PBW1SGL9532534, 9574895, 9589609, 9828480. కాశీబుగ్గ - కెటి రోడ్; PEG5SGL9600276, 9693871, 9810499. రాజమండ్రి - దేవి చౌక్; PBW3SGL9754704, 9828799. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL9536685, 9798169, 9805097. తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL9537800, 9538457, 9538199, 9567964, 9568628, 9699825, 9699382, 9692234. విజయనగరం - ఫోర్ట్ ఏ జి రోడ్; PBX1SGL8969523, 8973007, 9190353, 9203771, 9215900, 9499991, 9524210, 9532929, 9533098, 9551700, 9589981, 9589412, 9624034, 9623987, 9699891. (16-01-25) అనకాపల్లె - భార్గవి ప్లాజా; PBV8SGL9552748, 9630764, 9649031, 9795975, 9827575. గుంటూరు-కొత్తపేట; P73FSGL9656275. హిందూపురం-ధన లక్ష్మి రోడ్; PEG4SGL9577403, 9797827. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL9534560, 9534767. మదనపల్లె - ఎన్‌టిఆర్ సర్కిల్; PEG6SGL9553316, 9581702, 9834674. మర్కాపురం; PW03SGL7268576, 7966954, 8225849, 8225183, 9507524. నంద్యాల-శ్రీనివాస్ నగర్; PE01SGL9535432. నరసరావుపేట-అరుండేల్‌పేట; PE02SGL9246837, 9302460, 9416347, 9569695, 9590377, 9591795, 9598671, 9615943, 9629599, 9643249, 9657700, 9666090, 9694701, 9737391, 9736256, 9736436, 9737238, 9737023, 9806467. తుని - సినిమా రోడ్; PBW9SGL9495575, 9521226, 9524155, 9552871, 9730641, 9756890. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL9531873, 9742880, 9776747, 9776664, 9777954, 9785488. వైజాగ్ - న్యూ గాజువాక; PI53SGL9526552, 9758496. వైజాగ్ - ఓల్డ్ గాజువాక; PB47SGL9554385, 9695229, 9694787, 9695120, 9743879, 9743687, 9740764, 9743511, 9793611. (17-01-25): నెల్లూరు-కనకమహల్ సెంటర్; P19ISGL9616538. నెల్లూరు-నవాబుపేట; PXB4SGL9319737, 9616604, 9819951, 9817058, 9819649, 9828521. ఒంగోలు అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 9614608, 9633864, 9791960. పిలేరు-కడప రోడ్; PEG3SGL9778059. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL9757512. రాయచోటి - బంగ్లా రోడ్; PBW4SGL9588709, 9722065, 9727503, 9756740, 9778477, 9775690, 9827258. శ్రీకాళహస్తి - మెయిన్ రోడ్; PGC6SGL9725534, 9816664. సూళ్ళూరుపేట - పాండు రంగ వీధి; PBW7SGL9599732, 9643656, 9641281, 9647875, 9783012, 9783884, 9818617. తాడిపత్రి - యల్లనూరు రోడ్; PBW8SGL9520760, 9700882, 9751864, 9764683. తెనాలి-గాంధీ చౌక్; PEK2SGL9567267, 9794696, 9818848, 9819408. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL8722970, 8965783, 9525590. వైజాగ్ - బిజిఎల్; P408SGL9521451, 9614980, 9652752, 9696267, 9711047, 9767633, 9767572, 9777232, 9793068. వైజాగ్-హెచ్‌బి కాలనీ; PI58SGL9549854. వైజాగ్-పెదవాల్తేరు; PI56SGL9588036, 9675234, 9695929, 9726132, 9784944, 9792873. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL9576488, 9646910, 9651549, 9787344. (20-01-25) శృంగవరపు - కోట; PBW6SGL9576993, 9698685, 9707442. తిరుపతి-ఆర్‌సి రోడ్; PNB2SGL8149793, 8846316, 9059677, 9119534, 9551770, 9581253. విజయవాడ-అజీత్‌సింగ్ నగర్; PLB9SGL9522032, 9635472. విజయవాడ - భవానీపురం; PMB1SGL9751540, 9766056, 9830035. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL9756638. విజయవాడ - ఏలూరు రోడ్; PMB2SGL9668102, 9711818, 9722226. విజయవాడ-గురునానక్ కాలనీ; PGH4SGL9619476. విజయవాడ-ఇబ్రహింపట్నం; PMB6SGL9605353, 9752047, 9816492. విజయవాడ - సత్యనారయణపురం; PMB4SGL9727555. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL9692942, 9805316. వైజాగ్ - దాబాగార్డెన్స్; PI55SGL9778713, 9778580, 9778916, 9784966, 9785237, 9785472. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL9553660, 9651412, 9694694, 9776159, 9821478. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL9523379, 9641556, 9654601, 9807668. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL9547542, 9590955, 9630678, 9833641. వైజాగ్ - మధురవాడ; PI93SGL9692230. వైజాగ్ - పెందుర్తి; PI92SGL9520054, 9547546, 9616559, 9679157, 9730428, 9751652, 9785099, 9809233.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

### గుంతకల్లు రైల్వే ఉన్నత పాఠశాలకు

# జిఎం ఉత్తమ ప్రతిభ పురస్కారం

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 28,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గుంతకల్లు రైల్వే ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల దక్షిణ మధ్య రైల్వే జోనల్ స్థాయి అతి విశిష్ట్ రైల్ పురస్కారానికి ఎంపికైంది. 2023-24ఆర్థిక సంవత్సరంలో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన మరికొన్ని విభాగాలకు అతి విశిష్ట్ రైల్ పురస్కారాలను సంబంధిత ఉన్నతాధికారులు ప్రకటించారు. పర్యావరణ పరిరక్షణ,గృహ సంరక్షణకు సంబంధించిన షీల్డ్‌ను హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్లు, ఉత్తమ మెకానికల్ వర్క్‌షాప్ షీల్డ్‌ను రాయన పాడు వర్క్స్ షాప్,ఉత్తమ దూర ప్రయాణం చేసే రైలు నిర్వహణకు సంబంధించిన షీల్డ్‌ను మచిలీపట్నం- యశ్వంతపూర్-మచిలీపట్నం మధ్య తిరిగే నెంబర్ 17211/12కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలు, మెడికల్ విభాగంలో విజయవాడ డివిజన్,సరుకు రవాణా చేసిన ఉత్తమ డివిజన్‌గా సికింద్రాబాద్, విజయవాడ డివిజన్‌లు,ఆపరేటింగ్ విభాగానికి సంబంధించిన షీల్డ్‌ను విజయవాడ డివిజన్,రైల్వే ఉత్తమ పాఠశాలగా గుంతకల్లు డివిజన్‌లోని రైల్వే ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల,ఫిర్యాదుల పరిష్కారపు యంత్రాంగపు షీల్డ్‌ను సికింద్రాబాద్ డివిజన్, హెచ్‌ఆర్‌డి(పర్సనల్)విభాగం షీల్డ్‌ను సికింద్రాబాద్, గుంటూరు డివిజన్‌లు సంయుక్తంగా, సెక్యూరిటీ విభాగం షీల్డ్‌ను సికింద్రాబాద్ డివిజన్,రాజభాష హిందీ భాష షీల్డ్‌ను విజయవాడ డివిజన్,భద్రతా షీల్డ్‌ను గుంతకల్లు డివిజన్, ఎఆర్‌టి నిర్వహణ షీల్డ్‌ను విజయవాడ, ఎంఆర్‌వి నిర్వహణ షీల్డ్‌ను సికింద్రాబాద్ డివిజన్లకు దక్కాయి.

స్క్రాప్ డిస్పోజల్ షీల్డ్‌ను గుంతకల్లు డివిజన్,స్టోర్స్ డిపో షీల్డ్‌ను లాలా గూడలోని ఎంఅండ్ఇ,కాజీపేట విద్యుత్ లోకో షెడ్డులు సంయుక్తంగా దక్కిం చుకోగా, ఎస్ అండ్‌టీ, ఉత్తమ రైల్ మదత్ షీల్డ్‌లను హైదరాబాద్ డివిజన్, సరికొత్త నూతన విధానాలను ఆవిష్కరించే షీల్డ్‌ను సికింద్రాబాద్ డివిజన్లు రైల్వే జీఎం విశిష్ట రైల్ సేవ పురస్కార్ షీల్డ్‌లకు ఎంపికయ్యాయి. వీటిని జనవరి 3న జరిగే కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ విజేతలకు ప్రదానం చేయనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.




శనివారం బిపిటి ఆయకట్టుకు నీరువిడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న కాల్వ శ్రీనివాసులు

# సాగునీటి రంగానికి స్వర్ణ యుగం

## ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వెల్లడి

**అనంతపురం, డిసెంబరు 28, ప్రభాతవార్త బ్యూరో:** చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో సాగునీటి రంగానికి తిరిగి స్వర్ణ యుగం ప్రారంభమైందని ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం శాసనసభ నియోజకవర్గం పరిధిలోని గుమ్మగట్ట మండలంలో బిటిపి ప్రాజెక్టు ఆయకట్టుకు శనివారం సాగునీటిని విడుదల చేసిన సందర్భంలో ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడారు. అయిదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ఆటకెక్కిన జీడిపల్లి బిటీపీ కాలువ పనులను త్వరలోనే తిరిగి ప్రారంభిస్తామన్నారు. 2018లో ఈ ప్రాంత ప్రజల పట్ల ఉన్న ప్రేమ అభిమానంతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.968 కోట్లు మంజూరు చేశారన్నారు. 2019 ఎన్నికల్లోపు దాదాపు 35 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. వైకాపా పాలనలో ఐదేళ్లు ఉత్పత్తి హామీలతో రైతాంగాన్ని జగన్ మభ్యపెడుతు వచ్చారని కాలవ ఎద్దేవా చేశారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం సభల్లో సీఎం హోదాలో స్వయాన జగన్ ఇచ్చిన హామీలే అమలుకు నోచుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇక్కడి రైతుల స్థితి గతులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే సురేంద్రబాబుతో కలసి ఇప్పటికే శాసనసభలో వివరించడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన నెమకల్లు పర్యటనలో సీఎం దృష్టికి మరోసారి సమస్య వివరించగా, నిధుల మంజూరుకు ఆయన అంగీకరించారన్నారు. బిటిపికి ఈ సీజన్లో సాగునీరు విడుదల చేసే అద్భుతమైన అవకాశం రావడం నిజంగా తమ అదృష్టంగా బావిస్తున్నా మన్నారు. సాగునీటి పంపిణీ నష్టాలపై అధికారులు ఒకటికి రెండు సార్లు లెక్కలు వేసుకుని ఎంత ఆయకట్టుకు నీరు ఇవ్వగలరో ముందే నిర్ధారించాలన్నారు. సాగు విస్తీర్ణం కాస్తా తగ్గినా పర్వలేదు కానీ, పంట ఆఖరిలో నీరులేక ఎండిపోయే పరిస్థితి మాత్రం తేవద్దని హెచ్చరించారు. ఆయకట్టుదార్లకు అందుబాటులో ఉంటూ మెరుగైన దిగుబడి వచ్చేలా ప్రాజెక్టు అధ్యక్ష, ఉపాధ్యక్షులు రాజు, సుభాన్‌లతోపాటు ఆయకట్టుదార్ల సంఘాల సభ్యులు సంపూర్ణ సహకారం అందిస్తారని విశ్వసిస్తున్నానన్నారు.



పోలీస్ చాట్‌బాట్ ద్వారా రికవరీ చేసిన మొబైల్ ఫోన్లతో ఎస్పీ మణికంఠ చందోలు, క్రైమ్ ఇన్స్‌పెక్టర్ ఉమామహేశ్వర్‌రావు తదితరులు

# రూ.90 లక్షలు విలువైన 450 మొబైల్ ఫోన్స్ రికవరీ: ఎస్పీ మణికంఠ

**చిత్తూరు, డిసెంబరు 28 ప్రభాతవార్త:** జిల్లా క్రైం పోలీసులు మొబైల్ చాట్‌బాట్, సిఇఐఆర్(సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్) పరిజ్ఞానంతో శనివారం 90 లక్షల రూపాయల విలువైన 450 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు అందజేశారని ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు. చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో ఎస్పీ మణికంఠ చందోలు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మొబైల్ చాట్‌బాట్ ద్వారా మొబైల్‌ఫోన్లను రికవరీ చేసిన వివరాలను వెల్లడించారు. జిల్లా క్రైమ్ పోలీసులు ఇప్పటి వరకు పది దశల్లో 6.51 కోట్ల రూపాయల విలువైన 3,085 మొబైల్ ఫోన్లను ఇతర దేశాలు, రాష్ట్రాలు, జిల్లాల నుండి స్వాధీనం చేసుకుని ఇక్కడ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి అందజేశారన్నారు. మదనపల్లిలో ఓ వ్యక్తి తన మొబైల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లు సిఇఐఆర్ ద్వారా చిత్తూరు చాట్‌బాట్ టీమ్‌కు ఫిర్యాదు చేయగా అందులోని సమాచారం ఆధారంగా దుబాయ్ దేశంలో వున్న ఆ మొబైల్ ఫోన్‌ను రికవరీ చేసి మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తికి అందించడం జరిగిందన్నారు. మొబైల్ చాట్‌బాట్ ద్వారా మొదటి దశలో రూ.1.45 కోట్ల విలువైన 500 మొబైల్‌ఫోన్లు, 2వ దశలో రూ.60 లక్షల విలువైన 200 మొబైల్‌ఫోన్లు, 3వ దశలో రూ.45 లక్షలు విలువైన 300 మొబైల్ ఫోన్లు, 4వ దశలో రూ.65 లక్షలు విలువైన 200 మొబైల్ ఫోన్లు, 5వ దశలో రూ.45 లక్షల విలువైన 300 మొబైల్ ఫోన్లు, 6వ దశలో 70 లక్షల విలువైన 200 మొబైల్ ఫోన్లు, 7వ దశలో 66 లక్షల రూపాయల విలువైన 330 మొబైల్ ఫోన్లు, 10వ దశలో 90 లక్షల రూపాయల విలువైన 450 మొబైల్ ఫోన్లను రివకరీ చేసి మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు అందించడం జరిగిందన్నారు. బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను చిత్తూరు క్రైమ్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఉమామహేశ్వర్‌రావు ఆధ్వర్యంలో చాట్‌బాట్ సిబ్బంది బాపూజీ, శ్రీనివాసన్, రఘురామన్‌లు మొబైల్ ఫోన్లను రికవరీ చేశారన్నారు. కొన్ని మొబైల్ ఫోన్ల రికవరీ పెండింగ్‌లో వున్నాయని వీటిని త్వరలో రివకరీ చేయడం జరుగుతుందన్నారు.

# విద్యుత్ భారాల పాపం జగన్ రెడ్డిదే

## పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ భారాల పాపం మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిదే అని పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు. గత ఐదేళ్లతో విద్యుత్ ఉత్పత్తి సంస్థలను జగన్ రెడ్డి నిర్వీర్యం చేశారని విమర్శించారు. విద్యుత్ కొనుగోలు పేరుతో హిందూజాకు రూ.1400 కోట్లు ముట్టజెప్పి కేపీహెచ్‌బీలో 10 ఎకరాలు జగన్ బినామీలు కొట్టేశారని ఆరోపించారు. విద్యుత్ రంగంలో రూ.50వేల కోట్లు జగన్ అప్పులు పెట్టారని విమర్శించారు. ఒక్క విద్యుత్ రంగంలోనే జగన్ మోహన్‌రెడ్డి రూ.1,29,500 కోట్లు నష్టాన్ని పెట్టివెళ్లారని అన్నారు. 2014-2019లో చంద్రబాబు పాలనలో మిగులు విద్యుత్ ఉత్పత్తి చేసి జగన్ చేతిలో పెట్టి వెళ్లారని మండిపడ్డారు. పోలవరం 2021లో పూర్తి చేసి ఉంటే విద్యుత్ ఆదా అయ్యేదని తెలిపారు.

హిందూజాకు రూ.1400 కోట్లు జగన్ అప్పనంగా ఇచ్చారని మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు.

# వ్యాపార, రాజకీయ ప్రయోజనాలతో తెలుగు భాషను అణగదొక్కారు

### సుప్రీంకోర్టు పూర్వపు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యన్.వి.రమణ

### విజయవాడలో రెండు రోజులు పాటు జరిగే 6వ ప్రపంచ తెలుగు సభలను ప్రారంభించి, కీలక ప్రసంగం చేసిన రమణ

### సందడిగా సాగుతున్న సభలు,1500మంది ప్రతినిధులు హాజరు



శనివారం విజయవాడలో తెలుగు తల్లికి నివాళిని అర్పిస్తున్న జస్టిస్ రమణ తదితరులు

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యాపార, రాజకీయ ప్రయోజనాలతో తెలుగు భాషను అణగదొక్కారని సుప్రీంకోర్టు పూర్వపు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యన్.వి.రమణ విమర్శించారు. తగినంత గుర్తింపు కూడా భాషకు దక్కలేదన్నారు. తెలుగు భాష వృద్ధిపై మన ప్రభుత్వాలు దృష్టి పెట్టింది లేదన్నారు. మాతృభాషను భవిష్యత్తు తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా ప్రపంచ ఆరో తెలుగు రచయితల మహాసభలు విజయవాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ ,ప్రపంచ తెలుగు రచయితల నిర్వాహక సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ .సంఘ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు.డాక్టర్ జీవి పూర్ణచంద్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకుముందు తెలుగు తల్లి విగ్రహానికి అంజలి ఘటించారు.

ఈ సందర్భంగా జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ తెలుగు భాష కీర్తి పతాకను ఎగుర వేసేలా సభలు నిర్వహిస్తున్న అందరికీ తెలుగు బిడ్డగా కృతజ్ఞతలు తెలియజేశారు. వంద బిలియన్ల మన తెలుగు భాషను మాట్లాడుతుంటారని.. తెలుగు ఉనికి అతి ప్రాచీన భాషగా గుర్తింపు పొందిం దన్నారు. ఒక సంగీతం తరహాలో అందమైన భాష తెలుగు భాష అని కొనియాడారు. భాష లేకపోతే ఎన్ని ఉన్నా చరిత్ర లేని అనాథలం, అక్షరం లేని అభాగ్యులం. మన సంస్కృతి భాష చిరకాలం నిలిచి ఉండేలా శ్రీ శ్రీ,ఆరుద్ర, విశ్వనాథ సత్యనారాయణ సినారెలాంటి గొప్ప కవులు , రచయితలు భానుమతి సూర్యకాంతం జమున, సావిత్రి గుమ్మడి జగ్గయ్య, అక్కినేని ఎన్టీఆర్ రేలంగి ఎస్వీఆర్ ఘంటసాల మంగళంపల్లి బాల మురళీకృష్ణా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇలా ఎందరెందరో దిగ్గజాల ఘనమైన వారసత్వం మనది. పత్రికలు ఛానళ్లు తెలుగు అభివృద్ధికి పాటుపడాలి. తమిళనాడు తరహాలో మన పాలకులూ భాషాభివృద్ధికి కృషి చేయాలి. తెలుగుకు మద్దతిచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించాలి. అలా చెప్పిస్తేనే మాతృభాష అభివృద్ధి వైభవం దక్కుతుంది అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.

**ఎన్టీఆర్ వల్లే తెలుగు భాషకు గౌరం:** ఎన్టీఆర్ వంటి వారి వల్ల మన భాషకు, మన తెలుగు వాళ్లకు గౌరవం పెరిగిందన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వం తెలుగు భాషను అణిచివేసేలా ఇచ్చిన జివో 85ను రద్దు చేయాలన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న ఈ కేసుపై దృష్టి పెట్టాలన్నారు. తెలుగు భాష ప్రాధికారిక సంస్థను మళ్లీ పునరుద్ధరించాలన్నారు. 2019 కి ముందు చంద్రబాబు ఏర్పాటు చేసినా.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. నేను కోరేది ఇంత అంటూ మహాకవి శ్రీశ్రీ రచనలతో ఎన్వీ రమణ తన ప్రసంగాన్ని ముగించారు. ప్రపంచ తెలుగు రచయిత ల సంఘం సంస్థాగతంగా వృద్ధి చెందడానికి తన వంతు సహకారం అందిస్తానని సుజనా చౌదరి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, మండలి బుద్ధ ప్రసాద్, మాజీ మంత్రి తులసిరెడ్డి, విశ్వహిందీ పరిషత్తు జాతీయ అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, సీనియర్ సంపాదకుడు ఎం.నాగేశ్వరరావు, తెలంగాణ శాసనమండలి సభ్యుడు, కవి గోరటి వెంకన్న, సినీ గేయ కవి భువనచంద్ర, ఆచార్య కొలకలూరి ఇనాక్.గజల్ శ్రీనివాస్ తదితరులు మహాసభల్లో పాల్గొన్నారు.

**మాతృభాషను రక్షించడంలో మీడియాది ప్రధాన పాత్రపై ప్రధాన సదస్సు:** మాతృభాషను రక్షించడంలో మీడియాది ప్రధాన పాత్ర సీనియర్ సంపాదకులు ఎం నాగేశ్వరరావు అన్నారు.చెరుకూరి రామోజీరావు సభావేదికపై ఏర్పాటు చేసిన పత్రికలు, ప్రచురణలు, ప్రసార రంగాల సీనియర్ సంపాదకుడు యాబలూరి సీతారామ శర్మ అధ్యక్షతన జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలుగు భాష పై ఆయన ప్రసంగించారు. 10, 12 కోట్ల మంది తెలుగువారున్నా పది వేల కాపీలు అమ్ముడు కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రచయితలు కష్టజీవికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పద్మశ్రీ రైతునేస్తం వెంకటేశ్వరరావు,.అండమాన్ ఆకాశవాణి డైరెక్టర్ మోహితా కౌండిన్య,ఘంటా విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సదస్సులో గజల్ శ్రీనివాస్ తెలుగభాషా మధురిమై గజల్స్ పాడి విన్పించారు.అంతకు ముందు మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన శాస్త్ర సాంకేతిక రంగ ప్రతినిధుల సదస్సులో భారత రక్షణ మంత్రిత్వ శాఖముఖ్య సల హదారు డాక్టర్ జి,సంతోషరెడ్డి,మన్నం రాయుడు,తాడేపల్లి రామలక్ష్మి, ప్రమోద ఫణీంద్రలు .డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడి, సరికొండ నరసింహరాజుప్రసంగించారు.ఈ సభలో హాస్య బ్రహ్మ శంకర నారాయణ రచించిన పుస్తకావిష్కరణ జరిగింది. అనుసనణగా మహిళా ప్రతినిధుల సదస్సు నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ అధ్యక్షతన జరిగింది.డాక్టర్ కెఆర్ రజని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అత్తులూరి విజయలక్ష్మి అధ్యక్షతన డాక్టర్ అక్కిరాజు సుందరరామకృష్ణ ముఖ్య అతిధిగా జరిగిన సాంస్కృతిక రంగ ప్రతినిధుల సదస్సులు డాక్టర్ దీర్ఘాసీ విజయ భాస్కర్,డాక్టర్ ఎస్పీ భారతి, చేగొండి వీరవెంకట సత్యనారాయణ పూర్తి ఆత్మీయ అతిథులుగా ఆహ్వానించబడ్డారు.సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలుగు మహనీయుల ఫొటో ప్రదర్శనను అతిథులు తిలకించారు. నగరంలోని కె.బి.ఎన్. కళాశాల ప్రాంగణంలో నేటి నుంచి రెండు రోజులపాటు జరిగే ఈ వేడుకల కోసం దేశవిదేశాల నుంచి 1500 మందికి పైగా కవులు, రచయితలు, భాషాభిమానులు తరలివచ్చారు. పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణంలోని చెరుకూరి రామోజీరావు ప్రధాన వేదికతో పాటు మరో రెండు వేదికలనూ సదస్సులు, కవితా, సాహిత్య సమ్మేళనాల కోసం సిద్ధం చేశారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణా జిల్లా రచయితల సంఘం, కె.బి.యన్.కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తున్నారు. మహాసభల్లో భాగంగా చెరుకూరి రామోజీరావు ప్రధాన వేదికతో పాటు మరో రెండు వేదికలపై రెండు రోజుల్లో 25కు పైగా సదస్సులు, కవితా, సాహిత్య సమ్మేళనాలు జరుగుతాయి. వీటిలో 800 మందికి పైగా భాషాభిమానులకు వేదికలపై పాల్గొనే అవకాశం కల్పించారు.. వెయ్యి మందికి పైగా దివంగతులైన ప్రముఖ కవుల ముఖచిత్రాలతో మహాసభల ప్రాంగణంలో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రాంగణంలోని అన్ని ప్రాంతాల్లోనూ కనిపించేలా దారిపొడవునా కవుల ముఖచిత్రాలే దర్శనమిస్తున్నాయి.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు,కవితా గోష్టులు**

ఈ సభల సందర్భంగా శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సిద్దేంద్ర కళా పీఠం కూచిపూడికి చెంది విద్యార్థుల నాట్యప్రదర్శన ఆచార్య ముసుగు శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగి సభికులను ఆకట్టుకుంది.శ్రీరంగం రాజేష్,డాక్టర్ దామోదరం గణపతిరావు జానపద గేయాలాపన పలువురిని ఆకకట్టుకుంది.డాక్టర్ రాదేయ అధ్యక్షతన కవితా సదస్సు నిర్వహించారు. రాజేందర్‌జింబో, కరిమెళ్ళ వరప్రసాద్,పులికొండ సుబ్బాచారి,పెరుగు రామకృష్ణ,పాలపర్తి శ్యామలానంద్ ప్రసాద్,డాక్టర్ జెల్ది విద్యాధరరావు తదితరులు ఆహ్వానితులుగా జరిగింది.విద్యారంగ ప్రతిపిధుల సదస్సు ఆచార్య బిరుదురాజు సభావేదికపై ఎంసీ దాసు అధ్యక్షతన జరిగింది.ఆచార్య మాడభూషి సంపత్‌కుమార్,విశ్రాంత ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు ఆచార్య గౌరీశంకర్,కప్పగంతు రామకృష్ణ,ఆచార్య వెలమల సిమ్మన్న ఈ సదస్సులోపాల్గొన్నారు.

# చట్టంలో డిజిటల్ అరెస్ట్ లేదు: డిజిపి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** మార్చి 2025నాటికి పోలీసు కమాండ్ కంట్రోల్‌తో లక్ష సీసీ కెమెరాలు అనుసంధానిస్తామని డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో ఇప్పటికే 25 వేల పైచిలుకు సీసీ కెమెరాలను నేర నియంత్రణకు వినియోగిస్తున్నామని వెల్లడించారు. గతంతో పోలిస్తే సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోందని ఆయన వివరించారు. ఈ ఏడాదిలో సైబర్ క్రైమ్‌కు సంబంధించిన 916 కేసులు నమోదు చేశామని వివరించారు. మొత్తంగా రూ.1,229 కోట్ల మేర నగదు సైబర్ నేరాల ద్వారా తస్కరించారని వెల్లడించారు. ఇలా సైబర్ నేరాల్లో సొమ్ము పోయిన వ్యవహారాల్లో గంట వ్యవధిలో ఫిర్యాదు చేస్తే దాన్ని రికవరీ చేసేందుకు ఆస్కారం ఉంటుందని ఆయన వివరించారు.

**దేశంలోనే తొలిసారిగా స్మార్ట్ పోలీస్ ఏఐ: చట్టంలో డిజిటల్ అరెస్టు అనేదే లేదని అలాంటి కాల్స్:** నమ్మవద్దని... విశ్వసించవద్దని ప్రజలకు డీజీపీ విజ్ఞప్తి చేశారు. కొత్తగా ప్రతీ జిల్లాల్లోనూ ఈ తరహా సైబర్ నేరాలను అరికట్టేందుకు సైబర్ పీఎస్ లను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. గంజాయి, డ్రగ్స్ కేసుల వ్యవహారంలో ఈగల్ వ్యవస్థ ప్రజల్లోకి బలంగానే వెళ్తోందని వీటిని అరికట్టేందుకు విస్తృతంగా ప్రచారం కల్పిస్తామని వివరించారు. ఈ ఏడాదిలో 10,380 ఎకరాల్లో గంజాయిని ధ్వంసం చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాల్సిందిగా సంబంధిత గిరిజన ప్రాంతాల వారికి సూచిస్తున్నట్టు డీజీపీ తెలిపారు. స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా దేశంలోనే తొలిసారి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో స్మార్ట్ పోలీస్ ఏఐను వినియోగిస్తున్నామని ఏలూరు పోలీసులు తొలిసారిగా దీన్ని ప్రారంబించారని త్వరలోనే రాష్ట్రంలోని ఇతర జిల్లాలకూ దీన్ని విస్తరిస్తామన్నారు. నేర నమోదు నుంచి కేసు విచారణ వరకూ ఈ స్మార్ట్ పోలీస్ ఏఐ విచారణాధికారికి సహకరిస్తుందని డీజీపీ స్పష్టం చేశారు. దీంతో పాటు ట్రాఫిక్, క్రౌడ్ మేనేజ్ మెంట్ కోసం విజయవాడ పోలీసులు ఏఐ వజ్రాస్త్రం పేరిట ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వినియోగిస్తున్నారని ఇటీవల భవానీ దీక్షల విరమణతో పాటు దసరా ఉత్సవాల్లోనూ దీన్ని వినియోగించామని అన్నారు.

నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో డ్రోన్ల వినియోగం కూడా పెంచినట్టు స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా గ్రేహౌండ్స్, పోలీసు ట్రైనింగ్ అకాడెమీ అప్పా కోసం స్థల సేకరణ చేశామని వివరించారు.

# పరకామణి దోపిడీపై విచారించండి



## డిజిపికి టిటిడి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఫిర్యాదు

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల వెంకటేశ్వరస్వామి పరకామణి డబ్బు దోచినవారిని వదిలిపెట్టబోమని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి అన్నారు. పరకామణిలో విదేశీ డాలర్లు దోచినవారిపై చర్యలు తీసుకోవాలని డిజిపికి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఘటనపై టిటిడి ఈవో శ్యామలరావు విజిలెన్స్ ఎంక్వైరీకి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. పరకామణి దోపిడీలో పెద్దల పాత్ర ఉందని భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. పరకామణిలో సుమారు 100కోట్ల రూపాయలు దోపిడీకి గురైనట్లు ఆయన తెలిపారు. ఇవన్నీ రహస్య అర అమర్చి తరలించారని తెలిపారు. తరలించిన మొత్తాన్ని వెనక్కి రప్పించాలని డీజీపీని కోరినట్లు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను భానుప్రకాశ్‌రెడ్డి మీడియా సమావేశంలో వివరించారు. హుండీ నుంచి నగదు దొంగిలిస్తూ 2023 ఏప్రిల్ లోనే రవికుమార్ పట్టుబడ్డారని ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణ కూడా చేశారన్నారు. అయితే కొందరు ప్రభుత్వ పెద్దల ఒత్తిడితోనే పోలీసులు నిందితుడిని వదిలేశారని ఆక్షేపించారు. పరకామణిలో అక్రమాలపై విచారణ చేసి నిగ్గుతేల్చాలని డిమాండ్ చేశారు. భక్తులు ఇచ్చే దానాలు అన్ని స్వామి వారి కార్పస్ నిధికి వెళ్తుందన్నారు. కానీ రవికుమార్ అనే వ్యక్తి పరకామణి నుంచి విదేశీ డాలర్లు మాయం చేశాడని భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. తర్వాత ఆ కేసు ఏమైందో కూడా తెలియదన్నారు. గత ప్రభుత్వ హయంలో అలాంటి వ్యక్తులను కాపాడేలా కొందరు వ్యవహరించారని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంలో ట్రిపుల్‌లు ఉన్నారన్నారు. త్వరలోనే పాత్రధారులు, సూత్ర ధారుల వివరాలు బయట పెడతా అని స్పష్టం చేశారు. దొంగతనం కేసులో పోలీసుఅధికారి ఒత్తిడితో రాజీకి వచ్చినట్టు విజిలెన్స్ నివేదికలో వెల్లడైందని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ హయంలో అలాంటి వ్యక్తులను కాపాడేలా కొందరు వ్యవహరించారని ధ్వజమెత్తారు. ఆపోలీసు అధికారి ఎవరు? అన్నది బయటపెట్టాలని డీజీపీ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. హుండీలో దొంగ తనం చేసిన వారి నుంచి డబ్బులు బహుమతిగా తీసుకోవడం ఏంటని? ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకల పై విచారణ జరగాలని తేల్చి చెప్పారు. ఓ క్లర్కు స్థాయి వ్యక్తిని కాపాడుతోంది ఎవరు? అనేది తెలియాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసు సర్వీసును పొలిటికల్ సర్వీసుగా మార్చారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి విమర్శించారు.

# సైబర్‌నేరాలపై ఉక్కుపాదం

## తిరుపతిలో రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు

**తిరుపతి,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా పుణ్యక్షేత్రం, ఆలయాల నిలయమని, ఇక్కడ శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాదాన్యతనివ్వాలని రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమలరావు అధికారులకు సూచించారు. భక్తులకు, యాత్రికులకు పూర్తిరక్షణ కల్పించాలన్నారు. సైబర్‌నేరాలపై పోలీసులు ఉక్కుపాదం మెపాలని, సామాజిక మాధ్యమాల్లో పోస్టులపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. శనివారంరాత్రి తిరుపతికి చేరుకున్న డిజిపి ద్వారక తిరుమలరావు తిరుపతిజిల్లాకేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీసు జిల్లా పరిపాలన కార్యాలయం భవనాలు, ఫోరెన్సిక్ సైన్స్‌లేబరేటరీని ఆయన తనిఖీ చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు,అదనపు ఎస్పీ రవిమనో హరాచారి, ఏఆర్ డిఎస్పీ రవీంద్రరెడ్డి, అధికారులు ఉన్నారు.

# 30వేల మంది దర్శనం

**శ్రీకాళహస్తి, డిసెంబరు 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. శనివారం త్రయోదశి సందర్భంగా జనం కిట కిట లాడారు. ఏలిననాటి శనికి పూజలు చేయటానికి శ్రేష్టం అని ప్రచారం జరగటంతో ఆలయానికి కడలి తరంగాల్లా కదలి వచ్చారు. త్రయోదశి సందర్భంగా శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. 30వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ప్రకటించారు. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు 6వేలు జరిగాయి. స్వామి అమ్మవార్ల అభిషేకాలు 92 జరిగాయి, శనీశ్వరుని అభిషేకాలు 588 జరిగినట్లు ప్రకటించారు.



విశేష అలంకరణలో శనీశ్వరస్వామి



సీఎం చంద్రబాబుకు టిటిడి ఉద్యోగులు వరద బాధితులకోసం విరాళం అందిస్తున్న దృశ్యం

# సిఎం సహాయ నిధికి టిటిడి ఉద్యోగులు, పెన్షనర్ల విరాళం

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** వరద బాధితుల సహాయార్థం తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు, పెన్షనర్స్ ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం ఇచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడుని ఉండవల్లి నివాసంలో శనివారం కలిసి ఉద్యోగుల తరపున రూ.1,18,36,798, పెన్షనర్స్ తరపున రూ.71.59లక్షల చెక్కును విరాళంగా అందించారు. వీరిని సీఎం అభినందించారు.

అంతకు ముందు టీటీడీ అర్చకులు సీఎం చంద్రబాబును ఆశీర్వదించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

29-12Pg5exN.qxd:29-12Pg5exN.qxd 1/1/02 6:16 AM Page 1





శనివారం న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌వద్ద మన్మోహన్ సతీమణి, కుమార్తెలతో వస్తున్న రాహుల్ గాంధీ



శనివారం న్యూఢిల్లీలో అశేష అభిమానుల మధ్య మన్మోహన్ అంతిమయాత్ర దృశ్యం

# ఏదీ మన్మోహన్ స్మారక స్తూపం?

## కేంద్రం ఏర్పాటు చేయకపోవడం అవమానకరం

### మోడీ ప్రభుత్వాన్ని విమర్శించిన రాహుల్ గాంధీ, స్పందించిన బిజెపి

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల సందర్భంగా రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్‌సింగ్ స్మారక స్థూపాన్ని సూచించలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ మోడీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. 2004 నుండి 2014 వరకు దేశ ప్రధానిగా సేవలందించిన గొప్ప దార్శనికుడు డాక్టర్ మన్మోహన్‌సింగ్ సింగ్ 92 ఏళ్ల వయసులో డిసెంబర్ 26న ఢిల్లీ ఎయిమ్స్‌లో కన్నుమూసారు. ఈ రోజు అధికార లాంఛనాలతో ఢిల్లీ నిగమ్‌బోధ్‌లో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. మన్మోహన్ స్మారక చిహ్నం ఏర్పాటుపై మోడీ ప్రభుత్వం మాజీ ప్రధానిని అవమాని స్తుందంటూ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. భారత ముద్దుబిడ్డ, సిక్కు వర్గంలోనే మొదటి ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ప్రభుత్వం నిగమ్‌బోధ్‌లో నిర్వహించడం ఆయనను అవమానించినట్లేనన్నారు. ఆర్థికరంగాన్ని ఉన్నతస్థాయిలో నిలబెట్టి, దేశంలోని పేద, వెనుకబడిన ప్రజలకు ప్రోత్సాహక ప్రణాళికలు అమలు చేసిన మానవతావాదికి సరైన గౌరవం దక్కలేదంటూ రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పోస్టు చేశారు. మరణానంతరం మాజీ ప్రధానులకు తుది వీడ్కోలు పలికి శ్రద్ధాంజలి ఘటించుకునే సందర్భంలో కూడా వారికి ఇటువంటి పరిస్థితులు ఉండటం దురదృష్టకరమన్నారు. దేశం గర్వించదగ్గ గొప్ప ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఈ విధంగా జరగడం బాధాకరమన్నారు. మాజీ ప్రధాని అంత్యక్రియలపై కాంగ్రెస్ చేసిన విమర్శలను బిజెపి ఖండించింది. బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా మాట్లాడుతూ రాహుల్ గాంధీ అంత్యక్రియల సందర్భంలో కొత్త రాజకీయాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అంత్యక్రియలను కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. పదేళ్లకాలం ప్రధానిగా చేసిన మన్మోహన్‌సింగ్ గౌరవార్థం ఆయన స్మారక స్థూపం ఏర్పాటు నిర్ణయాన్ని కేబినెట్ మీటింగ్‌లో చర్చించామని, అదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీకి, మన్మోహన్ సింగ్ కుటుంబానికి లేఖ ద్వారా తెలియపరచామని వెల్లడించారు. దేశమే కాదు, ప్రపంచమే గుర్తుపెట్టుకునే విధంగా ఆయన స్మారకస్థూపాన్ని ఏర్పాటు చేస్తామని పాత్రా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. సొంత పార్టీ నేతలైన మాజీ ప్రధాని పివి నరసింహారావు, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీల పట్ల కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరును గుర్తు చేస్తూ విమర్శించారు. డాక్టర్ సింగ్ భౌతికకాయాన్ని పూలతో అలంకరించిన వాహనంలో అధికార లాంఛనాలతో ఢిల్లీలోని నిగమ్‌బోధ్‌లో అంతిమ సంస్కరణలు నిర్వహించారు. అంతిమయాత్రలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లిఖార్జునఖర్గే, జైరాం రమేష్, బిజెపి నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

## పాక్‌పై అఫ్గాన్ ప్రతీకార దాడులు

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్‌పై ఆఫ్ఘనిస్తాన్ ప్రతీకార దాడులకు దిగింది. దీనిలో భాగంగా పాక్‌లోని కొన్ని స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. ఈ విషయాన్ని అఫ్గన్ రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. పాకిస్థాన్‌పై ఆఫ్గాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఆ దేశంలోని కొన్ని ముఖ్యమైన ప్రాంతాలు, రహస్య స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశాం అని రక్షణ శాఖ ప్రతినిధి ఇనాయతుల్లా క్వార్జామి ఎక్స్ వేదికగా వెల్లడించారు. పాక్‌పై ఈ దాడులు ఎలా చేశారు. దీనిలో ఎంతమంది మరణించారనే అంశాలను ప్రతినిధి ప్రస్తావించలేదు. అయితే తాలిబన్లకు మద్దతు గల ఓ మీడియా సంస్థ మాత్రం ఈ దాడుల్లో 19 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారని కథనంలో పేర్కొంది. తాలిబన్ల దాడులపై ఇప్పటివరకు పాక్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కాగా అఫ్గాన్‌ను తాలిబన్‌లు ఆక్రమించుకున్న తర్వాత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల తమ దేశంలో జరిగిన పలు ఉగ్ర దాడులకు తాలిబన్లే కారణమని పాకిస్తాన్ ఆరోపిస్తోంది.

ఈ ఆరోపణలను తాలిబన్ వర్గాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ యేడాది మార్చిలో అఫ్గాన్‌పై దాడులు చేసిన పాక్ ఇటీవల మరోసారి వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఇప్పటివరకు 46 మంది ప్రాణాలు కోల్పోగా పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో చిన్నారులు, మహిళలు కూడా ఉన్నట్లు తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడులపై పాక్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన రాలేదు. తమ దేశంపై దాడులకు పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించిన అఫ్ఘానిస్తాన్ తాజాగా దాడులకు దిగింది.

## బోరుబావిలో పడిన చిన్నారికోసం ఆరురోజులుగా శ్రమిస్తున్న సిబ్బంది!

**జైపూర్, డిసెంబరు 28:** పొలంలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు బోరుబావిలో పడిపోయిన మూడేళ్ల చిన్నారిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బోరుబావిలో 150 అడుగుల వద్ద ఉన్న చేతనను బయటకు తీసేందుకు దాదాపు ఆరురోజులుగా సహాయ సిబ్బంది శ్రమిస్తున్నారు. సోమవారం ఈ ఘటన జరగ్గా ఇప్పటి వరకు చిన్నారిని బయటకు తీయకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తన కుమార్తెను రక్షించాలంటూ బాలిక తల్లి అధికార యంత్రాంగాన్ని వేడుకుంటున్నారు. రాజస్థాన్‌లోని కోఠపుత్లీ, బెహ్రార్ జిల్లాలో చేతన అనే చిన్నారి తండ్రి పొలంలో ఆడుకుంటూ 700 అడుగుల బోరుబావిలో పడిపోయింది. 150 అడుగుల లోతు వద్ద బాలిక



చిక్కుకున్నట్లు అధికారులు గుర్తించారు. తొలుత కుటుంబసభ్యులు ఆ పాపను రక్షించేందుకు యత్నించగా మరింత కిందకు జారుకుంది. ఈ క్రమంలోనే ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, స్థానిక పోలీసు సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. పైపుతో బోరు బావిలోకి ఆక్సిజన్ పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

క్లిప్‌ల సాయంతో 30 అడుగులు పైకి లాగినట్లు వెల్లడించారు. మరోవైపు చిన్నారి చిన్నారి పడిపోయిన బోరుబావికి సమాంతరంగా సొరంగం తవ్వడంపై అధికారులు దృష్టి సారించారు. తద్వారా బాలిక వద్దకు నిపుణులు చేసుకుని బయటకు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు ర్యాట్ హోల్ మైనర్స్ సహాయం తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ చిన్నారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

## అత్యాచారానికి గురైన అన్నా వర్సిటీ విద్యార్థినికి రూ.25లక్షల పరిహారం అందించాలి: మద్రాసు హైకోర్టు

**చెన్నై, డిసెంబరు 28:** తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా వర్సిటీ ప్రాంగణంలో ఓ విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటన రాష్ట్రంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ క్రమంలోనే దీనిపై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు ఘటనపై విచారణ జరిపేందుకు సిట్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ సిట్‌లోని ముగ్గురు సభ్యులు మహిళా ఐపిఎస్ అధికారులే ఉండాలని స్పష్టం చేసింది. అంతేగాక బాధితురాలికి రూ.25 లక్షల పరిహారం అందించాలని రాష్ట్ర సర్కార్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును సిబిఐకి అప్పగించాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ పరిణామాల కారణంగా విద్యార్థిని చదువుపై ఎలాంటి ప్రభావం పడకూడదని తెలిపింది. ఆమె నుంచి ఫీజు వసూలు చేయవద్దని వర్సిటీని న్యాయస్థానం ఆదేశించింది. చెన్నై అన్నా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థిని డిసెంబరు 23న రాత్రి తన స్నేహితుడితో కలిసి వర్సిటీ ప్రాంగణంలో మాట్లాడుతుండగా అక్కడికి ఇద్దరు వ్యక్తులు వచ్చారు. ఆమె స్నేహితుడిపై దాడి చేసి అక్కడి నుంచి పంపించేశారు. అనంతరం తనపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెను ఫొటోలో తీసి, తమపై ఫిర్యాదు చేస్తే వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతామని బెదిరించారు.

దీనిపై బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సిసి కెమెరా దృశ్యాల ఆధారంగా ఓ యువకుడిని అరెస్టు చేశారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన రాష్ట్రంలో రాజకీయ దుమారానికి దారితీసింది. ఈ ఘటనలో నిందితుడికి డిఎంకెతో సంబంధాలున్నాయని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.

# రేపురాత్రి పిఎస్‌ఎల్‌వి- సి60 ప్రయోగం

## నేడు షార్‌కు రానున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్



శ్రీహరికోట మొదటి ప్రయోగ వేదికపై నింగికి ఎగిరేందుకు సిద్ధంగా పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 28 ప్రభాతవార్త:** అంతరిక్షంలో ఉపగ్రహాలు వేరువేరు చోట్ల ప్రవేశించినా అవి ఒకదానికొకటి అనుసంధానం అయ్యే సరికొత్త ప్రయోగానికి ఇస్రో సిద్ధమయింది. ఈ స్పేడెక్స్ ఉపగ్రహాల ప్రయోగం మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి సోమవారం రాత్రి 9.58 గంటలకు జరగనుంది. ఈ ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదికపై పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్ సిద్ధంగా ఉంది. ఇందుకు సంబంధించి షార్‌లో ఆదివారం రాత్రి 8.58 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. 25 గంటల వ్యవధిలో కౌంట్‌డౌన్ ప్రక్రియను పూర్తి చేసి ఈ కీలక రాకెట్‌ను నింగిలోకి పంపించడానికి శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే లాంచ్ రిహార్సల్స్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం శనివారం మిషన్ రెడీనెస్ రివ్యూ, లాంచ్ ఆథరైజేషన్ బోర్డు సమావేశాలు నిర్వహించారు.

ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ఆదివారం షార్‌ను చేరుకొని రాకెట్ ప్రయోగ సన్నాహాలను నిర్వహిస్తారు. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 62వ ప్రయోగం కాగా, కోర్ అలాన్ తరహాలో నిర్మించిన 18వ రాకెట్ ఇది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగిస్తున్న 99వ రాకెట్ పిఎస్‌ఎల్‌వి-సి60. స్పేడెక్స్ ఉపగ్రహాలను ఒక ప్రయోగాత్మకంగా జరుపుతుండగా, రాకెట్లోని నాలుగవ దశలో మరో 24 ఉపకరణాలు, సూక్ష్మ ఉపగ్రహాలను పంపుతున్నారు. భూమికి 350 కిలోమీటర్ల సర్క్యులర్ ఆర్బిట్‌లో నాలుగో దశ ప్రవేశించి పరిశోధనలు మొదలుపెడుతుంది. స్పేడెక్స్-ఎ, స్పేడెక్స్-బి పేరుతో ఒక్కొక్కటి 220 కిలోల బరువు ఉన్న రెండు ఉపగ్రహాలు ఈ ప్రయోగంలో కీలకంగా ఉంటున్నాయి. డాకింగ్ విధానం, పరిశోధన, అంతరిక్షంలోనే ఉపగ్రహాల అనుసంధానం ఇందులో ప్రధాన లక్ష్యంగా ఉన్నాయి. ఇందుకు సంబంధించి ఇస్రో అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలు దూరం నుంచి ఏ విధంగా దగ్గరకు చేరుతాయో అనే దానిపై ఇప్పటికే ఒక వివరణ చేసింది. అంతరిక్షంలో అనుసంధానం జరిగే తీరును శాస్త్రవేత్తలు నిర్దేశించారు.

స్పేడెక్స్‌లో లేజర్ రేంజ్ ఫైండర్ (ఎల్‌ఆర్‌ఎఫ్), రెండె జౌస్ సెన్సార్ వంటి డాకింగ్ పరికరాలు ఉన్నాయి. వీటి దూరాన్ని ఖచ్చితమైన కొలత కోసం డాకింగ్ సెన్సార్లు శాస్త్రవేత్తలకు సమాచారం అందిస్తాయి. ఇందుకోసం మెకానిజం, ఎంట్రీ సెన్సార్ మరియు రియల్‌టైం ఇమేజింగ్ కోసం వీడియో మానిటర్ డాకింగ్ కార్యక్రమాలు ఇందులో అమర్చబడి ఉన్నాయి. మెకానిజమ్స్ ఆన్ బోర్డు కంప్యూటర్ అనేది కమాండ్ ప్రాసెస్‌ను డేటాను నిర్వహించే ఒక అధునాతన సిస్టంగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇటువంటి కీలకమైన, అత్యాధునికమైన పరికరాలతో ఈ రెండు ఉపగ్రహాలను ఇస్రో శాస్త్రవేత్తలు స్వయంగా రూపొందించి ప్రయోగిస్తున్నారు. ఇది భవిష్యత్ ప్రయోజనాలకు ఉపయోగపడతాయని కూడా నమ్ముతున్నారు.

**నాలుగవ దశలో 24 ఉపకరణాలు**

పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్‌లోని నాలుగవ దశలో ప్రవేశపెట్టిన ఉపకరణాలు వివరాలను కూడా ఇస్రో శనివారం ప్రకటించింది. పోయం ఫోర్‌గా ఈదశను ఇస్రో పేర్కొంటోంది. రాకెట్ ప్రయోగం ముగిసిన తర్వాత అందులో ప్రవేశపెట్టిన ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో చేర్చిన అనంతరం కూడా కొంత దూరం ఈ నాలుగవ దశ నడిచి అక్కడే ఉండి తనలో అనుసంధానం చేసిన సూక్ష్మ ఉపగ్రహాలతో పరిశోధన చేయడం ఇస్రో ఇంతకుముందే ప్రారంభించి ఉంది. అయితే ఈ సారి ఏకంగా అటువంటివి 24 ప్రవేశపెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. వీటిలో 14 ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించినవే. అతి తక్కువ బరువు కలిగిన డెగ్రిస్ క్యాప్చర్ రోబోటిక్ ఆర్మ్‌తో పాటు మల్టీ సెన్సార్ ఇంటీరియల్ రెఫరెన్స్ సిస్టం, ఈటా ఫైలెట్-2 వంటివి ఇందులో ఉన్నాయి. ఇతరఏజన్సీలు ఇన్‌స్టిట్యూషన్ల నుంచి రూపొందించిన వాటిలో జలాక్స్ ఐస్పేస్, ఆర్‌వి శాట్, వరుణ, స్వేఛ్ శాట్‌వంటి పది ఉపగ్రహాలను ఇందులో అమర్చి ఉన్నారు.

## నిరాహారదీక్ష చేస్తున్న రైతునేతకు సహాయం అందనివ్వరా?

### రైతు సంఘాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా అడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియజేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వంప్రధాని కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని అయితే వాటిని అమలు చేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు వెల్లడించింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.

## ఆ నలుగురి చేతిలో బందీగా బిహార్ సిఎం

### మాజీ డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్ ఆరోపణ



**పాట్నా, డిసెంబరు 28:** బీహార్ మాజీ డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్.. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ కార్యక్రమంలో భాగంగా బీహార్ సిఎం నితీశ్‌కుమార్ మరోసారి కూటమి మారతారా? అనే ఊహాగానాలపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ఈ ఊహాగానాలకు ఎటువంటి ఆధారాల్లేవని అన్నారు. ఆయన ఎప్పుడు ఎక్కడ ఉంటారో ఎవరికీ తెలియదని పేర్కొన్నారు. అయితే నితీశ్ ముఖ్యమంత్రిగా సమర్థవంతంగా రాష్ట్రాన్ని నడపలేకపోతున్నారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన విషయాల్లో ఆయన సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం లేదని, ముఖ్యంగా నలుగురునేతల చేతిలో ఆయన బందీగా మారారని ఆరోపించారు. అందులో ఇద్దరు ఢిల్లీలో ఉండగా.. మరో ఇద్దరు ఆయన పక్కనే ఉన్నారని అన్నారు. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యల నేపథ్యంలో బిజెపితో దోస్తీపై పునరాలోచించుకోవాలని నితీశ్‌కు కేజ్రీవాల్ లేఖ రాయగా.. స్పందన మాత్రం జెడియుకి చెందిన సంజయ్ ఝా నుంచి వచ్చిందని పేర్కొన్నారు. సిఎంకు రాసిన లేఖకు బదులివ్వడానికి ఆయన ఎవరని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్నా నితీశ్ ఎందుకు మౌనం వహిస్తున్నారో తెలియడంలేదని అన్నారు. దీన్ని బట్టి రాష్ట్రం ఎవరి చేతుల్లో ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. నితీశ్ పాలనలో బీహార్ ప్రజలు ఇంకా ఎన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందో అని తాను ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకుని బిజెపి మాపై కుట్రపన్నుతోంది

### ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఆమ్ ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కాంగ్రెస్, బిజెపిలపై విరుచుకుపడ్డారు. ఢిల్లీలో ఆప్ సర్కార్ ప్రజలకు అందచేస్తున్న సంక్షేమ పథకాలపై ఎల్‌జి సెక్రటేరియట్ తాజాగా విచారణకు ఆదేశించింది. ఈ వ్యవహారంపై స్పందించిన మాజీ సిఎం కేజ్రీవాల్ ఇవన్నీ తమను అడ్డుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలని ఆరోపించారు. తమ ప్రభుత్వాన్ని నేరుగా ఎదుర్కొనే ధైర్యంలేక బిజెపి కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకుంటుందని విమర్శించారు. ఢిల్లీ ప్రజలకు తాము అందిస్తున్న సంక్షేమ పథకాలను దెబ్బతీసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందితే మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు ప్రతి నెలా రూ.2,100 ఆర్థిక సాయం, సీనియర్ సిటిజన్లకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని ప్రకటించినట్లు గుర్తుచేశారు. ఈ రెండు పథకాలు తమకు ఎంతగానో ఉపయోగపడతాయని భావించి ఇప్పటికే లక్షల మంది తమపేర్లు నమోదు చేసుకుంటుండటంతో బిజెపి భయపడుతోందని అన్నారు.

ఈ పథకాలకు నమోదు ప్రక్రియకు అంతరాయం కలిగించడానికి గూండాలను సైతం పంపారని ఆరోపించారు. ఆ పార్టీకి మహిళలు, వృద్ధుల సంక్షేమం అక్కరలేదని అన్నారు. అందువల్లే ఇవి ఆప్ ఇచ్చిన ఎన్నికల హామీలను ఎన్నికల తాయిలాలని తప్పుడు ప్రచారం చేస్తుందని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆప్ సంక్షేమ పథకాల విషయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడిందని కాంగ్రెస్ నేత, ఢిల్లీ అసెంబ్లీ అభ్యర్థి సందీప్ దీక్షిత ఎల్‌జికి ఫిర్యాదు చేశారు. దీంతో ఈ విషయంపై దర్యాప్తు చేయాల్సిందిగా ఎల్‌జి సెక్రటేరియట్ ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసింది.

అర్హులైన మహిళా ఓటర్లకు రూ.2,100 అందచేస్తామని ఆప్ ప్రకటించింది. ఢిల్లీలోని కాంగ్రెస్ అభ్యర్థుల నివాసాల్లో పంజాబ్‌కు చెందిన ఇంటెలి జెన్స్ అధికారులు పనిచేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నిలకు ముందు పంజాబ్ నుంచి ఢిల్లీకి నగదు బదిలీ అయింది.

## కజకిస్థాన్ విమానం ఘటన పట్ల విచారం వ్యక్తం చేసిన రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో, డిసెంబరు 28:** అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం కూలిపోవడంతో 38 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజాగా స్పందించారు. ఈ ప్రమాదం జరగడపై విచారం వ్యక్తం చేసిన ఆయన అజర్‌బైజాన్ దేశాధినేతను క్షమాపణలు కోరారు. విమానం అజర్‌బైజాన్‌లోని బాకు నగరం నుంచి రష్యాలోని చెచెన్ ప్రాంతానికి చెందిన గ్రోజ్నికి ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకొంది. కజకిస్తాన్‌లో ల్యాండింగ్ సమయంలో విమానం కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 38 మంది మృతి చెందగా 29 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన రోజున ఉక్రెయిన్ డ్రోన్ దాడులను ఎదుర్కొనేందుకు గ్రోజ్నిసమీపంలో రష్యా గగనతల రక్షణ వ్యవస్థ క్షిపణులను ప్రయోగిస్తోందని క్రెమ్లిన్ పేర్కొంది. ఆ క్షిపణుల్లో ఒకటి విమానాన్ని తాకినట్లు సరిగ్గా స్పష్టం చేయలేదు. అంతకుముందు రష్యా క్షిపణి తాకడం కారణంగా విమానం కూలిదంటూ ఉక్రెయిన్‌తో పాటు అజర్‌బైజాన్‌కూడా ఆరోపించింది. ఈ క్రమంలోనే స్పందించిన అధ్యక్షుడు పుతిన్ అజర్‌బైజాన్ దేశాధినేత ఇల్హామ్ అలీయేవ్‌ను క్షమాపణలు కోరారు. ఉక్రెయిన్, అజర్‌బైజాన్ ఆరోపణల వేళ రష్యా ప్రకటనతో పాటు పుతిన్ స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# హెటిరో సేవలకు వెలకట్టలేం..

## ఉప విద్యాశాఖ అధికారి "అప్పారావు".. అట్టహాసంగా స్టడీ మెటీరియల్, మెరిట్ బహుమతులు పంపిణీ..



నక్కపల్లి, డిసెంబర్, 28, ప్రభాతవార్త

విద్యాభివృద్ధిలో హెటిరో సంస్థ ఆ సంస్థ అధినేత డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి చేస్తున్న సేవలకు వెలకట్టలేమని, సంస్థ కీలకపాత్ర పోషిస్తుందని, ఆ మాట చెప్పడంలో సంతోషంగా ఉందని ఉప విద్యాశాఖ అధికారి పి. అప్పారావు అన్నారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థుల కు హెటిరో స్టడీ మెటీరియల్ అందజేసే కార్యక్రమంలో భాగంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నక్కపల్లి మండలంలోని కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా హెట్టిరో సేవలు విస్తరించడం ఆనందంగా ఉందన్నారు చైర్మన్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి పేద విద్యార్థులు ఉన్నత చదువులు కోసం ఆయన వేస్తున్న ఈ పునాది భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆ కృషి పట్టుదలతో చదివినప్పుడు ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రతిఫలం ఉంటుందని ఆయన అన్నారు. ఈ మేరకు సి ఎస్ ఆర్ ప్రత్యేక ప్రతినిధి సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలనే ఉద్దేశంతో చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి ప్రత్యేకమైన దృష్టితో విద్య వైద్య రంగాలపై కోట్లాది రూపాయల ఖర్చు పెడుతున్నారని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత చదువులు చదివి చదువుకు పేదరికం అడ్డురాదు అనే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. సేఫ్టీ జి ఎం. కుల్లయ్య రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆ తర్వాతే చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. విద్య వైద్య త్రాగునీటి రంగాలకు సంస్థ ఏనాడూ వెనుకడుగు వేయదని చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి అది జరుగుతుంది తప్ప అందులో ఎటువంటి సందేహం ఉండదని అన్నారు. రానున్న కాలంలో అవసరమైన మేరకు అనేకమైన సి ఎస్ ఆర్ కార్యక్రమాలను చేపట్టనున్నామని చెప్పారు. చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి అందించిన ఈ 10వ తరగతి స్టడీ మెటీరియల్ గతంలో ఎంతో మంది కి ఉపయోగపడిందని, భవిష్యత్తులో కూడా ఉపయోగపడాలని ఆకాంక్షించారు. నక్కపల్లి 50 పడకల ఆస్పత్రి అభివృద్ధికి కోటి రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని చెప్పారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు సుమారు 5 లక్షల రూపాయలు విలువచేసే పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఫైనాన్స్ డైరెక్టర్ సుబ్బారెడ్డి, జిఎంలు రాజారెడ్డి, ఎం. సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఉప విద్యాశాఖ అధికారి పి అప్పారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండలంలోని 1200 మంది విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ పుస్తకాలను అందజేశారు. ఈ మేరకు విద్యార్థులు వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు హెటిరో సేవలు అభినందనీయం అంటూ కొనియాడారు.విద్యార్థులకు అండ హెటిరో ఉందంటూ సంస్థ ప్రతినిధులు చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ఆదేశాల మేరకు గత ఏడాది పదోతరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు హెటిరో మొదటి బహుమతి 10,000 రెండో బహుమతి 7500 మూడో బహుమతి 5000 చొప్పున చెక్కులను ఉప విద్యాశాఖ అధికారి పి. అప్పారావు చేతుల మీదుగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులు సమక్షంలో 40 మంది విద్యార్థులకు 10 లక్షలు పంపిణీ చేశారు.పదవతరగతి పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలోఅన్ని పాఠశాలల్లో పదవతరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించడమేకాకుండా విద్యార్థుల ను మెరికల్లా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో హెటిరో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆర్థిక సహకారంతో జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు చే తయారుచేసిన మెటీరియల్ ను స్థానిక మండలంలో అన్ని ఉన్నతపాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్నామని సుబ్బారెడ్డి, రాజారెడ్డి, ఎం. సత్యనారాయణ రెడ్డి లు అన్నారు. కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారులు కె.నరేష్, వేమగిరి నూకరాజు లు మాట్లాడుతూ ఎం ఆర్ సి భవనం శిధిలావస్థలో ఉందని భవన నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాణీలలిత, డి.సత్యారావు, నారాయణ రావు,త్రినాధరావు, అప్పలరాజు ,సి. హెచ్.సత్యనారాయణ ,గురుకుల పాఠశాల ప్రిన్స్ పాల్ సువర్ణకుమారి, కె.జీ.బీ వీ ఎస్.వో. సలీమా, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, డివి సన్యాసిరావు టి.వి.రమణ, సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక నేర సమీక్ష నిర్వహించిన పోలీస్ కమిషనర్



విశాఖపట్నం, డిసెంబర్, 28, ప్రభాతవార్త

నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి 2024 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నేర సమీక్ష శనివారం నిర్వహించారు స్థానిక పుడా చిల్డ్రన్ ఎరీనాలో జరిగిన ఈ సమస్య కార్యక్రమంలో డెవిసన్స్,జ్యుడిషల్, జి.వి.ఎం.సి, వి.ఎం.ఆర్.డి.ఏ, నేవీ,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. నగర పోలీసు అధికారులు మరింత సమర్థవంతంగా పోలీసింగ్ చేయడానికి వివిధ శాఖలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారాన్ని పోలీస్ శాఖకు అందిస్తామని అధికారులు చెప్పారు. ఈ సమావేశంలో ఈ సంవత్సరంలో నగరంలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్ లపై ఆయా అధికారులతో పోలీస్ కమిషనర్ విశ్లేషించారు. ప్రతి పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడుతూ ఈ సంవత్సరంలో ఆయా స్టేషన్ పరిధిలో చేసిన ఉత్తమ పోలీసింగ్ వివరాలను సిపి అధికారులకు వివరించారు. రాబోవు సంవత్సరం చేయాల్సిన, తీసుకోవలసిన చర్యలను వివరించారు. జిల్లాలోని అన్ని శాఖలను సమన్వయపరిచి వార్షిక నేర సమీక్షను నిర్వహించిన నగర పోలీస్ కమిషనర్ కి అధికారులు అభినందనలు తెలియజేశారు.

# ప్రారంభమైన నేవీ రిహార్సల్స్





విశాఖపట్నం, డిసెంబర్, 28, ప్రభాతవార్త

భారత నావికాదళం ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ లో రిహార్సల్స్ శనివారం నిర్వహించారు. ఇందులో హాక్ యుద్ధ విమానాలు, చేతక్ హెలికాప్టర్లతో విన్యాసాలు చేశారు, ఆకాశంలో కంటికి కనబడని ప్రాంతం నుండి విమానంలో నుండి పారాషూట్ ద్వారా సముద్ర తీరంలోనికి దిగే రిహార్సల్స్ కూడా నిర్వహించారు. వాస్తవానికి ప్రతి ఏడాది డిసెంబర్ 4న నిర్వహించే ఈ కార్యక్రమం ఈ ఏడాది ఒడిస్సాలో చేశారు. దీంతో జనవరి 4వ తేదీ ప్రతి ఏడాది మాదిరిగానే ఆర్కే బీచ్ లో నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా హాజరుకానున్నారు. వీటికోసం నేవీ అధికారులు రాష్ట్రప్రభుత్వ అధికారులు సంయుక్తంగా కార్యక్రమం విజయవంతం చేయ్యడంకోసం ఏర్పాటు చేస్తున్నారు.

## విద్యుత్ చార్జీల పెరుగుదలకు జగనే కారణం

పుందంలో జగన్మోహన్ రెడ్డి రూ.1,750 కోట్ల లంచాలు తీసుకున్నారని అమెరికా కోర్టులో కేసు నమోదయిందని గంటా అన్నారు. విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న కృష్ణపట్నం, వి.టి.పి.ఎస్.లను సకాలంలో ప్రారంభించని కారణంగా కృత్రిమ విద్యుత్ కొరతను సృష్టించి, అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాకు రూ.2,700 కోట్ల నష్టాన్ని తెచ్చింది. అయిదేళ్లలో ఒక్క కొత్త విద్యుత్ ప్రాజెక్టు రాలేని జగన్మోహన్ రెడ్డికి విద్యుత్ రంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని గంటా శ్రీనివాసరావు విమర్శించారు.

# మెల్బోర్న్ టెస్ట్ లో నితీష్ కుమార్ రెడ్డి తొలి సెంచరీ

## టీమిండియా తో పాటు పలువురు ప్రశంసలు



విశాఖపట్నం, డిసెంబర్, 28, ప్రభాతవార్త

విశాఖ కుర్రోడు నితీష్ కుమార్ రెడ్డి అందరి దృష్టిని మరోసారి ఆకర్షించాడు. వన్డేల్లో తన ప్రతిభ చాటుకున్న నితీష్ ఇప్పుడు టెస్ట్ మ్యాచ్లో కూడా రాణించగలనని చాటుకున్నాడు. మెల్బోర్న్ లో భారత్ ఆస్ట్రేలియా జరుగుతున్న టెస్ట్ సిరీస్లో నితీష్ కుమార్ రెడ్డి సెంచరీ చేయడమే కాకుండా, భారత్ జట్టును ఫాలో ఆన్ గడ్డం నుంచి బయట పడేసాడు. అంతేకాదు సుమారు 16 సంవత్సరాల కిందట సచిన్ టెండూల్కర్ హర్భజన్ సింగ్ నెలకొల్పిన రికార్డును నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ కలిసి బద్దలు కొట్టారు. దీంతో భారత్ క్రికెట్ జట్టులో నితీష్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ టెస్ట్ మ్యాచ్లో అద్భుత బ్యాటింగ్ చేసి 83 ఓవర్లు హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వాషింగ్టన్ సుందర్, బూమ్రా వరుసగా పెవిలియన్ దారి పట్టడంతో, ఒత్తిడి అంతా నితీష్ కుమార్ రెడ్డి పైనే పడింది. తట్టుకుంటూ ఈ యువ క్రికెటర్ సెంచరీ చేసి భారతదేశం మొత్తం తన వైపు చూసేలా చేశాడు.నితీష్ కుమార్ రెడ్డి చూపిన ప్రతిభకు పలువురు ప్రశంసల వర్షం కురిపించారు.

**మంత్రి వీరాంజనేయులు ప్రశంసలు**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఆస్ట్రేలియా గడ్డపై అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించిన విశాఖ యువకుడు నితీష్ కుమార్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్ లో నితీష్ 8 వ ప్లేయర్ గా వచ్చి సెంచరీ సాధించడం గొప్ప విషయమని ఆయన అన్నారు.టెస్ట్ మ్యాచ్ లలో ఈ ఘనత సాధించిన భారతీయ క్రికెటర్ లలో మూడో అతి పిన్న వయస్కుడు తెలుగువాడు కావడం గర్వకారణం మంత్రి వీరాంజనేయులు పేర్కొన్నారు. నితీష్ కుమార్ రెడ్డి అద్భుతమైన ఆట తీరుతో యావత్ దేశం గర్విస్తోంది. నితీష్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# గీతం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## హెూమ్ కమింగ్‌లో పేరిట ఘనంగా ఉత్సవాలు

విశాఖపట్నం, డిసెంబర్, 28, ప్రభాతవార్త

"హెూమ్ కమింగ్" పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం తేది: 28%-12-%2024న గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావుప్రారంభించారు. దేశ విదేశాలలో నివాసం ఉంటున్న గీతం పూర్వ విద్యార్థులు ఈ ఉత్సవాలకు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా గీతం ప్రగతిని, భవిష్య ప్రణాళికలను వివరించారు. పూర్వ విద్యార్థులు గీతం ప్రగతిలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం స్టూడెంట్ లైఫ్ డీన్ బాలాకుమార్, వివిధ కళాశాలల డీన్‌లు పాల్గొన్నారు. ఈ ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ప్రముఖ సంస్థలలో ప్రతిభను చాటుతూ కీలక స్థానాలకు ఎదిగిన పలువురు గీతం పూర్వ విద్యార్థులను అవార్డులతో సన్మానించారు. పారిశ్రామిక వేత్తగా ఎదిగిన గీతం పూర్వవిద్యార్థి గీతం కు విశిష్ఠ సేవలు అందించిన ఓ.నరేష్ కుమార్, పలాస శాసన సభ సభ్యురాలు జి.శిరీష, ప్రముఖ ఎడోబ్ కంపెనీలో బిజినెస్ ఆపరేషన్స్ లో డైరక్టర్‌గా వ్యవహరిస్తున్న జి.గిరీష్, డిజైన్ కన్సల్టెంట్ గా రాణిస్తున్న ఎమ్.అమిత్‌లకు విశిష్ట పురస్కారాలను అందజేశారు. ఈ సమ్మేళనంలో భాగంగా విద్యార్థుల సాంకేతిక ఉత్పత్తుల ప్రదర్శన, క్రీడా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. గీతం పూర్వ విద్యార్థుల రాకతో ఇంజనీరింగ్, ఫార్మశీ, సైన్స్, మేనేజ్‌మెంట్, దంత వైద్య విభాగాలలో అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో సహ హాజరు కావడంతో గీతం ప్రాంగణంలో వినోదాన్ని పంచే స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. గత మూడు సంవత్సరాలుగా విశాఖ, హైదరాబాద్ ప్రాంగణాలలో క్రమం తప్పకుండా హెూమ్‌కమింగ్ పేరిట కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని గీతం పూర్వవిద్యార్థుల సంఘం డిప్యూటీ డైరక్టర్ పి.నవీన్ తెలిపారు.

# యువతకు ఉపాధి కల్పన ప్రభుత్వ ధ్యేయం

పాయకరావుపేట (అనకాపల్లి), డిసెంబర్, 28, ప్రభాతవార్త

యువతకు ఉద్యోగఅవకాశాలు కల్పిండమే ప్రభుత్వ ధ్యేయమని హెూం మరియు విపత్తులు నిర్వహణశాఖమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శనివారం శ్రీ ప్రకాష్ విద్యా ప్రాంగణంలో గల స్పేసెస్ డిగ్రీ కళాశాల నందు జిల్లా నైపుణ్యాభివద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హెూం మరియు విపత్తుల నిర్వహణశాఖమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ నేటి యువత-రేపటి దేశ భవిష్యత్ అని, నేడు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, తల్లిదండ్రులు కూలిపనులు చేస్తున్నాపిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారన్నారు. యువత నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు, గత ఎన్నికల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చిన మాట ప్రకారం మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో కంపెనీలు వస్తే,తమ పిల్లలకు మంచి భవిష్యత్ ఉంటుందని రైతులు విలువైన భూములు ఇచ్చారని, వారికి ఉద్యోగ కల్పనలో ప్రాధ్యాన్యత ఇవ్వాలని తెలిపారు. యువత చదువులలో సాంకేతికంగా ప్రావీణ్యత పొందాలని, పరిశ్రమలలో ఉద్యోగాలకు కావలసిన శిక్షణ పొందాలని తెలిపారు. ఈ జాబ్ మేళా నందు ప్రతీ ఒక్కరికి ఉద్యోగం వస్తుందని భావిస్తున్నాని, ఒకవేళ ఉద్యోగం రాకపోయిన నిరుత్సాహం పడవద్దని, భవిష్యత్ లో ఇలాంటి జాబ్ మేళా లు అనేకం నిర్వహిస్తామని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకు మేళాకు 53 జాతీయ, బహుళ జాతీయ కంపెనీలు హాజరయ్యాయని 2286 ఖాళీలు ఉన్నాయని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న జాబ్ మేళా అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకూ చదివిన విషయాలను 10 నిముషాలు పాటు ఇంటర్వ్యూ నందు సరైన రీతిలో ప్రదర్శించాలని ఆమె హాజరైన అభ్యర్థులకు సూచించారు. జిల్లాలో ఫార్మా కంపెనీలు ఎక్కువగా ఉన్నాయని అందులో అనేక ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, అందుకు అవసరమైన నైపుణ్యాలు సాధించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. యువతకు జిల్లాలో గల కంపెనీలలో గల ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్య శిక్షణను అందించాలని అధికారులకు సూచించారు. జి ల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డా ఎన్. గోవిందరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ నియోజకవర్గం లో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈ రోజు పాయకవుపేట నియోజకవర్గంలో ఒక మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళా కు 2750 అభ్యర్థులు హాజరుకాగా, వీరిలో 826 మందిని ఎంపిక చేశారని . వీరిలో 300 మందికి అప్పటికప్పుడే ఉద్యోగ నియామక పత్రాలను అందజేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ సచీదేవి, జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎ .కల్యాణి, శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు, వివిధ కంపెనీ ల హెచ్ ఆర్ లు, ఎపిఎస్ఎస్డిసి మరియు సీడాప్ సిబ్బంది, శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సృజన 2కె24 ముగింపు వేడుక





విశాఖపట్నం, డిసెంబర్, 28, ప్రభాతవార్త

సృజనాత్మిక సాంకేతిక ప్రదర్శన (సృజన 2కె 24 ) రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. శనివారం అవంతి పాలిటెక్నిక్ కళాశాల, అవంతి ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అతిథులుగా మనస్తత్వవేత్త, మోటివేషన్ స్పీకర్ (ఆల్ ఇండియా రేడియో) బిజీయా లక్ష్మీ, ప్రొఫెసర్ మురళీకృష్ణ, అవంతి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజీయా లక్ష్మి మాట్లాడుతూ విద్యాసంస్థల ర్యాంకులు సంపాదించే విధంగా కాకుండా ఇటువంటి వినూత్న నమూనాలు ప్రదర్శిని ఏర్పాటు చేస్తే విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు ప్రేరేపించే విధంగా చేయాలని కోరారు. అదేవిధంగా విద్యార్థుల్లో సోషల్ మీడియాకు బానిసలు కాకుండా ఉండాలని సూచించారు. ప్రొఫెసర్ మురళీకృష్ణ మాట్లాడుతూ విజయాలు సాధించడానికి నైపుణ్యం సృజనాత్మికత ఎంతో అవసరమని సతశాతం మార్కులు సంపాదించడం వల్ల వినూత్నంగా ఆలోచించే ప్రేరణ పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ వినూత్న ఆలోచనలు ఆచరణలో పెట్టడానికి ఎం ఎస్ ఎం ఈ వంటి ప్రభుత్వ సంస్థల ప్రణాళిక సాంకేతిక నగదు సాయం చేసి మనలో సృజనాత్మక తను ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. అవంతి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ సాంకేతిక విద్య వల్లే అభివృద్ధి సాధ్యమని సాంకేతిక విద్యను ప్రోత్సహించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి అభినందనలు తెలియజేస్తూ బహుమతులు రానివారి నిరుత్సాహ పడవద్దని పోటీలో పాల్గొనడమే విజయానికి తొలిమెట్టని ఆయన తెలియజేశారు.

# రోడ్డు ప్రమాద బాధితునకు ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసిన ఎంపీ భరత్, ఎమ్మెల్యే వెలగపూడి



ఆరిలోవ, డిసెంబర్, 28 ప్రభాతవార్త

స్థానిక 11వ వార్డు ఆరిలోవ అన్నా నగర్ లో నివాసం ఉంటున్న రాచకొండ దేవరాజు యువకునికి ఐదేళ్ల క్రితం హనుమంతువాక లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తన కాలు పోవడంతో బాధితుడు అభ్యర్థన మేరకు కృత్రిమ కాలు ఏర్పాటుకై స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు చొరవ తీసుకొని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి తొమ్మిది లక్షలు నిధులు మంజూరి చేశారు. దీంతో శనివారం ఎంపీ భరత్, స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కలిసి బాధితుని నివాసంకి వెళ్లి తొమ్మిది లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుతరావు, ఒమ్మి సన్యాసిరావు, ముగడ రాజారావు, మూది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఒకటో తేదీ నుంచి నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం



విశాఖపట్నం, డిసెంబర్, 28, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలో జనవరి 1వ తేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించడమైనదని నగర మేయరు గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి సంపత్ కుమార్ తో కలసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై ప్రత్యామ్నాయాలు, ఇన్స్ పెక్షన్ సిద్ధాంతాలుపై స్కిల్ అప్ గ్రేడేషన్ ట్రైనింగ్ ప్రొగ్రామ్ కార్యక్రమాన్ని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్, జోనల్ కమిషనర్లు, ఏ ఎం ఓ హెచ్ లు, శానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, స్ట్రీట్ వెండర్స్, వర్తక, వ్యాపారస్తులుతో అలాగే అన్ని జోన్ల కార్యదర్శులతో జూమ్ యాప్ ద్వారా ప్లాస్టిక్ నిషేధముపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ యావత్ ప్రపంచాన్ని శాసిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని విశాఖ నగరం నుండి తరిమికొట్టాలని, ప్లాస్టిక్ పై గత ఐదు సంవత్సరాల నుండి ప్రజలకు అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు . సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బదులు ప్రత్యామ్నాయ వస్తువులు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించాలన్నారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జనవరి ఒకటవ తేదీ నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం 120 మైక్రాన్ల లోపువున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధిస్తున్నామని దీనిని అతిక్రమించి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడిన దుకాణాల నుండి అపరాధ రుసుముతో పాటు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ప్రజలకు 45 రోజుల పాటు అవగాహన కార్యక్రమం చేపట్టమన్నారు. ప్రతి వ్యాపారస్తునికి డిసెంబర్ 30వ తేదీలోగా నోటీసులు జివిఎంసి అధికారులు అందిస్తారన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడుతున్న చిన్నచిన్న వ్యాపారస్తులకు మొదటిసారి 2500, రెండోసారి 5000 తోపాటు వారి ట్రేడ్ లైసెన్సును రద్దు చేస్తామని ,అలాగే జీఎస్టీ పరిధిలో ఉన్న పెద్ద వ్యాపారస్తులు మొదటిసారి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయించినా, సరఫరా చేసినా, వినియోగించినా, తయారు చేసినా వారికి మొదటిసారి పట్టుబడితే 20 వేల రూపాయలు, రెండవసారి 40 వేల రూపాయలు అపరాధ రుసుముతో పాటు వారి అన్ని వ్యాపార లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కలెక్టర్ ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జోనల్ స్థాయిలో జోనల్ అధికారులతో పాటు శానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు అందరూ జనవరి ఒకటి నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఏ వ్యాపారస్తులు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై జరుగు నష్టాలను, సంభవిస్తున్న వ్యాధులను కేజీహెచ్ చర్మ వ్యాధి వైద్యులు ప్రొపెసర్ రాజు, అంకాలజీ ప్రొపెసర్ కుమారి వివరించారు.

# నితీశ్ కుమార్ రెడ్డికి జిల్లా కలెక్టర్ అభినందనలు

## -ఉత్తమ ఆటతీరు ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చాడని ప్రశంస

విశాఖపట్నం, డిసెంబర్, 28, ప్రభాతవార్త

మెల్బోర్న్ వేదికగా జరిగిన టెస్ట్ మ్యాచ్ లో ఉత్తమ ఆట తీరు కనబరిచి తన సత్తాను చాటిన యువ క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అభినందనలు తెలిపారు. తనదైన శైలితో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని పేర్కొన్నారు. అంతర్జాతీయ క్రికెట్ లో రాణిస్తున్న నితీశ్ సెంచరీ ఏపీకి, విశాఖపట్నం జిల్లాకు గర్వకారణమని కితాబిచ్చారు. ఇదే ఒరవడి కొనసాగించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు నమోదు చేయాలని, ఉత్తమ శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తొలి మ్యాచ్ లోనే సెంచరీ చేసి అద్భుతమైన ఆట ఆడాడని కొనియాడారు. తన ఆటతో జిల్లాకు, జిల్లా ప్రజలకు మంచి పేరు తీసుకొచ్చిన నితీశ్ కుమార్ రెడ్డికి జిల్లా యంత్రాంగం, ప్రజల తరఫున అభినందనలు తెలుపుతున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# నైట్ ' ఫుడ్ కోర్ట్' పై 'కూటమి' కన్నెర్ర!

విశాఖపట్నం, డిసెంబర్, 28, ప్రభాతవార్త

నగరంలోని సెంట్రల్ పార్కు వద్ద ఉన్న నైట్ ఫుడ్ కోర్టు తొలగించాలని కౌన్సిల్ తీర్మానించి చాలా కాలమైనప్పటికీ, దానిపై అధికారులు చర్యలు తీసుకోపోవటం పట్ల కూటమి కార్పొరేటర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జీవీఎంసీలో తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ పల్లా శీను నేతృత్వంలో శనివారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ రెండేళ్లు క్రితం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆధ్వర్యంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో నైట్ ఫుడ్ సెంటర్ లను తొలగించి. అర్హులైన వ్యాపారులకు ఆయా స్థలాన్ని కేటాయించాలని ఆదేశించినప్పటికీ ఆదేశాలు నేటికి అమలు కాలేదని ఆరోపించారు. దీంతో ప్రతి నెలా జీవిఎంసీకి రావాల్సిన లక్షలాది రూపాయాల కోల్పోతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని కూటమి కార్పొరేటర్లు ప్రశ్నించారు. ఫుడ్ కోర్ట్ లో బినామీలు వ్యాపారులు చేసుకుంటున్నారని తక్షణమే వారిని తొలగించి అర్హులైన వారికి పారదర్శకంగా దుకాణాల కేటాయించాలని కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. జీవీఎంసీ అధికారులు కేవలం 32 మందికి మాత్రమే అధికారికంగా అనుమతులిచ్చారని, అయితే నేడు ఆయా ప్రాంతంలో 175 మంది అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా నైటఫ్ఫుడ్ బజార్లో దుకాణాలు ఏర్పాటు చేసినందుకు ఒక్కో వ్యాపారి దగ్గర మూడు నుంచి ఐదు లక్షలు తీసుకుంటున్నారని, నెలవారి అద్దెల రూపంలో 20వేల నుంచి 30వేలు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. వాస్తవానికి ఆ మొత్తం జీవీఎంసీ రెవెన్యూ విభాగానికి రావాల్సి ఉన్నా, అధికారులు పట్టించుకోకపోవడం పట్ల వీరు అసహనం వ్యక్తం చేశారు. కౌన్సిల్లో ఫుట్ కోర్టు తొలగించడానికి మేయర్ ఆదేశించడంతో పాటు, డిప్యూటీ మేయర్ సతీష్, ఇతర ఫ్లోర్ లీడర్ల ఆధ్వర్యంలో కమిటీ వేసి నివేదిక అందించినప్పటికీ నేటికి వాటిని తొలగించకపోవడం దురదృష్టకరమని అన్నారు. తక్షణమే మేయర్ 15 రోజుల్లో అన్ని పార్టీల కార్పొరేటర్లతో కమిటీ వేసి, ఆయా కమిటీ నివేదిక ఆధారంగా అక్రమ దుకాణాలను తొలగించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కాగా కూటమి కార్పోరేటర్లంతా జీవిఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ ని శనివారం మధ్యాహ్న%శీ% కలసి నైట్ ఫుడ్ కోర్టు తొలగించే విషయంపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 123 అక్రమ దుకాణాలను తొలగించాలని, ఈ ప్రక్రియ 24గంటల్లో చేపట్టాలని, లేకుంటే కూటమి కార్పొరేటర్లంతా ఆప్రాంతంలో ధర్నా చేపడతామని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు.

# గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు నాశనం

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని ఆయన తెలిపారు. ఆదాని సంస్థలకు అడ్డంగా దోచిపెట్టి ప్రజల నెత్తిన అధిక ధరలు మోపి ఇప్పుడు కోటను ప్రభుత్వమే విద్యుత్ చార్జీలు పెంచిందని మొసలి కన్నీరు కారుస్తూ ధర్నాలు చేయడం సిగ్గుచేటు అని ఆయన తెలిపారు. ప్రజలు అంత గమనిస్తున్నారని వీరిని చూసి నవ్వుతున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి నిర్వాకంతో విద్యుత్ రంగం అప్పుల పాలు అయిందని వీటిపై వైసీపీ నీ ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు. దివాలా తీసిన రాష్ట్రాన్ని అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడి లో పెట్టే పనిలో ఉన్నారని అసెంబ్లీలో అడుగుపెట్టే ధైర్యం లేక ప్రతిపక్ష హెూదా పేరుతో దాగుడుమూతలు ఆడుతున్నారని ఆయన ఆరోపించారు. అమెరికా కోర్టులో సైతం వైసీపీ పెద్ద అక్రమాలు పై మాట్లాడారంటే ఎంత ఆర్థిక అవినీతికి పాల్పడ్డారో అందరికీ తెలుస్తుందన్నారు.

# ధైర్యంగా చదువుకోండి

బోధన విషయాలపై అడిగి తెలుసుకున్నారు బాగా చదవాలని ఉత్తమ మార్కులు సాధించాలని సూచించారు రెసిడెన్షియల్ పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు పట్ల విద్యార్థినిలతో ఆరా తీశారు అన్ని సక్రమంగా అందుతున్నాయని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె ఉపాధ్యాయులతో మాట్లాడి ఒకరోజు ప్రత్యేకంగా వస్తానని అందరినీ బాగా చూసుకోవాలని ప్రిన్సిపల్ సువర్ణకు ఉపాధ్యాయులకు చెప్పారు అనంతరం తరగతి గదిలో విద్యార్థినులతో విద్యా బోధన విషయం పరిశీలించి ఉత్తమంగా చదువుకోవాలని క్రీడల్లో రాణించాలని కోరారు ప్రతి తరగతి గదిని పరిశీలించిన ఆమె ప్రతి ఒక్క విద్యార్థిని సమాజ పరిస్థితులు బట్టి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఆమెతోపాటు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మండల దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, బిజెపి అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, ఎస్. రాయవరం మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, మహిళ నాయకురాలు రమాకుమారి, కొప్పిశెట్టి వీరబాబు తదితరులు ఉన్నారు.



స్థానిక అప్పుఘర్ వద్ద ఉన్న సౌభాగ్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేంచేసి ఉన్న వెంకటేశ్వరునికి ధనుర్మాసం ఉత్సవాలలో భాగంగా నిత్యం విశేషాలంకరణలు చేస్తున్నారు. ఇందులో భాగంగా స్వామిని నెమలి పింఛాలతో శనివారం అలంకరించారు. విశేష సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.




మెల్బోర్న్ టెస్ట్‌లో నితీష్ కుమార్ రెడ్డి తొలి సెంచరీ
టీమిండియాతో పాటు పలువురు ప్రశంసలు

వివరాలు 6లో..



## గత ప్రభుత్వ పాలనలో
# వ్యవస్థలు నాశనం
### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు



విశాఖపట్నం, డిసెంబర్, 28, ప్రభాతవార్త

గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో వ్యవస్థలన్నీ నాశనం చేశారని వైసిపి పై ప్రభుత్వ విప్పు , పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు ధ్వజమెత్తారు. పశ్చిమ టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని పూర్తిగా అప్పులపాలు చేసి ధరలు అధికంగా పెంచేసి తిరిగి కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఆయన తెలిపారు. వైసిపి ప్రభుత్వం పాలన గాలికి వదిలేసి కేవలం పరిటాల తోనే కాలం వెళ్లబుచ్చారని విద్యుత్ వనరులపై అప్పులు చేసింది

వివరాలు 6లో..

# ధైర్యంగా చదువుకోండి

### ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పండి: - హోంమంత్రి అనిత..
### విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన హోంమంత్రి అనితు సంతృప్తి...
### గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

నక్కపల్లి, డిసెంబర్, 28, ప్రభాతవార్త

ధైర్యంగా చదువుకోండి ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావచ్చని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత గురుకుల పాఠశాల విద్యార్థినిలకు సూచించారు శనివారం రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత నక్కపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాలకు వచ్చిన ఆమెకు ప్రిన్సిపాల్ సువర్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు స్వాగతం పలికారు పాఠశాలకు వచ్చిన ఆమె





నేరుగా భోజనశాలకు వెళ్లి వండిన వంటలను పరిశీలించారు ఎంతమంది విద్యార్థులు వండుతున్నారు ప్రతిరోజు మెనూ ప్రకారం వండుతున్నారో లేదా అనేది నిర్వాహకులు కొప్పిశెట్టి బుజ్జిని అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థినులతో కలిసి ఆమె భోజనం చేశారు భోజనం చేసిన హెూం మంత్రి అనిత సంతృప్తి వ్యక్తం చేశారు భోజనం చేసిన సమయంలో విద్యార్థినిలతో

వివరాలు 6లో..

## వైసీపీ నిరసనలు
# దొంగే దొంగ అన్నట్టుంది
### టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి



విశాఖపట్నం, డిసెంబర్, 28, ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం హయాంలోనే విద్యుత్ చార్జీలు పెంచారు. ఇప్పుడు మళీ వాళ్ళే నిరసనలు చేయటం దొంగే దొంగ అన్నట్టు ఉందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి అన్నారు శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి నేతలు ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమాలు చేయాలని అన్నారు . రాష్ట్ర ప్రజలు నమ్మి వైసీపీకి అధికారం ఇస్తే ఐదేళ్ళు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది అని అన్నారు. ఇప్పుడే రాష్ట్రం గాడి లో పడుతుంది. పప్పు ,బెల్లం లా డబ్బులు ఇచ్చాను తానే అధికారం లోకి వస్తాను అనుకున్నారు అని ఎద్దేవా చేశారు రేషన్ బియ్యం దారుణం గా పక్క దారి పట్టించారు. ప్రపంచంలో వైసిపికి ఇచ్చిన తీర్పు , ఏ రాష్ట్ర ప్రజలు ఏ పార్టీకి ఎప్పుడు కూడా ఇవ్వలేదు అని పేర్కొన్నారు . వైసీపీ ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి అని హితవు పలికారు. సమావేశంలో ఉత్తర నియోజకవర్గం టిడిపి నాయకులు వెల్లంకి భరత్ పాల్గొన్నారు



## గీతం పూర్వ విద్యార్థుల సమ్మేళనం
## హోమ్ కమింగ్ పేరిట ఘనంగా ఉత్సవాలు

వివరాలు 6లో..



## ప్రారంభమైన నేవీ రిహార్సల్స్

- మిగతా 6 లో..

## నైట్ ' ఫుడ్ కోర్ట్' పై 'కూటమి' కన్నెర్ర!

కౌన్సిల్ తీర్మానాన్ని అమలు చేయకపోవడానికి అసంతృప్తి
మేయర్ ఆదేశాలు కూడా పట్టించుకోరా?
కూటమి కార్పొరేటర్లు ఫైర్

- మిగతా 6 లో..

## కేంద్రకారాగారంలో గందరగోళం



- మిగతా 8 లో..




## వార్షిక నేర సమీక్ష నిర్వహించిన పోలీస్ కమిషనర్

వివరాలు 6లో..




## యువతకు ఉపాధికల్పన ప్రభుత్వ ధ్యేయం

జాబ్ మేళాలో 826 మంది ఎంపిక,300 మందికి ఉద్యోగ నియామక పత్రాల అందజేత
హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత

- మిగతా 6 లో..



## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర ముగింపోత్సవాలు

ఘనంగా అమ్మవారి రథయాత్ర - పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

8 లో..

## హెటిరో సేవలకు
# వెలకట్టలేం..

ఉప విద్యాశాఖ అధికారి "అప్పారావు"..
అట్టహాసంగా స్టడీ మెటీరియల్, మెరిట్ బహుమతులు పంపిణీ..




వివరాలు 6లో..




వివరాలు 6లో..

## సృజన 2K24 ముగింపు వేడుక




## ఒకటో తేదీ నుంచి నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం

అతిక్రమిస్తే చట్టబద్ధమైన చర్యలు
నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

వివరాలు 6వ పేజీలో

## విద్యుత్ ఛార్జీల పెరుగుదలకు
# జగనే కారణం
### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆరోపణ

విశాఖపట్నం, డిసెంబర్, 28, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతి, అసమర్ధత కారణంగానే రాష్ట్ర ప్రజలపై లక్షా 29 వేల కోట్ల రూపాయల భారం పడిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో 10 సార్లు చార్జీలు పెంచి, ఆ పార్టీ నాయకులే ఇప్పుడు ధర్నాలు చేయడం ప్రజలను వంచించడమేనని ఆయన అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014లో 22.5 మిలియన్ యూనిట్ల లోటుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన ప్రారంభం అయినప్పటికీ 2019 నాటికి మిగులు విద్యుత్ తో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వానికి అప్పగించారని ఆయన అన్నారు. 2019-24ల మధ్య విద్యుత్ సంస్థలపై దాదాపు రూ.50 వేల కోట్ల అప్పుల భారం పెరిగిందని వినియోగదారులపై రూ.32 వేల కోట్ల చార్జీల భారాన్ని మోపారని ఆయన విమర్శించారు. చట్ట విరుద్ధంగా పి.పి.ఎ.లను రద్దు చేయడం వల్ల తక్కువ ధరకు రావాల్సిన 7 వేల మెగావాట్ల విద్యుత్ ను కోల్పోయామని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. వి.టి.పి.ఎస్., కృష్ణపట్నం, థర్మల్ పవర్ ప్లాంట్ల ఏర్పాటులో జాప్యం కారణంగా రూ.12,818 కోట్ల నష్టం వాటిల్లింది. అప్పులపై రూ.10,892 కోట్ల వడ్డీల భారం, ఎ.పి. డిస్కంలు, ఎ.పి.పి.డి.సి.ఎల్. నిర్వహణ వైఫల్యాలతో రూ.9,618 కోట్ల నష్టం, పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు జాప్యంతో రూ.4,737 కోట్ల నష్టం వాటిల్లింది. సెకి

వివరాలు 6లో..

# అలనాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్న పూర్వ విద్యార్థులు



**మధురవాడ, డిసెంబర్, 28, ప్రభాతవార్త**

తమకు విద్య బీర్పించిన గురువులతో పాట తమతో విద్యను అభ్యసించిన తోటి మిత్రులంతా మధురవాడ జాతరలో కలుసుకొని తమ మధుర స్మృతులను స్మరించుకున్నారు. ఉమ్మడి జిల్లాల గురుకుల సమన్వయకర్త ఎస్.రూపావతి ఆధ్వర్యంలో 1980 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న మిత్రులు 1981–82 బ్యాచ్ అంత సకుటుంబ సమేతంగా అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమంతా ఉన్నంత స్థానాలకు ఎదగడానికి దోహత పడిన గురువులైన మధుసూదన రావు, బోటనీ అధ్యాపకులు, జనార్ధన్ రావు, జూవాలాజి, ప్రభాకర్ రావు, కెమిస్ట్రీ, కుర్మశ్వర్ రావు, మాథ్స్ ప్రభాకర్ శర్మ తెలుగు అధ్యాపకులను దుషాలేవుతో గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో హేమలత, సుధారాని, వెంకటేశ్వర దాసు ఎస్ బి ఐ మేనేజర్, పడాల బాబ్జి, ప్లోబోతు శీను, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి





**ఆనందపురం, డిసెంబర్, 28, ప్రభాతవార్త**

మహిళల రక్షణ కోసం రూపొందించిన చట్టాలను వారు సద్వినియోగం చేసుకోవాలని భీమిలి కోర్టు జడ్జి డి.సౌజన్య చెప్పారు. ఆనందపురంలో శనివారం జాతీయ మహిళా కమిషన్, న్యాయ సేవాధికార సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై విధాన్ సే సమాధాన్ మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జడ్జి సౌజన్య మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉచితంగా న్యాయ సలహాలు ఇచ్చి చట్టపరమైన న్యాయం జరిగేలా సహాయపడతారు అని చెప్పారు. మహిళలపై జరుగుతున్న హింసలు గృహహింస, లైంగిక పరమైన హింసలు ఎన్నో జరుగుతున్నాయని వాటి నుంచి మహిళలను కాపాడడానికి చట్టాలు ఉన్నాయని వివరించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి జయదేవి మాట్లాడుతూ మహిళలు వివిధ సందర్భాలలో ఎలా మోసపోతున్నారు, చట్టాలు ద్వారా ఎలా రక్షించు కోవాలో వివరించారు. చట్ట బద్ధంగానే దత్తత స్వీకారం చేసుకోవాలన్నారు. మహిళా సంరక్షణ గృహాలు, స్వధార్ హెూమ్స్, వన్ స్టాప్ సెంటర్ లు గురించి తెలిపారు. అవాంఛిత గర్భం సంతానాన్ని పారి వేయకుండా శిశు గృహాల్లో అప్పచెప్పాలని తెలిపారు. ప్యానల్ అడ్వకేట్ లు స్వర్ణ గౌరి, రవిశంకర్ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మహిళా సాధికారిక అధికారి జి.జయదేవి, సిడిపివో శ్రీదేవి, సూపర్‌వైజర్‌లు రత్నం, ఉమాజానకి పాల్గొన్నారు.

# పాఠశాల రక్షణ కవచం యాజమాన్య కమిటీలే

## ఆర్‌జెడి విజయభాస్కర్

**సింహాచలం, డిసెంబర్, 28, ప్రభాతవార్త**



98 వార్డ్ అడివి వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోజిల్లావిద్యాశాఖ విశాఖపట్నం ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, యాజమాన్య కమిటీలు విధులు, అధికారాలు, సరియైన అవగాహనతో ఉన్న ఎడల పాఠశాల అభివృద్ధికి దోహదపడేటట్లుగా ఉంటుందని, ఆ దిశగా ప్రతి పాఠశాల ఎస్ఎంసి కమిటీలు కృషి చేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ఎస్ఎంసి సభ్యులు మరియు బృందం ,మండల స్థాయిలో శిక్షణను ఇవ్వాలని చెప్పారు. పాఠశాల స్థాయిలో చైర్మన్ మరియు సభ్యులు హెూదాగా భావించకుండా, పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు కృషి చేయవలసిన బాధ్యత ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రాంతీయ విద్యా సంచాలకులు, శ్రీ బి. విజయభాస్కర్ గారు మాట్లాడుతూ సమాజంలో బడి, గుడి, సమాన స్థాయిలో ఆదరించబడాలని ,అదే ఆదరణతో పాఠశాలను అభివృద్ధి చేసినట్లయితే సమాజ అవసరాలకు తగినట్లుగా భావి భారత పౌరులను తయారు చేయగలమని చెప్పారు. యాజమాన్య కమిటీలు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను పాఠశాల స్థాయిలో ప్రతి విద్యార్థి అందుకునేటట్లు చూడాలని ,తమ పరిధి మరియు ఆవరణలో డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలని , ప్రతి ఒక్కరిని పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. ముఖ్యంగా బాలికల సంరక్షణకు,%ఒతీఱశీ శీప్%నివారణకు, కృషి చేయాలని అన్నారు.యాజమాన్య కమిటీలు అనేవి ఉత్సవ విగ్రహాల వలే కాకుండా నిరంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం వంటి ప్రాధాన్యత కలిగిన అంశాలలో ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పైడిరాజుగారు , డి సి ఈ బి సెక్రటరీ కృష్ణకుమార్ , సి ఎం ఓ దేముడు బాబు ,ఏపీఓ అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# రేవిడి గ్రామంలో రెవిన్యూ సదస్సుకు 44 దరఖాస్తులు

**పద్మనాభం, డిసెంబర్, 28, ప్రభాతవార్త**



మండలంలో రేవిడి గ్రామంలో తహశీల్దారు కె.ఆనందరావు ఆధ్వర్యంలో శనివారం రెవిన్యూ అధికారులు నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి పలు రకాల భూ సమస్యలపై 44 దరఖాస్తులు అందాయని తహశీల్దారు చెప్పారు. ఈ దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోన రమణ, శ్రీను,అప్పలనాయుడు, హెచ్.డి.టీ.చంద్రశేఖర్, సర్వేయర్, ఆర్.ఐ.పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర ముగింపోత్సవాలు

### ఘనంగా అమ్మవారి రథయాత్ర - పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**విశాఖపట్నం, డిసెంబర్, 28, ప్రభాతవార్త**



బురుజు పేటలో వేంచేసి ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవ ఉత్సవాలు సందర్భంగా శనివారం ఘనంగా రథయాత్ర నిర్వహించారు. అలికిరా బాగ్ గల రామాలయం నుండి శ్రీకాంత్ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం వరకు రథయాత్ర శోభాయమానంగా నిర్వహించారు . దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ , ఆలయ ఈవో శోభారాణి, ఈ రమణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శోభాయమానంగా జరిగిన ఈ యాత్రలో కోలాటాలు, తప్పెట గుళ్ళు, పులి వేషాలు, తోపాటు భక్తులు కలశాలతో సాంప్రదాయ నృత్యాలతో అమ్మవారిని రథంపై ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతికి వైసిపి నేతల సంతాపం



**విశాఖపట్నం, డిసెంబర్, 28, ప్రభాతవార్త**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి వైసిపి నాయకులు సంతాపం తెలియజేశారు. శాసన మండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ , మాజీ పార్లమెంట్ సభ్యురాలు బొత్స ఝాన్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ బీచ్ రోడ్ లోని వైసీపీ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ దేశం గొప్ప నేతను కోల్పోయింది. అన్ని రంగాల్లో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. పనికి ఆహార పథకాన్ని తీసుకుని వచ్చి పేదల కడుపు నింపారని అన్నారు. మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ మాట్లాడుతూ దేశ చిత్రపటాన్ని ప్రపంచంలో నిలిపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని అన్నారు సంస్కరణల వారధి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ స్టీల్ ప్లాంట్ విస్తరణకు ఎంతో కృషి చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుపరం కాకుండా కాపాడారని చెప్పారు. నేను ఏ పార్టీ ఆయన సేవలను ఈ ప్రాంత ప్రజలు గుర్తు పెట్టుకుంటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర , శాసనమండలి సభ్యులు కుంభ రవిబాబు , రవీంద్రబాబు , మాజీ శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ , అన్నం రెడ్డి అదీప్ రాజ్ , తిప్పల నాగిరెడ్డి , తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో పాల్గొన్న కార్పొరేటర్ ముమ్మన



**పెందుర్తి, డిసెంబర్, 28, ప్రభాతవార్త**



సర్వేనెంబర్ 50 రికార్డులో ఉన్న మర్రి చెరువును తొలగించవలసిందిగా కోరుతూ జీవీఎంసీ 95వ వార్డు చీమలపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో డిప్యూటీ కలెక్టర్ సీతారామ్ గారికి సెగ్మెంట్ జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు మరియు చీమలపల్లి గ్రామ పెద్దలు చేతులు మీదుగా వినతి పత్రం అందజేశారు,ఈ సందర్భంగా కార్పొరేటర్ డిప్యూటీ కలెక్టరుతో మాట్లాడుతూ చీమలపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 50 లో సుమారుగా గత పాలకుల నుంచి పట్టాలు,296జీవో,హౌసింగ్ స్కీమ్ ద్వారా సుమారుగా 800 గడపతో ఈ ఊరు ఉందని,సర్వే నెంబర్ 50 రికార్డులో మర్రి చెరువు చూపించడం వలన ప్రభుత్వం నుండి అందే అభివృద్ధి పనులు అనగా స్కూల్ బిల్డింగ్,అంగన్ వాడి బిల్డింగ్,ప్రజా ఆరోగ్య ఉపకేంద్ర కట్టాలన్న ,ఇల్లు కట్టుకోవడానికి ప్లాన్లు పెట్టుకున్న రికార్డులో మర్రి చెరువు చూపించడం వల్ల అధికారులు వెను తిరగడం వలన ఈ గ్రామానికి ఏ పని అవటం లేదని,ఈ సర్వే నెంబర్ 50 మర్రి చెరువును తొలగించి సకాలంలో సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ కలెక్టర్ ను కార్పొరేటర్ కోరారు,ఈ కార్యక్రమంలో పెందుర్తి మండల రెవెన్యూ సిబ్బంది,డిప్యూటీ తహశీల్దార్ కిరణ్,గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ అయిత యెర్రయ్య,అయిత ఎర్నిబాబు,దువ్వి అప్పారావు,సబ్బవరపు ప్రకాష్,అయిత అప్పలరాజు,కంచిబోయిన వెంకట సంతోష్, పాల్గొన్నారు.

# గ్రాండ్మాస్ నుండి ఆధునిక సంరక్షణ

## ఓరల్ హెల్త్ ట్రెడిషన్ ప్రొఫెసర్ సోనియా దత్తా



**ఆరిలోవ, డిసెంబర్, 28 ప్రభాతవార్త**

భారతదేశంలో ఓరల్ కేర్ లోతైన ప్రాంతీయ మూలాలను కలిగి ఉందని ప్రొఫెసర్ సోనియా దత్తా అన్నారు. దాని విస్తారమైన భౌగోళిక వ్యాప్తంలో ప్రత్యేకమైన అభ్యాసాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రతి ప్రాంతం సహజ వనరులతో ఆచరణాత్మక జ్ఞానాన్ని మిళితం చేస్తూ భారతదేశము యొక్క నోటి పరిశుభ్రత జ్ఞానం యొక్క వస్త్రానికి దోహదం చేస్తుందన్నారు. వేప కొమ్మలలో సమూలంగా వ్యాప్తి లేదా మార్గోసా కొమ్మలను నమలడం దక్షిణ భారతదేశంలో విస్తృతంగా స్వీకరించబడిన ఆచారమన్నారు. యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందిన వేప కొమ్మలను సాంప్రదాయకంగా తెల్లవారుజామున టూత్ బ్రష్ సహజమైన మౌత్ ఫ్రెషర్ గా నమ్మడం జరుగుతుందన్నారు. తూర్పు భారతదేశంలో మస్టర్డ్ ఆయిల్ %ఒ% ఉప్పు పశ్చిమబెంగాల్, ఒడిశా మరియు అస్సాం వంటి ప్రాంతాల్లోని కుటుంబాలు నోటి సంరక్షణ కోసం ఉప్పుతో కలిపిన ఆవనూనె పై చాలాకాలంగా ఆధారపడుతున్నారన్నారు. ఉత్తర భారత దేశంలో మిస్వాక్ కర్రలు, సున్నత సాంప్రదాయ నోటి సంరక్షణ అభ్యాసాలలో సాల్వడోరా పెర్సికా చెట్టు నుండి తీసుకోబడిన మిస్వాక్ కర్రలు ఉపయోగం ఉంటుందని, నోటి పరిశుభ్రత కోసం విశ్వసనీయ సాధనమన్నారు. రెగ్యులర్ బ్రషింగ్, సంరక్షణతతో ఈ సాంప్రదాయ పద్దతులను మిళి తం చేయడం ద్వారా, ఆధునిక దంత సంరక్షణను స్వీకరించేటప్పుడు భారతదేశ సాంస్కృతిక జ్ఞానాన్ని గౌరవించే సమతుల్య నోటి సంరక్షణ దినచర్యను సృష్టించడం సాధ్యమవుతుందన్నారు.

# ఘనంగా ముగిసిన అనంత పద్మనాభస్వామి నవనీతోత్సవం



**పద్మనాభం, డిసెంబర్, 28, ప్రభాతవార్త**



12వ రోజు శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు సందర్భంగా నవనీతోత్సవ అలంకరణలో శ్రీ శ్రీ శ్రీ కుంతీ మాధవ స్వామి

పద్మనాభం గ్రామంలో వేంచేసిన అనంత పద్మనాభస్వామి నవనీతోత్సవం శనివారంతో ఘనంగా ముగిసింది. ఈ.ఒ.నానాజీబాబు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సహాయంతో ఈ ఉత్సవం గత రెండు రోజుల నుండి జరిగాయి. అయితే స్వామివారిని దాతలచేసిన సుమారు ఐదైన్ కేజీల వెన్నతో అర్చకులు సీతారామాంజనేయస్వామి, రామాచార్యులు, పవనకుమార్ లు అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేసారు. రెండు రోజుల పాటు ఆలయం భక్తులతో కలకలలాడింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, సర్పంచ్ పాప, ఎంపీటీసీ లక్ష్మీనాయుడు, నాయకులు పద్మనాభం, పైడిరాజు, సన్నిబాబు, సుమంతనాయుడు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లిలో పి.ఎం.సూర్యఘర్‌పై లబ్దిదారులకు అవగాహన సదస్సు



**పద్మనాభం, డిసెంబర్, 28, ప్రభాతవార్త**

మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో పద్మనాభం ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్. అధికారులు శనివారం పి.ఎం.సూర్యఘర్,మోడల్ సోలార్ విలేజ్ పై నిర్వహించిన అవగాహన సదస్సు విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన విశాఖ జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ.జి.శ్యాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న సోలార్ ను ఇంటిపై కప్పుపై ఏర్పాటు చేసుకొని విద్యుత్ ను ఆదాచేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ ఈ సోలార్ ను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఈ పోలాకి శ్రీనివాసరావు, ఉప సర్పంచ ఆదిబాబు, వైస్ ఎంపీపీ. ఈర్ల రాజేశ్వరి, మాజీ జెడ్పిటీసీ కె.దామోదరరావు, పద్మనాభం సబ్‌స్టేషను సిబ్బంది పాల్గొన్నారు.

# రెయిన్బో హాస్పిటల్స్‌లో జాతీయ పీడియాట్రిక్ సర్జరీ దినోత్సవం



**ఆరిలోవ, డిసెంబర్, 28 ప్రభాతవార్త**



జాతీయ పీడియాట్రిక్ సర్జరీ దినోత్సవం సందర్భంగా శనివారం ఆరిలోవ హెల్త్ సిటీలో ఉన్న రెయిన్బో హాస్పిటల్ లో పుట్టుకతో వచ్చిన లోపాలతో సంక్లిష్టమైన సర్జరీలు ద్వారా మెరుగుపడిన 15 మంది పిల్లలను సత్కరించారు. ఈ సందర్భంగా యూరాలజీ స్పెషలిస్ట్%ఒ% లాయ ప్రో సోస్టిక్ సర్జన్ కన్సల్టెంట్ - పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ రవి హిమజ మాట్లాడుతూ భారతదేశంలో పుట్టుకతో సంభవించు లోపాలు కారణంగా మరణాలు రేటు 10 – 20 శాతం ఉన్నట్టు పరిశోధనలో వెల్లడవుతున్నాయని తెలిపారు. పుట్టుకతోనే వచ్చిన లోపాలను శస్త్ర చికిత్స ద్వారా సవరించి ఈ శిశు మరణాలు రేటును తగ్గించడంలో పీడియాట్రిక్ సర్జన్లు నిర్వహించిన పాత్ర అత్యంత కీలకమన్నారు. పిల్లల మూత్ర సంబంధిత వ్యాధులకు పీడియాట్రిక్ సర్జన్లను సంప్రదించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం అవసరమన్నారు. రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ లో అనుభవజ్ఞులైన పీడియాట్రిక్ సర్జరీలు అత్యాధునిక వైద్య పరికరాలతో అనేక క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ పనితనంకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 29వ తేదీన జాతీయ పీడియాట్రిక్ సర్జరీ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ హాస్పిటల్ 27 వారాలకే నెలలో నిండకుండా జన్మించిన శిశువుకు మరియు 850 గ్రాములు బరువు కలిగిన పేగులోని రంధ్రాలకు క్లిష్టమైన శ స్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించామన్నారు.

# మల్కాపురం గొల్లవీధిలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం

**గాజువాక, డిసెంబర్, 28, ప్రభాతవార్త**



జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం గొల్లవీధిలో ఏర్పాటు చేసిన 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ను శనివారం వార్డు టీడీపీ అధ్యక్షుడు మజ్జి సోమేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా ఈ ప్రాంతీయులు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతుండడంతో ఎమ్మెల్యే పి గణబాబు చొరవతో కొత్త ట్రాన్స్ ఫార్మర్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు ఉరుకూటి మురళి, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రికెటర్ నితీష్ రెడ్డికి ప్రణవ్ గోపాల్ అభినందనలు

**విశాఖపట్నం, డిసెంబర్, 28, ప్రభాతవార్త**

మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియాపై మన విశాఖకు చెందిన నితీష్ రెడ్డి తొలి మ్యాచ్‌లో తొలి సెంచరీ సాధించడం అద్భుతమని వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కొనియాడారు. ఆస్ట్రేలియా గడ్డపై అతిపిన్న వయసులో సెంచరీ చేసిన మూడో భారత ఆటగాడిగా రికార్డ్ సాధించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. బోర్డర్ -గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్‌బోర్న్ వేదిక గా జరుగుతున్న నాలుగో టెస్టులో విశాఖపట్నంకు చెందిన యువకుడు నితీశ్ రెడ్డి సెంచరీ సాధించడం పట్ల వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అభినందనలు తెలియజేశారు. అద్భుతమైన బ్యాటింగ్? తో ఆస్ట్రేలియా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న నితీశ్ రెడ్డి ఆట తీరు క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంది అని అన్నారు.

# పాండ్రంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తుఫానులు, అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు.





**పద్మనాభం, డిసెంబర్, 28, ప్రభాతవార్త**

మండలంలో పాండ్రంగి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం తహశీల్దారు కె.ఆనందరావు ఆధ్వర్యంలో ఎస్.డి.ఆర్.ఎఫ్.సిబ్బంది అగ్నిప్రమాదాలు, తుఫానులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిబ్బంది, తహశీల్దారు మాట్లాడుతూ తుఫానులు,అగ్నిప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే వాటి నుండి ఎలా బయటపడాలి అని పరికరాలతో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం.,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# కేంద్రకారాగారంలో గందరగోళం

## జైల్ సూపరిండెంట్ తీరుపై మండిపడ్డ వార్డెర్స్

### విధులకు హాజరు కాకుండా వార్డర్స్ కుటుంబీకులతో కలసి సెంట్రల్ జైలు ఎదుట నిరసనలు

**ఆరిలోవ, డిసెంబర్, 28 ప్రభాతవార్త**

విశాఖ కేంద్రకారాగారంలో గందరగోళం నెలకొంది. జయకృష్ణ, శంబునాయుడు అనే ఇద్దరు వార్డెర్స్ శుక్రవారం సాయంత్రం జైలు లోపల విధులు నిర్వహిస్తుండగా... జైల్ సూపరిండెంట్ మహేష్ బాబు తో పాటు డిప్యూటీ జైలర్ గణేష్ కలిసి మీ పై అనుమానం ఉందని మీకు తనిఖీలు చేయాలని ఖైదీలు ఎదుట బట్టలు విప్పించి తనిఖీలు నిర్వహించారని , ఇది చూసిన మరో తోటి ఉద్యోగి వాసుదేవరావు అధికారులను ప్రశ్నించగా అతనిపై సస్పెన్షన్ వేటు వేశారని జైలు ఎదుట ఆందోళన చేపట్టారు. జైలు సిబ్బంది అందరూ కలిసి వారి వారి కుటుంబ సభ్యులతో జైల్ సూపర్నెంట్ తీరుపై నిరసనలు వ్యక్తం చేశారు.

**జైలు సూపరిండెంట్ మహేష్ బాబు...**

గతంలో సెంటర్ జైల్లో జరిగిన సంఘటన రీత్యా కొంతకాలం సిబ్బందిపై అనుమానాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో జైల్లో గంజాయి, సెల్ ఫోన్స్ వంటివి లోపలికి వెళ్లకూడదని ఆలోచనతో జైల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి సిబ్బందిపై ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీలు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా జయకృష్ణ, సంబునాయుడుపై అనుమానం కలిగి తనిఖీలు నిర్వహించామని తెలిపారు. అయితే జైల్ మాన్యువల్ ప్రకారం ప్రైవేట్ రూములోకి తీసుకువెళ్లి తనిఖీలు నిర్వహించామని కాని ఖైదీలు ఎదుట తనిఖీలు చేయలేదని వారు చేస్తున్న ఆరోపణలు అవాస్తవాలని మహేష్ బాబు తెలిపారు. జైలు సిబ్బందిని ఎటువంటి సస్పెండ్ వేటు వెయ్యలేదని జైలు ప్రధాని ద్వారా బయటే డ్యూటీ వేసినట్లు తెలిపారు.

**విశాఖ సెంట్రల్ జైల్ లో వార్డర్స్ ఆందోళనపై స్పందించిన హోంమంత్రి అనిత**

జైల్ శాఖ విభాగాధిపతి తో ఫోన్ ద్వారా మాట్లాడారు. విధులకు హాజరు కాకుండా జైల్ సిబ్బంది ఆందోళన చేస్తుండడంపై హోం మంత్రి వంగలపూడి అనిత ఆరా తీశారు.సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ అవమానించారంటూ వార్డర్స్ చేస్తున్న ఆరోపణలపై నివేదిక కోరారు.

## గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న ఎమ్మెల్యే గంటా



అనకాపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

పట్టణంలో ప్రసిద్ధి చెందిన కుంచావారు శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దర్శించుకున్నారు. శనివారం కుంచా వారి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శనం కోసం వచ్చిన మాజీమంత్రి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకు ఆలయ కమిటీ ప్రత్యేక స్వాగతం పలికారు. ఆలయ కమిటీ ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్, మౌళిక వసతులు చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి దాడి రత్నాకర్, కార్పొరేటర్లు మందపాటి సునీత జానకి రామరాజు, జాజుల రమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు వీరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో.ఆలయ కమిటీ చైర్మన్ ఎం వీరభద్రరావు (అబ్బులు), కుంచా వారి కుటుంబ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వస్త్రాల పంపిణీ..

నక్కపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



క్రిస్మస్ సందర్భంగా మండల కేంద్రంలోని కర్రి వీధిలో క్రిస్మస్ వేడుకలను ఆ ప్రాంత దైవ సేవకులు ఆధ్వర్యంలో ఘనంగా గురువారం రాత్రి నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకలకు అతిధిగా హాజరైన రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ మేరకు రామకృష్ణ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీసం రాజు, గ్రామానికి చెందిన పోలినాటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న బుద్ధ



అనకాపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

విజయరామరాజుపేట శ్రీ గౌరీ పరమేశ్వరి పండగ మహోత్సవ సందర్భంగా మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇరువురు అమ్మవారు దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించిన అనంతరం కమిటీ సభ్యులు నాగ జగదీష్‌ను, రత్నాకర్‌ను, శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణను శాలువాతో సత్కరించారు. కుప్పిలి జగన్, పోలిమేర నాయుడు, ఆళ్ల రామచంద్రరావు, ఆళ్ల సత్యనారాయణ, ఆళ్ల రామకృష్ణ, దాడి జగన్, కొయిలాడ గణేష్, ఆడారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వర్తకులు, ముఠా కార్మికుల చర్చలు విఫలం

అనకాపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



పట్టణ వ్యాపారులు, ముఠా కార్మికుల మధ్య చర్చలు విఫలం అయ్యాయని జిల్లా ముఠా కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి రొంగలి రాము తెలిపారు. అనకాపల్లి ముఠా కార్మికులు జనరల్ బాడీ సమావేశం కాయకూరల మార్కెట్ వద్ద బీశెటి అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాము మాట్లాడుతూ ముఠా కార్మికులకి వర్తక సంఘం ప్రతినిధులు మధ్య లేబర్ ఆఫీసులో శుక్రవారం చర్చలు జరిగాయని ఈ చర్చల్లో కార్మికులు 50% నుండి తగ్గి 35% నికి తగ్గడం జరిగిందని అయినప్పటికీ వర్తక సంఘం ప్రతినిధులు రెండు శాతం మాత్రమే పెంచుతామని చెప్పడంతో చర్చలు విఫలమైనాయన్నారు. దీంతో మూడో రోజు కూడా సమ్మె కొనసాగుతుందని ఇది ఎంత మాత్రం మంచిది కాదన్నారు. యజమానులు ఒక శాతం రెండు శాతం పెంచుతామని చెప్పడం సరైన కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, లేబర్ ఆదికారులు స్పందించి పెరిగిన ధరలకు అనుగుణంగా కూలిరేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. అంతవరకు ఈ సమ్మె కొనసాగుతుం దని తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. శంకరరావు, గంటా శ్రీరామ్, కాళ్ళ తేలయ్యబాబు ముఠా కార్మిక సంఘం నాయకులు బీశెట్టి అప్పారావు, కాపుశెట్టి అప్పారావు, తిర్రే సురేష్, మహాలక్ష్మి నాయుడు, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్‌పై శబరిమలకు బయలుదేరిన నక్కపల్లి స్వాములు



నక్కపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

నక్కపల్లి పట్టణానికి చెందిన ఐదు గురు అయ్యప్ప స్వామి భక్తులు శబరిమలకు సైకిల్ సైకిల్ పై వెళ్లేందుకు యాత్ర చేపట్టారు. ముందుగా స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్ర ప్రారంబించారు. శబరిమల మకర జ్యోతి దర్శనంలో భాగంగా నక్కపల్లి నుండి శబరిమలకు కొల్నాటీ గోవిందరాజు, గోవాడ అప్పారావు, బొక్స్ రాము, బొద్దపు సూరిబాబు, పొన్నాడ నారాయణరావులు సైకిల్ పై బయలుదేరారు. సుమారుగా 15 రోజులపాటు 1500 కిలో మీటర్లు యాత్ర కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా గురు స్వామి కొల్నాటి గోవిందరాజు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి యాత్ర వెళుతున్నామని చెప్పారు. యాత్రకు బయలుదేరిన స్వాములను అల్లాడ కొండబాబు, ముద్దా శ్రీనువాసరావు, గొడుగులు బంగారు రాజు, మేడేటి శంకర్ ముద్దా భాస్కర్, పూసర్ల రమణ, దేవవరపు లోవరాజు,ముద్దా నాగేశ్వరావు, దేవవరపు గణేష్, ఎల్లేటి సత్యనారాయణ లు స్వాములకు ధైర్యం చెప్పి పంపించారు.

## జగన్ రెడ్డి అవినీతి వలనే విద్యుత్ ఛార్జీల భారం ..



అనకాపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

జగన్ రెడ్డి పాలనలో విద్యుత్ వినియోగదారులపై పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి 1.30 లక్షల కోట్లు భారాలు మోపిన ఆయనకు విద్యుత్ ఛార్జీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు డిస్కంలకు 11 వేల కోట్లకు ఈ ఆర్ సి చైర్మన్ సివి నాగార్జున రెడ్డి ప్రభుత్వానికి అనుమతి ఇస్తూ ఇది అమలు చేస్తే ఎన్నికల్లో తీవ్రంగా నష్టపోతామని జగన్ రెడ్డి విరమించుకొని, ఆభారాన్ని కూడా కూటమి ప్రభుత్వంపై నెట్టివేసి నేడు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ చార్జీలపై ధర్నాలకు పిలుపునివ్వడం జగన్ రెడ్డి దగాకూరు విధానాలకి నిదర్శనమని అన్నారు. ముఖ్య మంత్రి హోదాలో జగన్ రెడ్డి ఐదు సంవత్సరాలు కాలంలో తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని ప్రజాధనాన్ని ఏ విధంగా దోచుకోవాలో 39 శాఖల్లో అవినీతికి పాల్పడి అన్ని విధాలుగా దోచుకున్నారని, సీఎం పదవిలో కూర్చుని అవినీతి సంపాదనకు అలవాటు పడిన జగన్ రెడ్డి ఆ సంపాదన ఇప్పుడు లేకపోవడం తో కూటమి ప్రభుత్వం పై ప్రజలకు మంచి అభిప్రాయం రావడంతో ఓర్వలేక అక్కసుతోనే తాను పెంచిన విద్యుత్ చార్జీలపై వైసిపి కార్యకర్తలతో ధర్నాలు చేయిస్తున్నారని అన్నారు. 2022– 24 మధ్యకాలంలో విద్యుత్తు వాడకానికి సంబంధించిన కరెంటు చార్జీలు పెంచాలని ఆయన ప్రభుత్వం విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ కు ప్రతిపాదనను పంపి ఆమోదం తీసుకుందని, రెగ్యులేటరీ కమిషన్ ఆమోదించడం వల్లే పెరిగిన చార్జీలు అమల్లోకి వచ్చాయని, సెకి ఒప్పందం వల్ల ఆదానీ ద్వారా 1750 కోట్లు అవినీతికి పాల్పడ్డారని, ఈ ఒప్పంద మూలంగా ఆదానిపై అమెరికా ఫెడరల్ కోర్టులో కేసులు నమోద చేశారని చెప్పారు. విద్యుత్ రంగంలో తెచ్చిన అడ్డగోలు అప్పులకు పడిన వడ్డీ భారం విద్యుత్ వినియోగదారులపై భారం పడింది తప్ప కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, విద్యుత్ చార్జీల పెంచిన దానిపై బహిరంగ చర్చకు వైసిపి నాయకులు చేతనైతే ముందుకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణ, అనకాపల్లి పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్, 81వ వార్డు



**నక్కపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాలకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వచ్చిన సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపల్ సువర్ణతో పాటు ఉపాధ్యాయులతో కలిసి ఫోటో దిగిన దృశ్యం.. (నక్కపల్లి, ప్రభాతవార్త)**

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నక్కపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

నక్కపల్లి పట్నంలో ఉన్న మునసబు వీధిలో శుక్రవారం రాత్రి ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కొల్నాటి శివ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో రాష్ట్ర ఆర్.కె.పి చీఫ్ అడ్వజర్ పాస్టర్ కర్రి ఈశ్వర్ డేనియల్, అనకాపల్లి జిల్లా ఓ.ఎమ్.ఐ అధికార ప్రతినిధి డి.సువార్త రాజు సమక్షంలో ప్రత్యేకంగా దైవ ప్రార్ధనలు చేశారు.అనంతరం రాష్ట్ర వైస్సార్ నాయకులు వీసం రామకృష్ణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ లచేతులు మీదుగా కేక్ కట్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యేసు ప్రభు మహిమ గల దేవుడని ఆ దేవాది దేవుడు చూపించిన మార్గంలో మనం అందరికి మంచి జరుగుతుందని దైవ సేవకులు ఆశీర్వాదం మాకు లభించి నందుకు చాలా సంతోషమనీ అన్నారు. ఈ సందర్భంగా యేసు ప్రభు కొరకు విలువైన సువార్తలు ఆచరించే మహోన్నత మార్గం కొరకు ముద్రింపబడిన పుస్తకాలు పాస్టర్లు చేతులు మీదుగా బహుకరించారు. ఈ కార్యక్రమం లో కర్రి వెంకట సత్య నారాయణ, వీసం శ్రీను, ఉప సర్పంచ్ వీసం రాజు, హాకీ క్లబ్ కార్యదర్శి కొల్నాటి తాతాజీ.పెద్ద ఎత్తున దైవ సేవకులు,మునసబు వీధి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## హెటిరో సంస్థ ప్రతినిధులను సత్కరించిన ఉపాధ్యాయులు

నక్కపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్న హెటిరో సంస్థ ప్రతినిధులు సుబ్బారెడ్డి, రాజారెడ్డి, కుల్లయ్య రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సుధాకర్, సిఎస్ఆర్ అరుణ్ కుమార్, శ్రీనివాసలను జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పి.అప్పారావు ఆధ్వర్యంలో ఎంఈఓలు నరేష్, వేమగిరి నూకరాజు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు లలిత, డివి సన్యాసిరావు, టీవీ రమణ, ఎన్ వి ఎస్ ఆచార్యులు తదితరులు ఉన్నారు.

## పదో తరగతి స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులు..



నక్కపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

హెటిరో సంస్థ పేద విద్యార్థులకు అందించే పదో తరగతి స్టడీ మెటీరియల్ పుస్తకాలను జిల్లా ఉప విద్యా శాఖ అధికారి పి.అప్పారావు ఆధ్వర్యంలో ఫైనాన్స్ డైరెక్టర్ సుబ్బారెడ్డి, సిఎస్ఆర్ ప్రత్యేక ప్రతినిధి సుధాకర్ చేతుల మీదుగా అందజేశారు. సేఫ్టీ జిఎం కుల్లయ్య రెడ్డి, సత్యనారాయణ రెడ్డి రాజారెడ్డి, ఎమ్ఈఓలు నరేష్ వేమగిరి నూకరాజులు ఉన్నారు.

## హిందూ స్మశాన వాటిక వద్ద స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ ప్రసాద్ రాజు

ఎలమంచిలి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



పట్టణంలోని పురపాలక సంఘంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి శనివారం నిర్వహించే స్వచ్ఛతాహి సేవ కొనసాగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో స్థానిక 24 వ వార్డు పరిధిలో గల హిందూ స్మశాన వాటికలో మాస్ క్లీన్ నెస్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ వారంలో ఒకరోజు ఇటువంటి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను ఖాళీ స్థలంలో వేయకుండా ఇంటికి వచ్చిన మున్సిపల్ వర్కర్‌కు అందజేయాలని సూచించారు.మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో తుప్పలను చెత్తను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ్ కుమార్ చొరవతో జిల్లా సర్వేయర్ మూలజంప గ్రామ సందర్శన..

ఎలమంచిలి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



రాంబిల్లి మండలం మూలజంప గ్రామానికి చెందిన 30 మంది రైతుల యొక్క భూమి సర్వే నెంబర్ 59 లో ఉన్న భూమిని గత ప్రభుత్వంలో జరిగిన ఈ సర్వేలో కొలతలు వేయకుండా ఉండటంతో ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ దృష్టికి రాంబిల్లి మండల టిడిపి వైస్ ప్రెసిడెంట్ కందుకూరు ప్రసాద్ తీసుకువెళ్లగా, ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ శనివారం జిల్లా సర్వేయర్ ను మూలజంప గ్రామానికి బాధిత రైతు భూములు వద్దకు పంపించారు. సర్వేయర్ మొత్తం రికార్డులను పరిశీలించి తొందర్లోనే కొలతలు వేయించి వీరికి పట్టాలి ఇప్పించే కార్యక్రమం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులకు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి..

గొలుగొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త



రెవిన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పి.శ్రీనివాసరావు ఉన్నారు. శనివారం చీడిగుమ్మల రెవిన్యూ సదస్సులో రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి భూ సమస్యలైనా రైతులు పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల వేదికను ఏర్పాటు చేసింది అన్నారు. కావున భూ సమస్యలను రైతులంతా సదస్సుల ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే సత్వార్వరి ష్కారాన్ని చేస్తామని ఆయన తెలిపారు. సదస్సులో పలువురు రైతులు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సత్యనారాయణ, విఆర్వో రాజు, పంచాయతీ కార్యదర్శి గౌరీ, టిడిపి నాయకులు భీమిరెడ్డి సత్యనారాయణ, కామిరెడ్డి గోవింద, సాగునీటి సంఘం అధ్యక్షులు రమణ, రెవెన్యూ సహాయక సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కార వేదిక..

గొలుగొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త



రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఫిర్యాదాల తో తాహశీల్దార్ పి.శ్రీనివాసరావు మాట్లాడారు. కమిటీ సభ్యులు ఎస్ఐలు తారకేశ్వరరావు, రామారావుతో కలిసి ఫిర్యాదుదారులు సమస్యలను విన్నారు. వారి ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి తగిన సమయం ఇచ్చి పరిష్కారం జరిగేలా కృషి చేస్తామన్నారు రైతులు అవగాహన సమన్వయంతో ముందుకు వస్తే అలాంటి భూసామస్యమైన పరిష్కరించేందుకు అవకాశం ఉంటుం దన్నారు. ఎంతో కాలంగా తిరుపక్షాలు తగాదాలు పడుతూ వస్తున్న సమస్యలను తగిన పరిష్కారం చూపేందుకు మండల కమిటీ కలిసి ముందుకు నడుపుతామన్నారు రైతుల వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో రైతులు రెవెన్యూ సహాయ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

## సర్వీస్ ప్రొవైడర్లు ఎంపికకు దరఖాస్తులు స్వీకరణ..

ఎలమంచిలి డిసెంబర్ 28 ప్రభాతవార్త

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో పురపాలక సంఘంలోని వివిధ రకాలైన సేవలు అందించువారు ప్లంబర్, కార్పెంటర్, ఎలక్ట్రిషన్, ఏసీ, ఫ్రిడ్జ్ గ్రీజర్ టీవీ రిఫ్రిజిరేటర్ వాషింగ్ మిషన్ రిపేర్లు బ్యూటీషి యన్ మొదలగు సేవలు అందించే వారి నుండి దరఖాస్తులు స్వీకరణ నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇచ్చి హోం ట్రయాంగిల్ యాప్ ఆన్లైన్ ప్లాట్ఫారం ద్వారా వీరిని ఆన్ బోర్డ్ చేయుట ద్వారా జీవనోపాధి కల్పించబడుతుందని మెప్మా పీడీ ,మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. పైన తెలిపిన సేవలు అందించే అభ్యర్థులు 30 ం 2024 నుండి 3-1 -2025 వరకు మెప్మా కార్యాలయంలో వివరాల నమోదు చేసుకోవాలని తెలిపారు. తదుపరి సర్వీసు ప్రొవైడర్ రిజిస్ట్రేషన్ జనవరి నాలుగో తేదీ న మేళ నిర్వహించుచున్నామని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులందరూ ఆధార్ కార్డు పాన్ కార్డు బ్యాంక్ పాస్బుక్ విద్యార్హత జిరాక్స్ కాపీలు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు మెప్మా కార్యాలయంలో సంప్రదించాలని తెలియజేశారు.





## ప్రజలపై విద్యుత్ చార్జీల భారం జగన్మోహన్ రెడ్డి...



ఎలమంచిలి డిసెంబర్ 28 ప్రభాతవార్త

పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భముగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపు పాపం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేనని, 2014లో 22.5 మిలియన్ యూనిట్ల లోటుతో చంద్రబాబు నాయుడు గారి పాలన ప్రారంభమైందని, 2019లో తెలుగుదేశం ప్రభుత్వం మిగులు విద్యుత్తు జగన్మోహన్ రెడ్డి చేతిలో పెట్టడం జరిగిందని, మిగులు విద్యుత్‌తో పాలన ప్రారంభించి ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ వనరులు ఉన్న రాష్ట్రంలో నేడు ప్రధాన కారణం ముమ్మాటికి జగన్ మోహన్ రెడ్డి అవినీతి, కక్ష సాధింపు విధానాలే కారణమని, ఐదేళ్లలో పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 32 వేల కోట్లు భారం మోపారని, జగన్ రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్ పై దాడి చేసి , చట్ట విరుద్ధంగా పిపీఎన్ రద్దు చేయడం వల్ల 7 మెగావాట్ల తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పోవడం జరిగిందని, పోలవరం జల విద్యుత్ కేంద్రం 2021కే పూర్తి చేయకపోవడం వల్ల 4737 కోట్ల నష్టం జరిగిందని, జెన్కో విద్యుత్ ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయి రెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గు కారణం ఉందని, నాణ్యమైన బొగ్గు తగినంత నిలువ పెట్టుకోనందున విద్యుత్ ఉత్పత్తి తగ్గిందని, విద్యుత్ సంస్థలపై 49 వేల కోట్లు పైగా అప్పు చేసిన ఒక కొత్త విద్యుత్ ప్లాంట్ ను నిర్మించలేదని, ట్రాన్స్ఫార్మర్లు స్మార్ట్ మీటర్లు వంటి విద్యుత్ పరికరాలు కమిషన్ కోసం అధిక రేట్లు కనుగోలు చేసి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి వేల కోట్ల నష్టం వచ్చిందని, అధిక వడ్డీ రేట్ల వల్ల 10,892 కోట్ల నష్టం వచ్చిందని, సెకి ఒప్పందంలో జగన్ 1750 కోట్ల లంచాల పుచ్చుకున్నారని అమెరికా కోర్టులో కేసు నమోదు అయిందని, ఈ సెకి ఒప్పందం వల్ల విద్యుత్ సంస్థలకు ఏడాదికి 3850 కోట్లు మొత్తం 30 ఏళ్లకు లక్ష కోట్లు వినియోగదారులపై భారాల మోపారని, ఇలా జగనే విద్యుత్ చార్జీలు పెంచి ఆయనే ధర్నాలు చేయడం ప్రజలను మోసగించడమేనని అని అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులు, పట్టణ అధ్యక్షులు గొర్లి నానాజీ, క్లస్టర్ ఇంచార్జిలు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, ఆడారి ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్‌కు ఘన నివాళులు..

నక్కపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల హెటిరో సంస్థ ఏర్పాటుచేసిన పదో తరగతి స్టడీ మెటీరియల్ కార్యక్రమం సందర్భంగా ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. ఆయన ఈ దేశానికి చేసిన సేవలను ఉపవిద్యా శాఖ అధికారి అప్పారావు, హెట్టిరో ప్రతినిధులు సుబ్బారెడ్డి, కుల్లయ్య రెడ్డి, రాజారెడ్డి, ఎం. సత్యనారాయణ రెడ్డి, సుధాకర్, ఎంఈఓలు నరేష్, వేమగిరి నూకరాజుతోపాటు వారి సంతాపంలో కొనియాడారు.

## మండల్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీలో పెండింగ్ సమస్యలు పరిష్కారానికి కృషి



కసింకోట, డిసెంబర్ 28, ప్రభాతవార్త

భూ సమస్యల పరిష్కారానికి మండల్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ వేదికని కసింకోట ప్రత్యేక అధికారిని వి ఎల్ సుభాషిని అన్నారు. శనివారం కసింకోట మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఫిర్యాదుదారులు పాల్గొని తమ సమస్యలపై అధికారులకు ఫిర్యాది దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు, తహసిల్దార్ అడబాల శ్రీనివాసరావు, ఎంపీడీవో బివి రవికుమార్ పాల్గొని ఫిర్యాదు దారితో సమస్యలపై మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి నాలుగు పెరిగే దరఖాస్తులు అందాయని తాహసిల్దార్ శ్రీనివాసరావు చెప్పారు.

## రైల్వే ప్రయాణీకులు అవస్థలు..

ఎలమంచిలి, డిసెంబర్ 28, ప్రభాతవార్త





ఎలమంచిలి పరిసర ప్రాంత ప్రజలకు నిత్యం వేలాదిమంది గా ప్రయాణించే రైల్వే స్టేషన్ కొన్ని నెలలుగా ఆధునీకరణ పనులను చేపట్టారు. ఈ పనుల్లో భాగంగా ప్రయాణికులకు ఉపయోగపడే టాయిలెట్స్ తొలగించారు. దీనివలన దూర ప్రాంతాల నుండి ఎలమంచిలి స్టేషన్కు వచ్చి ఇక్కడ నుండి ప్రయాణం చేసే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు వెంటనే స్పందించి ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులు నిరసన



నక్కపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

జిల్లా గాలివీడు మండల పరిషత్ అధికారి జవహర్ బాబు పై జరిగిన దాడిని ఖండిస్తూ ఏపీ పంచాయతీ రాజ్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి, నక్కపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెందుకూరు సీతారామ రాజు ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఆందోళన చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు దాడి చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మండల పరిషత్ ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులు ఇన్చార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శులు నర్సింగరావు, నరసింహరాజు, మూర్తి తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ: మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

నక్కపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

నక్కపల్లి జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని లారీ ఢీకొట్టిన ప్రమాదంలో మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందాడు ఎస్సై సన్నీ బాబు తెలిపారు ఎస్సై సన్నీ బాబు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. రెసిడెన్షియల్ పాఠశాల సమీపంలో ఈ మతిస్థిమితం లేని వ్యక్తిని ఢీకొట్టిన ప్రమాదంలో అక్కడక్కడ మృతి చెందాడు. వాహనం కోసం గాలింపు చర్యలు చేపట్టామని, మృతి చెందిన వ్యక్తి 50 సంవత్సరాలు వయసు ఉంటుందని, ఆచూకీ కోసం 78 గంటల పాటు 50 పడకల ఆసుపత్రిలో అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు

## జాతీయ రహదారిపై భారీ ట్యాంకర్..!

నక్కపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

నక్కపల్లి జాతి రహదారిపై భారీ పొడవు గలిగిన ట్యాంకర్ ను చూసిన వాహనదారులు ఆశ్చర్యానికి గురయ్యారు. విశాఖపట్నం నుండి విజయవాడ వైపు వెళ్తున్న ఈ వాహనం వెనుక పలు వాహనాలు వెళ్లడానికి వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.



## ఉద్యోగుల సమాఖ్య ఉమ్మడి విశాఖ-జిల్లా 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



పాడేరు,డిసెంబర్28,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ బోధనేతర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఉమ్మడి విశాఖ జిల్లా 2025- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం పాడేరు జూనియర్ కళాశాలలో నిర్వహించారు. అల్లూరి జిల్లా పాడేరు బోధనేతర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య సంఘ సభ్యులు కోరిక మేరకు పాడేరులో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల అసోషియేషన్ విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎస్ వి రమణ,రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత తెలుగునాడు ఇంటర్మీడియేట్ ఎంప్లాయ్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,పాడేరు ప్రిన్సిపాల్ కె.కొండన్న దొర తదితరులు చేతుల మీదుగా క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బోధనేతర ఉద్యోగులు ముఖ్య అతిథులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల అసోషియేషన్ విశాఖ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎన్. మురళీ మోహన్,సభ్యులు పాల్గొన్నారు.

## ముంపు భాధితుల సమస్యలు పరిష్కరించండి..

పాడేరు,డిసెంబర్28, ప్రభాతవార్త



పోలవరం ప్రాజెక్ట్ ముంపు బాధితుల భూ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్, చింతూరు ఆర్ అండ్ ఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల భూ సమస్యలు పరిష్కారం గూర్చి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చింతూరు డివిజన్లోని కూనవరం, చింతూరు, ఏటపాక, విఆర్ పురం మండలాలకు సంబంధించిన పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ల్యాండ్ టు ల్యాండ్ ఏర్పాటు చేసే విధంగా వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న భూములను రైతులకు చూపించాలని సూచించారు. దేవీపట్నం మండలంలోని పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ కాలనీలకు సంబంధించిన బాధితులకు స్మశాన వాటికలు ఉన్నది లేనిది గుర్తించి భూ సేకరణ చేయాలని, అందులో స్మశాన వాటికల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా గిరిజనేతరులకు గోకవరంలో భూములు కేటాయింపు దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె ఆర్. కల్పశ్రీ, ఆర్ అండ్ ఆర్ స్పెషల్ కలెక్టర్ సరళ వందనం, చింతూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, వేదవల్లి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి డంపింగ్ యార్డ్ లో బోరు ప్రారంభం..

చింతపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త



చింతపల్లి మేజర్ పంచాయతీ డంపింగ్ యార్డ్ లో స్థానిక సర్పంచ్ దురియ పుష్పలత చేతుల మీ దగ్గర ఎంపీపీ కోరాబు అనూష దేవి బోరును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మండల పరిషత్ నిధులతో 10 బోర్లు వేయ దానికి నిర్ణయించామన్నారు. దీనిలో భాగంగానే డంపింగ్ యార్డ్ లో బోరును వేయడం జరిగిందన్నా రు. రాబోయే కాలంలో మంచి నీటి ఎద్దడి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున బోరుబావిని ప్రజలంద‌రూ నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడిగిన వెంటనే బోరును మంజూ రు చేసిన ఎంపీపీకి సర్పంచ్ పుష్పలత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ నాజరవల్లి, పెదపూడి మధు, పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్, గుమస్తా అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

పాడేరు,డిసెంబర్28, ప్రభాతవార్త



ఎవరికీ అందని అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కెజిబివి నూతన అధ్యాపకులకు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హితబోధ చేసారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన 42 మంది భోధన, భోధనేతర సిబ్బందికి నియామక పత్రాలను కలెక్టర్ తన చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎంపికైన సిబ్బంది వారు పని చేస్తున్న గ్రామాల్లోనే నివాసం ఉండాలని, అంకిత భావంతో విద్యా బోధన గావించాలని సూచించారు. అనేక పాటశాలలలో విద్యార్థులకు కనీసం రాయటం చదవటం కూడా రాదనీ, అన్ని పాటశాలల్లో బేస్ లైన్ పరీక్షలు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులను గుర్తించడం జరిగిందని, అటువంటి వారిపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఉన్నతులుగా తీర్చి దిద్దాలని సూచించారు. కెజిబివి పాటశాలల్లో ఖాళీగా ఉన్న మూడు ప్రిన్సిపాల్ పోస్టులు, తెలుగు, ఇంగ్లిష్, లెక్కలు, పిఎస్, ఎన్ఎస్, సోషల్ విభాగాలలో ఖాళీగా ఉన్న 20 సిఆర్టి పోస్టులను, ఇంగ్లిష్, లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, సివిక్స్ విభాగాలలో ఖాళీగా ఉన్న 14 పోస్టులను, నాలుగు అకౌంటెంట్, ఒక వార్డెన్ పోస్టులను భర్తీ చేస్తూ అర్హత సాధించిన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యంత పారదర్శకంగా నియామకాలు చేపట్టడం జరిగిందని స్పష్టం చేసారు. ఉపాధ్యాయులలో నాయకత్వ లక్షణాలు మెరుగుకు అవసరమైన శిక్షణలు అందజేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి జి.సూర్యకుమారి, నూతన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ బెంచీల వితరణ..

చింతపల్లి,డిసెంబర్ 28, ప్రభాతవార్త.



తన తండ్రి మడగల ఆనందరావు జ్ఞాపకార్థం కుమార్తె జ్యోతి, అల్లుడు నమ్మి సూర్యనారాయణ5 సిమెంట్ బెంచీలను శనివారం వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి మడగల ఆనందరావు స్థానిక తహసిల్దార్ కార్యాల యంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్గా సుమారు 30 ఏళ్లు పనిచేశారన్నారు. మైదాన ప్రాంతానికి బదిలీ కావడంతో అక్కడ అనారోగ్య కారణంతో మృతి చెందారని చెప్పారు. వారి జ్ఞాపకార్థంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెండు బెంచీలు, స్థానిక ఆసుపత్రిలో రెండు బెంచీలు, ముత్యాలమ్మ ఆలయంలో ఒక బెంచి వితరణగా ప్రజలు కూర్చునేందుకు ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుష్పలత, జ్యోతి, సత్తిబాబు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పి.హెచ్.సిల్లో ప్రసవాలు సంఖ్య మెరుగుపర్చరూ..

రాజవొమ్మంగి, డిసెంబరు 28, ప్రభాతవార్త



ప్రభుత్వాలు మారుతున్నా ప్రభుత్వ ఆసుపత్రిల్లో కనీస ప్రసవాలు జరగటం లేదు. గిరిజన సంతతి అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు తగ్గించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవానికి ముందు బర్త్ వెయి టింగ్ హాలులో చేరి సురక్షిత ప్రసవాంతరం తల్లిబిడ్డలను వాహనంలో ఇంటికి చేర్చడం జరిగేది. ప్రసవానికి చేరినప్పటి నుండి ఇంటికి చేరే వరకూ ప్రభుత్వం ద్వారా భోజన సౌకర్యం, నగదు ప్రోత్సవాహాన్ని ఇవ్వడం కొనసాగేది. రాజ వొమ్మంగి మండలంలో రాజవొమ్మంగి, జడ్డంగి, లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయి. రాజ వొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే బర్త్ వెయిటింగ్ హాల్ సౌకర్యం ఉంది. జడ్డంగి, లాగరాయి ఆసుపత్రుల్లో బర్త్ వెయిటింగ్ హాలు లేనప్పటికీ ప్రసవాలు జరిగేవి. జడ్డంగి, లాగరాయి ఆసుపత్రుల్లో నేడు బర్త్ వెయిటింగ్ హాలు లేదని రిఫర్ చేయడంతో నాలుగో వంతు ప్రసవాలు కూడా జరగటం లేదు. రాజవొమ్మంగి పి.హెచ్.సి లో సౌకర్యం ఉన్నా అక్కడ కూడా కనీస లక్ష్యం కు కను చూపు మేరలో లేదు. ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా ఉండే గిరిజనులు తల్లిబిడ్డ సంరక్షణకు లక్షలు వెచ్చించాల్సి వస్తుంది. మూడు ఆసుపత్రిలో ప్రసవ అధికారిక గణాంకాలు ఇలా ఉన్నాయి. 2022..23 సం. నుండి 2024 డిసెంబరు వరకూ మూడు పి.హెచ్.సిల పరిధిలో 1596 మంది నమోదు కాగా ప్రభుత్వ ఆసు పత్రుల్లో 472 ప్రసవాలు జరిగాయి. రాజవొమ్మంగి పి.హెచ్.సి లో గర్భిణీ నిపుణులు లేకపోవడం, అత్య వసర బ్లడ్, అపరేషన్ థియేటర్ సౌకర్యం అందుబాటులో లేదన్నారు. ప్రమాద కర లక్షణాలు గల ప్రసవా లు నిర్వహించు ఇన్ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలతో ప్రసవాలు సంఖ్య తగ్గుతుం దని అన్నారు. మొదటి కాన్పు, హైరిస్క్ ప్రసవాలను ముందుగా రిఫర్ చేయాల్సి వస్తోందని వెల్లడించారు. ఇటీవల కమీషనర్తో రంపచోడవరంలో జరిగిన సమావేశంలో సమస్యలు, సౌకర్యాలపై తెలిపామన్నారు.

## లవ్ అండ్ కేర్ మినిస్ట్రీస్ సేవలు అద్వితీయం..



హుకుంపేట ,డిసెంబర్ 28, ప్రభాతవార్త:

అవ్వ తాతలకు లవ్ అండ్ కేర్ మినిస్ట్రీస్ వారు అందిస్తున్న సేవలు అద్వితీయమని అరుకు ఎమ్మెల్యే రేగం మత్స్యా లింగం కొనియాడారు. శనివారం మండలంలో సూకురు మరియు భీమవరం పంచాయతీలలో గల సుమారు 150 మంది అవ్వ తాతలకు రగ్గులు తన చేతులు మీదుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పేదరికంలో ఉన్న అవ్వ తాతలకు ప్రతి సంవత్సరం లవ్ అండ్ కేర్ మినిస్ట్రీస్ వారు రగ్గులు పంపిణీ కార్యక్రమాలు చేపడుతూ, మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. చలికాలం దృష్టిలో పెట్టుకుని రగ్గులు పంపిణీ తన చేతుల మీద పంపిణీ కార్యక్రమం చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న స్వచ్ఛంద సంస్థల కు సైతం తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. తాను ప్రజల మనిషినని ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచేస్తానని తన ఇంటి తలుపులు ఏ సమయానికైనా తెరిచే ఉంటుందని సమస్యలు ఉంటే తనతో నేరుగా కలుసుకొని తెలియ పరచాలని కోరారు. అదే విధంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు తెలియపరచగా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ధనసాని సత్యవతి, నైని సన్నిబాబు, వైయస్సార్ సిపి నాయకులు రేగం శివరామకృష్ణ ,కాపు మధు, మురళి, సూర్యం లవ్ అండ్ కేర్ ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో రైతన్నల భూ సమస్యల దరఖాస్తుల వెల్లువ

వి.ఆర్.పురం,డిశంబర్ 28, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామసభల్లో రైతుల నుండి దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. శనివారం మండలంలోని రేఖపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల అన్నవరం, ఉమ్మడివరం గ్రామాల్లో తహసీల్దార్ సరస్వతి అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా తాసిల్దార్ సరస్వతి మాట్లాడారు. రెవెన్యూ సదస్సులను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏళ్ళ తరబడి పరిష్కారానికి నోచుకోని, భూ సమస్యల పరిష్కారం కోసమే ఈ రెవిన్యూ సదస్సులని ఆమె వెల్లడించారు. తమ ఆధీనంలోని సాగు భూములకు సంభందించి,ఎలాంటి సమస్యలున్నా దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో పాల్గొన్న గిరిజన రైతులు, పట్టాల మార్పిడిల కొరకు,అసైన్మెంట్ భూములకు పట్టాల కొరకు, కొత్త రేషన్ కార్డుల కొరకు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, ఆర్.ఐ మడకం.రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యాదర్శి బురకా.కన్నారావు, నియోజక వర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరకా సూర్యప్రకాష్ రావు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్, ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ కో.ఆర్డినేటర్ నెరుపాటి.రవి, స్థానిక గిరిజనులు పాల్గొన్నారు.

## జిల్లాలో 72 ఆసుపత్రులకు రూ.77.68లక్షలు నిధులు..



రాజవొమ్మంగి, డిసెంబరు 28, ప్రభాతవార్త

జిల్లాలో గల 72 ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.77.68 లక్షలను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ శనివారం విడుదల చేయడం జరిగిందని జిల్లా వైద్యాధికారి డా.సి.జమాల్ భాషా తెలిపారు. జిల్లాలో 64 పి.హెచ్.సి లకు ఒక్కో పి.హెచ్.సికి.రూ 87 వేలు, అరకు, చింతపల్లి, రంపచోడవరం ఏరియా ఆసుపత్రుల కు ఒక్కో ఆసుపత్రికి రూ.2.50 లక్షలు, చింతూరు, అడ్డతీగల, ముంచింగుపుట్టు, కూనవరం, వై.రామ వరం సి.హెచ్.సి లకు ఒక్కో దానికి రూ.2.50 లక్షలు నిధులను జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో అత్యసవర సేవలకు ఆసుపత్రి కమిటీ తీర్మానంతో నిధులు ఖర్చు చేయాల్సి ఉందని అన్నారు.

## 46 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, డిసెంబరు 28, ప్రభాతవార్త



వాతంగి పంచాయితీ ఓకుర్తి, ఓగిపాలెం గ్రామాల్లో శనివారం జడ్డంగి పి.హెచ్.సి వైద్యాధికారిణి డా.యామిని ప్రియ పర్యవేక్షణలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. 46మందికి యం.ఎల్.హెచ్.పి.లక్ష్మి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి.లక్ష్మి, హెచ్.వి.చిన్నయ్యమ్మ, ఏ. ఎన్. యం.లీలావతి, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలి..





పాడేరు,డిసెంబర్28,ప్రభాతవార్త

పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలనీ జిఓ నెం. 77 ను రద్దు చేయాలనీ ఈనెల 30న విజయవాడ లో జరిగే పోరు దీక్షలో విద్యార్థినీ, విద్యార్థులు తరలివచ్చి విజయవంతం చేయాలనీ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్ మీడియా సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ప్రభుత్వాలపై ఆధారపడి చదువుకొంటున్నారు. గత 5 సంవత్సరాల క్రితం వరకు ప్రభుత్వం నుంచి అన్ని ప్రోత్సాహకాలు అందేవన్నారు. కాస్మోటిక్స్, స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, అన్ని అందేవన్నారు. కానీ గత 5 సంవత్సరాల నుంచి స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయకపోవాడం వల్ల ఎంతోమంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపేసి కూలీపనులు చేసుకుంటూ నిరుద్యోగులుగా మారిపోతూ దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. గిరిజన వసతి గృహల్లో హెల్త్ వాలంటీర్స్ నియమించకపోవడం వల్ల వారికి సరైన వైద్యం అందకపోవడంతో అనారోగ్య బారిన పడి, మృత్యువాత పడుతున్నారన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేసి చేయాలన్నారు. ప్రతి గిరిజన హాస్టల్లో హెల్త్ వాలంటీర్స్ లను నియమించి విద్యార్థినీ, విద్యార్థుల మరణాలు అరికట్టాలన్నారు. పీజి, ఇంజినీరింగ్ ఆపై చదువులు చదువుతున్న విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు పరచాలన్నారు. ఇంకా అనేక స్టూడెంట్స్ ఎదురకొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలనీ ఈ నెల 30న విజయవాడలో రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పోరు దీక్ష చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి. కృష్ణరావు, సహాయ కార్యదర్శి జి. తనీష్, సౌజన్య, వి. దేవి, వి. సునీత, మంగ, చంటి, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు


రాజవొమ్మంగి, డిసెంబరు 28, ప్రభాతవార్త



మండలం లోగల అనంతగిరి గ్రామంలో శనివారం జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త యం.విజయ్ భాస్కర్ పాల్గొని కేక్ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసుక్రీస్తు సర్వలోక రక్షకుడని అన్నారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమన్నారు. ఎమ్మెల్యే దంపతులను పలువురు సాలువాలను కప్పి పుష్ప గుచ్చాలను అందించి సత్కరించారు. అనంతరం ఆత్మీయ విందు జరిగింది. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జిల్లా యం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు మోర్త బుజ్జి, కూటమి శ్రేణులు, దైవజనులు, క్రైస్తవ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

## విధుల్లో కొనసాగించే వరకు పోరాటం..

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 28, ప్రభాతవార్త



గ్రామ ,వార్డు వాలంటీర్లను ప్రభుత్వం విధుల్లో తీసుకొని కొనసాగించే వరకు పోరాటం సాగించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్బి పోతురాజు పిలుపునిచ్చారు. స్థానిక మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ జంక్షన్ వద్ద మండలంలోని గ్రామా వాలంటీర్లు రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా తమని విధులో తీసుకొని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ 10వేలు వేతనం చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని బకాయి వేతనాలు చెల్లించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాలంటీర్లను కొన సాగించి రూ10 వెలు వేతనం చెల్లిస్తానని హామీనిచ్చి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వారిని పట్టించుకోకపోవడం సరికాదు అన్నారు. గత ప్రభుత్వం వారికి రూ 5వేలు చెల్లించి వెట్టి చాకిరి చేయించుకోగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వారిని రెన్యువల్ చేసి విధుల్లో తీసుకోకపోవడం విచారకరమన్నారు. వాలంటీర్లు అందరూ ఐక్యమత్యం నుండి తమని విధుల్లో తీసుకునేంతవరకు పోరాటం కొనసాగించాలని చెప్పారు. తక్షణమే పుటమి ప్రభుత్వం స్పందించి వాలంటీర్లను విధులు తీసుకొని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. గ్రామ వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడు బి విజయ్ కుమార్, నాయకులు ఎస్ నాగేశ్వరరావు ,కామరాజు, మండలంలో నుంచి వాలంటీర్లు పాల్గొన్నారు.




## దళారులకు అమ్మొద్దు.. కాఫీ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాం..

పాడేరు,డిసెంబర్28,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా అనంతగిరి మండలం ఎగువ శోభ పంచాయతీలో మర్దగూడ.బీస్ పురం. గ్రామంలో మాజీ మంత్రి జీసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు ఎగువ శోభ పంచాయతీ బీసుపురం మర్దగూడ గ్రామాల్లో పర్యటించి రైతులతో సమావేశమై కాఫీ దిగుబడి చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జిసిసి చైర్మన్. కిడారి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజనులు పండిస్తున్న కాఫీ పంటలకు కచ్చితంగా గిట్టుబాటు ధర కల్పిస్తామని పాచిపెంట కేజీ 320 రూపాయలు చెల్లిస్తామని. చెర్రీ 170 రూపాయలు చెల్లి%ౌ

## సర్వసభ్య సమావేశ వేదికలో మాట్లాడుతున్న ప్రజా ప్రతినిధులు

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 28,ప్రభాతవార్త



మండల అభివృద్ధికి ప్రగతి నివేదికకు మూడు నెలలకు జరిగే సర్వసభ్య సమావేశంలో కిందిస్థాయి శాఖల సిబ్బంది హాజరవ్వడంపై ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ఈశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. గ్రామాల ప్రగతి నివేదికతోపాటు, అభివృద్ధికి అజెండగా నిలిచే సమావేశంలో తూతూ మాత్రంగా అధికారులు హాజరవ్వడం సరికాదని ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు. అధికారుల తీరులో మార్పు రాకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని ప్రజా ప్రతినిధులు హెచ్చరించారు. మండల అధికారిగా ఉన్న ఎంపీడీఓ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని పట్టుబడ్డారు. ఎంపీడీఓ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీపీ ఈశ్వరి మాట్లాడ్లారు. కొర్రా, కొర్రాయి పంచాయతీల్లో ప్రతిపాదించిన పనులు అమలు కావడం లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ కనెక్ట్ పనులు నిలిచిపోయాయని పనులు పునఃప్రారంభమ య్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీరోడ్లు, డ్రైనేజీలు, తాగునీటికి నిధులు వెచ్చించనున్నామని చెప్పారు. అధికారుల తీరు మార్చుకోవాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆమె హెచ్చరించారు. జడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, ఉప ఎంపీపీలు ఆనందరావు, లలిత, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల వివక్షతను అరికడదాం..

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 28 ప్రభాతవార్త



సమాజంలో మహిళల పట్ల వివక్షతను అరికట్టేందుకు సమన్వయంతో అధికారులు కృషి చేయాలని జిల్లా ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసు కమిటీ ఛైర్మన్ రమేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయ సమావేశ మందిరం లో విధన్ సే సమాధాన్ మహిళ న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యాన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్న ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడ్లారు. మహిళలు గృహహింసకు గురి కాకుండా చూడాలన్నారు. మహిళలపై అఘాయిత్యాలు, సంఘటనలను అరికటాలన్నారు. మహిళ చట్టాలు పగడ్బందిగా అమలయ్యేలా కృషి చేయాలన్నారు. మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాలు చేరవ చేయాలని చెప్పారు. గిరిజన ప్రాంతంలోని గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా చొరవ చూపి వారి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత అధికారులపై ఉందన్నారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సాహన్నివ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఐసీడీఎస్ జిల్లా పీడీ సూర్యలక్ష్మి, ఎంపీడీఓ ప్రేమ్కుమార్, ఎస్సై పాపినాయుడు, సీడీపీవో నీలిమ, న్యాయవాది మురళిపట్నాయక్, అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్లపై ప్రభుత్వ వైఖరి సరికాదు

గూడెంకొత్తవీధి,డిసెంబర్ 28, ప్రభాతవార్త



అబద్ధపు హామీలతో కూటమి ప్రభుత్వం వాలంటీర్లకు అన్యాయం చేసి రోడ్డుపాలు చేసిం దని వాలంటీర్ల సంఘం అధ్యక్షుడు ముక్కలి గిరి అన్నారు.శనివారం మండల కేంద్రంలో వాలంటీర్లతో నిరాహార దీక్ష చేపట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే వాలం టీర్లను కొనసాగిస్తూ పదివేల రూపాయలు జీతమిస్తామని నమ్మబలికారని ఆరు నెలల కూటమిపాలనలో వాలంటీర్ల ఊసే లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు.వాలంటీర్లుగా ప్రజలకు అనేక సేవలందించామని పాలన వ్యవస్థలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా ఉండే తమపై ప్రభుత్వం వేటు వేయడం తగదన్నారు. ప్రజలకు సులభతరంగా ప్రభుత్వ పథకాలు ఇతర సంక్షేమ సంబంధిత సేవలు అందించేం దుకు వాలంటీర్లే కీలకమని కూటమి ప్రభుత్వం తక్షణమే వాలంటీర్లను విధులలో తీసుకొని తమ డిమాండ్లపై పునరాలోచన చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సిఐటియు నాయకులు గడుతూరి సత్యనారాయణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అరుణ్ కుమార్ వాలంటీర్లకు సంఘీ భావంగా దీక్ష చేపట్టారు.వాలంటీర్లను అబద్ధపు హామీల పేరిట కూటమి ప్రభుత్వం మోసగించిందని తక్షణమే వాలంటీర్లను విధుల్లోకి తీసుకొని ప్రజలకు సులభతరమైన పాలన అందించాలని డిమాండ్ చేశారు. 16 పంచాయితీల వాలంటీర్లు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపు పాపం.. జగన్ దే

అనంతగిరి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



అనంతగిరి మండల కేంద్రంలో విలేఖర్లతో మాట్లాడిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ గత వైసిపి ప్రభుత్వం పై ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్ర విభజన తర్వాత 22.5 మిలియన్ యూనిట్ల లోటుతో 2014లో చంద్రబాబు పాలన ప్రారంభమయ్యింది. 2019లో టీడీపీ ప్రభుత్వం మిగులు విద్యుత్ను జగన్ రెడ్డి చేతిలో పెట్టడం జరిగింది. ౖ మిగులు విద్యుత్ పాలన ప్రారంభించి ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ వనరులున్న రాష్ట్రంలో నేడు ప్రధాన కారణం ముమ్మాటికి జగన్ రెడ్డి అవినీతి, కక్షసాధింపు విధానాలే కారణం. 5 ఏళ్లలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం మోపారు. జగన్ రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్లపై దాడిచేసి ధ్వంసం చేశారు. చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వల్ల 7 వేల మెగావాట్లు తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కొల్పోవడం జరిగింది. అలా కాకుండా వారిని ప్రోత్సహించి ఉంటే వారి అనుభవంతో మరో 10 వేల మె.వా ప్లాంట్లను ఈపాటికే ఉత్పత్తిలోకి తెచ్చి ఉండేవారు. దీని వల్ల రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు రావడమే కాకుండా మిగులు విద్యుత్ రాష్ట్రంలో నేడు ఉండేది. ఇతర రాష్ట్రాలకు అమ్ముకొని లాభపడి ఉండేది మనరాష్ట్రం. పోలవరం జలవిద్యుత్ కేంద్రం 2021కే పూర్తి చేయకపోవడం వల్ల రూ.4,737 కోట్ల నష్టం జెన్ కో విద్యుత్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయిరెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గు కారణం ఉంది. నాణ్యమైన బొగ్గు తగినంత నిల్వ పెట్టుకోనందుకు విద్యుత్ ఉత్పత్తి తగ్గింది. విద్యుత్ సంస్థలపై 49 వేల కోట్లకు పైగా అప్పు చేసినా ఒక కొత్త విద్యుత్ ప్లాంటును నిర్మించలేదు. నిర్మాణం పూర్తి అయి విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న కృష్ణపట్నం, వీటీపీఎస్ లను సకాలంలో ప్రారంభించలేదు. దీన్ని కారణంగా చూపి విద్యుత్ కొరతను కావాలని సృష్టించి కమిషన్ల కోసం బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్ను కొనుగోలు చేయడం వల్ల రూ.2700 కోట్లు నష్టం వచ్చింది. ట్రాన్స్ ఫార్మర్లు, స్మార్ట్ మీటర్లు లాంటి విద్యుత్ పరికరాలను కమిషన్లకోసం అధికరేట్లకు కొనుగోలు చేయడం వల్ల వేల కోట్ల నష్టం వచ్చింది అని గత వైసిపి ప్రభుత్వం పై రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుజ్జి బాబు ప్రధాన కార్యదర్శి ఆనందరావు మాజీ ఎంపీటీసీ దొన్ను క్లస్టర్ ఇంచార్జీ లు జోగులు నిర్మల యూనిట్ ఇంచార్జీ లు లక్ష్మణరావు టీడీపీ నాయకులు జగన్ చిరంజీవి తదితరులు ఉన్నారు

## శ్రీప్రకాష్ వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ

పాయకరావుపేట డిసెంబర్ 28, ప్రభాతవార్త



వ్యాపార దిగ్గజం రతన్ టాటా జయంతి సందర్భంగా శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల 2025 వార్షిక కేలండర్‌ను ఆవిష్కరించడం ఆనందదాయకమని హోమ్ మంత్రి వంగలపూడి అనిత అన్నారు.స్థానిక శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న హోమ్ మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ సహా జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎ.కల్యాణి, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గోవిందరావు, శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ ప్రకాష్ తదితరులు ఈ మేరకు వార్షిక క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ టాటా కుటుంబం ఆధునిక భారత దేశానికి నిజమైన నిర్మాతలని తెలిపారు. భారతదేశపు మొట్ట మొదటి అంతర్జాతీయ విమానయాన సంస్థ సహా ఎయిర్ ఇండియాను పరిచయం చేయడమే కాకుండా టాటా కుటుంబం వ్యాపారం ఒక దేశ ప్రగతితో పాటు అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతోందని నిరూపించారన్నారు. ఉద్యోగాలు సహా సంపదను సృష్టించడమే కాకుండా ఉన్నత విలువలతో సమాజం పట్ల శ్రద్ధతో నడిపించడానికి ఇతరులను కూడా అనేక అంశాలలో ప్రేరేపించారని తెలిపారు. దేశ నిర్మాణ స్ఫూర్తి భారత దేశానికి గర్వకారణమని హోం మంత్రి అనిత అన్నారు. సామాజిక బాధ్యతతో పాటు భారత దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించే ఉద్దేశ్యంతో వ్యాపారాన్ని మిళితం చేసిన ఘనత టాటా కుటుంబానికే దక్కుతుందన్నారు. ఈ సంవత్సరం క్యాలెండర్‌ను శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలు టాటా కుటుంబ నేపథ్యంతో రూపొందించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యా సంస్థ సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ రతన్ టాటా అపురూపమైన వారసత్వాన్ని అభినందిస్తూ మెరుగైన భవిష్యత్తును నిర్మించడానికి అవిశ్రాంత ప్రయత్నాలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆయనకు ఘన నివాళులర్పించారు. ఇందులో భాగంగానే వచ్చే 2025 సంవత్సరం క్యాలెండరు రూపొందించినట్లు విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు.

## విద్యాసంస్థలు ర్యాంకుల కాకుండా సృజనాత్మకత పై దృష్టి సారించాలి..

మాకవరపాలెం డిసెంబర్ 28 ప్రభాతవార్త



విద్యాసంస్థలు విద్యార్థుల ర్యాంకులు కోసం కాకుండా సాంకేతికపరమైన ప్రదర్శన ద్వారా సృజనాత్మక, మంచి ఆలోచన ప్రేరేపించే విధంగా పనిచేయాలని మానసిక శాస్త్రవేత్త,మోటివేటర్ శ్రీమతి విజయలక్ష్మి( ఆల్ ఇండియా రేడియో) అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక అవంతి పాలిటెక్నిక్,ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో సృజన 2,24 సృజనాత్మక సాంకేతిక ప్రదర్శన ముగింపు కార్యక్రమం జరిగింది. అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సి,మోహన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెండవ రోజు ముఖ్యఅతిథిగా హాజరైన విజయలక్ష్మి సృజన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు సోషల్ మీడియాకు బానిసలు కాకుండా అనుకున్న లక్ష్యాలు సాధనకు, నూతన ఆలోచన చేయాలన్నారు. కార్యక్రమంలో మెకాట్రానిక్స్ ఎమ్మెస్ ఎంఈ ప్రొఫెసర్ మురళీకృష్ణ మాట్లాడుతూ విజయాలు సాధించాలంటే విద్యార్థులు నైపుణ్యంతో పాటు సృజనార్థకతను పెంపొందించుకోవాలన్నారు. సాంకేతిక నమూనా కార్యక్రమం ద్వారా నూతన పోకడలను అన్వేషించాలని సూచించారు. అవంతి కళాశాల ప్రిన్సిపల్ సి మోహన్ రావు మాట్లాడుతూ సాంకేతిక విద్య వలన విద్యార్థులకు అభివృద్ధి సాధ్యమని, ప్రస్తుత తరుణంలో సాంకేతిక పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగించే క్రమంలో భాగంగానే సృజన2-24 సాంకేతిక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవంతి పాలిటెక్నిక్,ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సాంకేతిపరమైన పరిజ్ఞానం అందించేందుకు విద్యార్థులకు గతంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలుగు తీసేందుకు వివిధ రంగాలలో నిష్ణాతులైన అనుభవం సంపాదించిన వ్యక్తులచే అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్యం శెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో ఇటువంటి సృజనాత్మక,సాంకేతిక నమూనా ప్రదర్శన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సాంకేతిక పథకంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, కార్యక్రమంలో బహుమతుల సాధించని విద్యార్థులు నిరుత్సాహపడవలసిన అవసరం లేదన్నారు. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడమే విజయానికి తొలిమెట్టుగా ప్రతి విద్యార్థి భావించాలన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ రావు మాట్లాడుతూ రెండు రోజుల సృజన కార్యక్రమాలలో పాల్గొన్న పాఠశాల,కళాశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని,సాంకేతిక నమూనాలు పోటీ తత్వంతో ప్రదర్శించడం జరిగిందన్నారు. రెండు రోజుల సృజనాత్మ కార్యక్రమంలో అవంతి పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విభాగాధిపతులు అధ్యాపకులు, అవంతి పరిపాలనాధికారి డానియల్ రాజు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## డిబేట్ పోటీల్లో శ్రీ లేఖ ముందంజ

చోడవరం, డిసెంబర్ 28, ప్రభాతవార్త



అనకాపల్లి శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో 'హిందూ సాంప్రదాయాలు-పండుగలు-వాటి విశిష్టత' అనే అంశంపై జరిగిన జిల్లాస్థాయిలో నిర్వహించిన డిబేట్ పోటీల్లో చోడవరంనకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని చి. ఉపాధ్యాయుల శ్రీలేఖ ప్రథమ బహుమతి పొందింది. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు స్థానికులు ఆ విద్యార్థిని అభినందించారు.

## సాంకేతిక ప్రదర్శనలో పాల్గొనడమే విద్యార్థి తొలి విజయం

మాకవరపాలెం డిసెంబర్ 28 ప్రభాతవార్త

అవంతి పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 2,24 సాంకేతిక నమూనా ప్రదర్శన కార్యక్రమములో పాల్గొనడం విద్యార్థుల విజయానికి తొలిమెట్టుగా ప్రిన్సిపాల్ సి. మోహన్ రావు అభివర్ణించారు. ఈ మేరకు శనివారం స్థానిక అవంతి పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగిన సాంకేతిక నమూనా ప్రదర్శన కార్యక్రమం ముగింపు జరిగింది. రెండు రోజుల ప్రదర్శనలు వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు ప్రకటించారు. వివిధ అంశాలలో బహుమతులు సాధించిన విద్యార్థులను, నమూనా ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడారు. బహుమతులు సాధించిన విద్యార్థులే కాకుండా, ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరూ తమ విజయానికి పునాదిగా భావించాలని ప్రిన్సిపాల్ అన్నారు. రెండు రోజుల సృజన సాంకేతిక నమూనా ప్రదర్శనలో భాగంగా పాఠశాల విద్యార్థుల ప్రదర్శనలో ప్రథమ బహుమతి: నమూనా స్మార్ట్ ఆర్మీ టూల్ స్టాఫ్(జడ్పీహెచ్ స్కూల్ గిడుతూరు) ద్వితీయ బహుమతి లేజర్ సెక్యూరిటీ సిస్టం( శ్రీ విద్యాంజలి స్కూల్ నర్సీపట్నం%శీ%) సాధించారు. పాలిటెక్నిక్ విద్యార్థి విభాగంలో ప్రథమ బహుమతి డ్రైవ్ హార్వెస్టింగ్ (ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నర్సీపట్నం) ద్వితీయ బహుమతి, "డ్రైవర్ ఎన్ టి స్లీప్ డిటెక్టర్( ఆర్ ఇ సి ఎస్ కసింకోట) పాలిటెక్నిక్ విద్యార్థుల పత్రిక ప్రదర్శన విభాగంలో ఎక్స్ప్లోరింగ్ ఫ్యూచర్ %ఖతీడజతీ%, ( ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పెందుర్తి ) ద్వితీయ బహుమతిగా సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్( అవంతి పాలిటెక్నిక్ మాకవరపాలెం) సాధించినట్లు ప్రకటించారు. ప్రథమ బహుమతికి రూ, 10వేలు ద్వితీయ బహుమతికి 5వేలు తృతీయ బహుమతి చొప్పున విజేతలకు అందజేశారు. రెండు రోజులపాటు జరిగిన సాంకేతిక ప్రదర్శనలో వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 1900 మంది విద్యార్థులు పాల్గొని 102 నమూనా ప్రదర్శించారు. రెండవ రోజు కార్యక్రమంలో పాల్గొన్న అతిధులకు కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రావు సాలువతో సత్కరించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు అవంతి పరిపాలనాధికారి డానియల్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలోనే భూ సమస్యలు పరిష్కారం

మాకవరపాలెం డిసెంబర్ 28 ప్రభాతవార్త



భూసమస్యల పరిష్కారానికే రెవిన్యూ గ్రామ సభలని డిప్యూటీ తహసీల్దార్( సర్వే) కృష్ణమూర్తి అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని పెద్దిపాలెం గ్రామంలో రెవిన్యూ గ్రామసభ జరిగింది. కార్యక్రమం ఉద్దేశించి డిటి మాట్లా డుతూ రెవిన్యూ పరమైన సమస్యలకు గ్రామ సభలో పరిష్కారం జరుగుతుందన్నారు. రైతులు సాగు చేసే భూముల్లో రికార్డుల్లో వ్యత్యాసాలు ఉన్నా, అన్నదమ్ముల పంపకాలైన, కొత్తగా భూములను ఆన్లైన్ చేయించుకోవలసి ఉన్న గ్రామ సభలో అర్జీలు పెట్టుకోవాలన్నారు. అయితే రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి, శరవేగంగా పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పెద్దిపాలెం మాజీ సర్పంచ్ బొలెం సన్నీబాబు టిడిపి నాయకులు రుత్తల నానాజీ( నాని బాబు) వంటాకుల శ్రీరామ్ మూర్తి కైసర్ల కోటేశ్వరరావు పాల్గొనగా, స్థానిక గ్రామ రెవెన్యూ అధికారి సూర్య కుమారి వీఆర్వోలు సాంబశివరావు, రమణ సూర్యనారాయణ సచివాలయ సర్వే భాను గ్రామ రెవెన్యూ సహాయకులు నాగమయ్య పాల్గొన్నారు.

## జోగుంపేట కూడలిలో.. స్వచ్ఛత హి సేవా

గొలుగొండ డిసెంబర్ 28, ప్రభాతవార్త

స్వచ్ఛత హీ సేవా పరిసరాలకు పరిశుభ్రత ద్వారా జోగుంపేట కూడలిలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ద్వారా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అవగాహన కల్పిస్తూ ప్రతి శనివారం కార్యక్రమం చేపడుతున్నామని ఈఓపిఆర్ డి శ్రీనివాస్ అన్నారు. జంక్షన్‌లో రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన వ్యర్థాలను చెత్తను తొలగించి డంపింగ్ యార్డ్‌కు తరలించారు. ప్రజలంతా పరిసరాల పరిశుభ్రతపై మరింత అవగాహన పెంచుకోవాలని తద్వారా పరిశుభ్రతతో పాటు ఆరోగ్యవంతమైన జీవన విధానం అలవరతుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఎస్ అప్పారావు, టీవీ రమణ, కుమార్, రమణమ్మ, కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్యక్రమం కార్మికులు, కోఆర్డినేటర్ మాధవ సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## పంట నష్టాలపై వివరాలు సేకరణ

గూడెంకొత్తవీధి డిసెంబర్ 28 ప్రభాతవార్త



మండలంలో పంట నష్టాలను పరిశీలించి వివ రాలు సేకరించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్బిఎస్ నందు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమేష్ తెలిపారు. శనివారం జీకేవీది మండలంలో సిగినాపల్లి, పెద్ద జడమూరు,గూడెం పాతవీధి, పి కొత్తూరు గ్రామా లలో పంట పొలాలను సందర్శించి పరిశీలిం చారు. ఆకస్మికంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సేకరించిన వరి పంటను భద్రపరుచుకునేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.పంట నష్టపోయిన రైతులందరూ ఈనెల 31వ తారీకు వరకు పంట బీమా నమోదు ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు.పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి నివేదిక సమర్పించాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి ఆదేశించారు. వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సలహాలు సూచనలకై వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించాలని రైతులకు అవగాహన కల్పించారు. చింతపల్లి ఏడిఏ జాహ్నవి, వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అరకులో చలి ఉత్సవాలు విజయవంతానికి ప్రణాళిక ..

అరకులోయ, డిసెంబర్ 28, ప్రభాతవార్త



ప్రముఖ పర్యట కేంద్రమైన అందాల అరకులోయలో జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్న చలి ఉత్సవాలు విజయవంతానికి జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ తో కలిసి ప్రత్యేక ప్రణాళిక తయారు చేసినట్లు పాడేరు ఐటిడిఏ పిఓ వి అభిషేక్ తెలిపారు. దీనిలో భాగంగా శనివారం పిఓ అభిషేక్ అరకులోయ లో పర్యటించి అరకు ఉత్సవాలు ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ఎంపిక చేశారు . ఈ సందర్భంగా స్థానిక పర్యాటక శాఖకు చెందిన హరిత వ్యాలీ రిసార్ట్స్ లో విలేఖరితో ఆయన మాట్లాడారు. చలి ఉత్సవాలను జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీల్లో ఘనంగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక ప్రణాళికను తయారుచేసినట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న చలి ఉత్సవాలలో దేశంలో ఉన్న గిరిజనుల సాంప్రదాయాలను చూపించడానికి ప్రత్యేకంగా స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా గిరిజన కళాకారులు ప్రదర్శించే వివిధ డ్యాన్సులను ఉత్సవాల్లో ప్రదర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉత్సవాలు ప్రాంగణంలో స్టేజ్ ఏర్పాటు తో పాటు, ఏ ఏ స్టాల్స్ ఉండాలి, ఏ ఏర్పాట్లు చేయాలి అన్న దానిపై జిల్లా అధికారులు, డివిజనల్ స్థాయి పర్యాటక అధికారులు పర్యాటక క్యూ రేటర్లు, మండల స్థాయి అధికారులతో కలిసి ప్రణాళికను తయారు చేశామన్నారు. కాగా చలి ఉత్సవాలను విజయవంతం చేయడానికి ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ చైర్మన్ గా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారని, కమిటీలో ఇతర సభ్యులుగా తనతోపాటు , జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, డివిజనల్ స్థాయి పర్యాటక అధికారి, పర్యాటక క్యూరేటర్లు, మండల స్థాయి అధి కారులు ఉంటారని చెప్పారు. అదేవిధంగా అరకులోయ ను ప్లాస్టిక్ రహిత అరకులోయ గా తీర్చిదిద్దేం దుకు గాను చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీనికి పర్యాటకులు కూడా తమ బాధ్యతగా వ్యవహ రించాలని అన్నారు. అదే విధంగా అరకులోయలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సమావేశంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ అరకులోయలో మూడు రోజుల పాటు జరగనున్న చలి ఉత్సవాలను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.అందరి భాగస్వామ్యంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించనున్న ట్లు చెప్పారు. లంబసింగి పర్యాటక క్యూరేటర్ శంకర్రావు, ఎమ్మార్వో ప్రసాద్ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్

పాడేరు,డిసెంబర్ 28, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో గిరిజన విద్యార్థులతో ముచ్చటించారు. స్థానిక శ్రీకృష్ణా పురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలికలు, దిగు మొదాపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల బాలురతో భేటీ అయ్యారు. విద్యార్థుల కుటుంబ నేపథ్యాలు, పరిస్థితులు తల్లిదండ్రులు వృత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలకు ఎదగాలని, అందుకు అనుగుణంగా ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని హితబోధ చేసారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ఉన్నతంగా చదువుకోవాలని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ పరీక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీఎస్సీ ద్వారా నిర్వహిస్తున్న పరీక్షలు గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువు పైన ప్రత్యేక శ్రద్ధతో దృష్టి పెట్టాలని, కెరీర్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, అనుమానాలను తీరుస్తానని వారికి చెప్పారు.

## కుదుపు సింగిలో పంట కోత దిగుబడి ప్రయోగాన్ని పరిశీలిస్తున్న డీఏవో నందు

చింతపల్లి, డిసెంబరు 28 ప్రభాతవార్త



గిరిజన రైతులు రాజ్మా పంటకు బీమా చేయిం చుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి(డీఏవో) బిఎస్ నందుఅన్నారు. శనివారం మండలంలోని కుదుపుసింగి గ్రామంలో గిరిజన రైతులు సాగు చేస్తున్న రాజ్మా పంట పొలాన్ని జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమేశ్‌తో కలిసి సందర్శించారు. రాజ్మా పంట కోత దిగుబడి ప్రయోగాన్ని పరిశీలించారు. ఎకరానికి సరాసరి 318కిలోల రాజ్మా దిగుబడి వచ్చినట్టు ప్రయోగం ద్వారా గుర్తించారు. ఈసందర్భంగా డీఏవో మాట్లాడుతూ ఈఏడాది పంట కోత సమయంలో ఆకాల వర్షాలు పడడం వల్ల కొంత వరకు రైతులకు నష్టం జరిగిందన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల వంటలకు జరిగే నష్టాన్ని నివారించుకునేందుకు రైతులందరూ పం ట బీమాను చేయించుకోవాలన్నారు. బీమా చేయించుకుంటే విపత్తుల వల్ల 33శాతానికిపై పంటకు నష్టం జరిగితే పరిహారం వర్తిస్తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రాజ్మా పంటకు బీమా సదుపాయం కల్పించందన్నారు. ఈపంటకు బీమా చేయించుకునేందుకు ఈనెల 31 వరకు సమయం ఉన్నదన్నారు. రైతులు కచ్చితంగా మీసేవా కేంద్రాల వద్దకు వెళ్లి బీమా చేయించుకోవాలన్నారు. బీమా చేయించుకోవడు వల్ల రైతులకు దీమాగా ఉండవచ్చునన్నారు. రాజామాలో దిగుబడులు పెంపొందించుకునేందుకు రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో ఏడీఏ కంటా జాహ్నవి. వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వర్షాలకు నేలరాలిపోయిన కాఫీ పండ్లు.. ఆందోళన చెందుతున్న రైతులు..


చింతపల్లి,డిసెంబరు 28 ప్రభాతవార్త



మండలంలో వర్షాలకు కాఫీ తోటల్లో పండ్లు నేలరాలి పోయాయి. దీంతో చేతికందొచ్చిన పంట నేలపాలైం దని గిరిజన రైతులు ఆందోళన చెందుతున్నారు. గిరిజన ప్రాంతంలో కాఫీ పంట కోతకొచ్చింది. ఈనెల 22 తేదీ నుంచి 26 తేదీ వరకు వర్షాలు కురవడంతో సకాలంలో పండ్లను రైతులు సేకరించుకోలేకపోయారు. దీంతో కాఫీ మొక్కల్లో పండిపోయిన పండ్లు 50శాతం నేలరాలిపోయాయి. నేలరాలిపోయిన పండ్లు కుళ్లిపోయాయి. ప్రధానంగా గొందిపాకలు, యర్రబంద, పెద్దూరు, లంబసింగి, కొమ్మంగి, కటు ముల ప్రాంతాల్లో కాఫీ పండ్లు అధిక సంఖ్యలో నేలరాలిపోయాయి. అకాల వర్షాల వల్ల కాఫీ పంటను భారీగా నష్టపోవాల్సివచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వర్షాల వల్ల నష్టపోయి న కాఫీ పంటను పరిశీలించి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని మ్యాక్స్ అధ్యక్షుడు సెగ్గె కొండలరావు, గిరిజన రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చింతపల్లిలో మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామ వాలంటీర్లు

చింతపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త



గ్రామ, వార్డు వలంటీర్లను ప్రభుత్వం విధుల్లోకి తీసుకోవాలని వాలంటీర్లసంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గ్రామ వలంటీర్లు రిలే నిరాహార దీక్ష చేప ట్టారు. వలంటీర్లు మోకాళ్లపై అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. ఈసందర్భంగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మాట్లాడుతు గత వైసీపీ ప్రభుత్వం గ్రామ వలంటీర్లను నియమించి ఉద్యోగ భద్రత కల్పిం చలేదన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం గ్రామ, వార్డు వలంటీర్లకు నెలకు రూ. పదివేల వేతనం చెల్లిస్తూ కొనసాగిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఏడు నెలలుగా ప్రభుత్వం విధుల్లోకి తీసుకోలేదన్నారు. దీంతో గ్రామ వలంటీర్లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే వలంటీర్లను విధుల్లోకి తీసుకొని, పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ వలంటీర్ల మండల నాయకుడు వేములపూడి పరమేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా ఉ పాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ , పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వాలకు విశేష స్పందన ..

చింతపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త.



టీడీపీ సభ్యత్వాలు నమోదు చేసుకునేందుకు గిరిజనుల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని పార్టీ సీనియర్ నేత రీమల ఆనందరావు అన్నారు. శనివారం రామాలయం వీధిలో పార్టీ సభ్యత్వాలను కార్యకర్తలు నమోదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతుందన్నారు. పార్టీ అభిమానులు, మద్దతుదారులు కచ్చితంగా టీడీపీ సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. సభ్యులకు పార్టీ తగిన సమయంలో సుముచిత స్థానం కల్పిస్తుందన్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం పొందిన పార్టీ సభ్యులకు రూ.ఐదు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుంద న్నారు. ప్రలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగు చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వర్తక సంఘం మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు జోగేశ్వరరావు. పెదిరెడ్డి బేతాళుడు, నాయకుడు దూనబో యిన రమణ పాల్గొన్నారు.

## రతన్ టాటా సేవలు అభినందనీయం

చింతపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



భారత దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా సేవలు అభినందనీయమని వర్తక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జోగేశ్వరరావు, పెదిరెడ్ల బేతాళుడు అన్నారు. శనివారం మండల కేంద్రంలో రతన్ టాటా జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా వర్తక సంఘం నాయకులు మాట్లాడుతూ వ్యాపారంలోనూ సామాన్య ప్రజల కష్టాలను గుర్తించిన వ్యక్తి రతన్ టాటా అన్నారు. నిబద్ధతతో వ్యాపారంలో ముందుకుసాగిన మహనీయుడన్నారు. ఆయన చేసిన వ్యాపారాల్లో 70 శాతం పేద ప్రజలకు, చారిటీలకు దానం చేసిన మహా వ్యక్తి అని కొనియాడారు. అటువంటి పారిశ్రామికవేత్త మరొకరు జన్మించారని, ఆయన భారత దేశ ప్రజలందరి గుండెల్లో చిరస్మరణీయుడుగా ఉన్నారని కొనియాడారు. ఈకార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత రీమల ఆనందరావు, వర్తక సంఘం నాయకుడు దూనబోయిన రమణ పాల్గొన్నారు.

## వాలంటీర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి..

చింతూరు డిసెంబర్ 28 ప్రభాతవార్త



వాలంటీర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ చింతూరు ఐటిడిఏ ముందు చేపట్టిన నిరాహార దీక్షలు శనివారానికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. డివిజన్ పరిధిలో నాలుగు మండలాల్లో ఉన్న వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మూడవరోజు రిలే నిరాహార దీక్షని వి.ఆర్. పురం ఎంపీపీ కారం లక్ష్మి, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులి సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ వార్డ్ వాలంటీర్ల ఉపాధిని కాపాడుకోవాలని గత ఏడు నెలలుగా బకాయి ఉన్న వేతనాలు చెల్లించి వాలంటీర్ల కుటుంబాలను ఆదుకోవాలని, బలవంతంగా రాజీనామాలు చేయించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో వాలంటీర్స్ కు ప్రశంసాలు అవార్డులు రివార్డులు తప్ప కనీస వేతనం, పని గంటలు,పని భద్రతలు విధివిధానాలు లేకుండా చాకిరి చేయించారని . సచివాలయ ఉద్యోగాలుగా గుర్తించాలని, కనీస వేతనం చెల్లించాలని అనేక సందర్భాల్లో ప్రభుత్వాన్ని కోరిన పట్టించుకోలేదు అని అన్నారు. వాలంటీర్ల రిలే నిరాహార దీక్షకి కూనవరం మండలం పెద్దార్కూర్ సర్పంచ్ మడక నాగమణి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ . సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పోడియం లక్ష్మణ్. సిఐటియూ మండల కమిటీ సభ్యులు బీరబోయిన దిలీప్. గ్రామ వార్డ్ వాలంటరీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పొడియం జానీ. నాలుగు మండలాల మండల అధ్యక్షులు కార్యదర్శులు. మహేష్. రామ్ రెడ్డి. ప్రసాద్. దుర్గారావు. కుమార్. నాగరాజ్. జనార్ధన్ రెడ్డి. పద్మావతి. శాంతి. కుమారి. లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

## బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు సన్నాహాలు




విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

అసెంబ్లీ నియోజకవర్గంలోని నక్కపల్లిలో 1000 కోట్ల రూపాయలతో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు చురుగ్గా సన్నాహాలు జరుగుతున్నట్లు రాష్ట్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఇక్కడ గల శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత విలేకరులతో మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గాన్ని ఇండస్ట్రియల్ పార్క్‌గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పారిశ్రామిక క్యారిడార్ కోసం ఏపీఐఐసీ ద్వారా నక్కపల్లి మండలంలో 4500 ఎకరాల మేర భూమిని సేకరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేయాలన్న దృఢ నిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు.ఇందులో భాగంగానే నక్కపల్లిలో పారిశ్రామిక అభివృద్ధి కోసం రూ. 1000 కోట్ల కేంద్ర ప్రభుత్వ సహాయంతో బల్క్ డ్రగ్ పార్క్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విస్తృత కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. నక్కపిల్లని ఇండస్ట్రియల్ హబ్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా పెట్టుకున్నట్లు హోం మంత్రి అనిత తెలిపారు. ఇందులో భాగంగానే ఇప్పటికే 100 వరకు కంపెనీలు పరిశ్రమ ఏర్పాటు కోసం ఇక్కడికి రావడానికి తమ అంగీకారమే తెలియజేసినట్లు ఆమె తెలిపారు. ఇది కాకుండా పాయకరావుపేటలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే జిల్లా కలెక్టర్ తదితర ఉన్నత అధికారులతో చర్చించడం జరిగిందని అన్నారు. నిజంగా ఇది ఏర్పాటు చేయడం జరిగితే చాలా వరకు ఈ నియోజకవర్గ వాసులకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడే వీలుంటుందని హోం మత్రి అనిత చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి, టిడిపి సీనియర్ నాయకులు లాలం కాసినాయుడు, నక్కపల్లి, ఎస్.రాయవరం మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేశ్, అమలకంటి అబద్ధం, నాయకులు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, పెద్దిరెడ్డి శ్రీను,యాళ్ల వరహాలు బాబు సహా కూటమి పార్టీల నాయకులు, అధికారులు పలువురు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు కూటమి ప్రభుత్వం ఓ వరం

విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త



నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాల కల్పన కూటమి ప్రభుత్వం అధిక ప్రధాన్యతను ఇస్తున్నట్లు రాష్ట్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి అనిత తెలిపారు. నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేటలో గల శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి ప్రారంభించారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ నిరుద్యోగ యువకులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఎంతో పట్టుదలతో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న ఐదేళ్ల కాలంలో తమ ప్రభుత్వం లక్ష వరకు ఉపాధి అవకాశాల కల్పనకు కృతనిచ్చయంతో ఉన్నట్లు హోం మంత్రి అనిత తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు కూటమి ప్రభుత్వం ఓ వరం లాంటిదని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. తన అసెంబ్లీ నియోజకవర్గం పాయకరావు పేటలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాలో 55 వరకు ఐటి, ఆటో మొబైల్ తదితర ప్రధాన కంపెనీలు ఇందులో పాల్గొన్నట్లు ఆమె తెలియజేశారు. 4 వేల వరకు నిరుద్యోగ యువత పాల్గొనగా ఇందులో 2800 వరకు నిరుద్యోగులకు పోస్టింగ్ అవకాశాలు కల్పించిన విషయాన్ని హోం మంత్రి అనిత తెలిపారు. జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎ.కల్యాణి, డిఆర్‌డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గోవిందరావు,శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ ప్రకాష్ సహా పలు విభాగాల అధికారులు, కూటమి పార్టీల నాయకులు, ఫుల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేటలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన అనిత

విశాఖపట్నం, డిసెంబర్ 28 ప్రభాతవార్త



భారతదేశ గొప్ప ఆర్థిక వేత్త, మాజీ ప్రధాని మన్మో హన్ సింగ్ మృతి బాధాకరమని రాష్ట్ర హోం వ్యవహా రాల శాఖ మంత్రి వంగలపూడి అనిత విచారం వ్యక్తం చేశారు. స్థానిక శ్రీ ప్రకాష్ డిగ్రీ కళాశాలలో శనివా రం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ప్రారంబొత్స వానికి హాజరైన ఆమె జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్‌తో కలిసి ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఆమె దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ సహా అధికారులు పలువురు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పాపం జగన్ దే



చీపురుపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త

వైకాపా హయాంలో పెంచిన విద్యుత్ చార్జీలు వ్యతిరేకంగా ఆ పార్టీ నేతలే నిరసన చేయడం సిగ్గు చేటని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. శనివారం నాడు చీపురుపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విద్యుత్ చార్జీల పెంపు పాపం జగన్‌దేనని తెలిపారు. ఇప్పుడు ఏం ఎరగనట్లు నిరసనలు చేయడం వారికి చెల్లించదని విమర్శింఆరు. తన పాలనలో రాష్ట్ర విద్యుత్ రంగంపై దాదాపు లక్ష 30 వేల కోట్ల రూపాయల భారాన్ని జగన్ మోపింది నిజం కాదా? అని ప్రశ్నించారు. యూనిట్‌కు ఐదు రూపాయలకు దొరికే విద్యుత్‌కు బదులు రూ. 8 నుంచి 14 రూపాయలు వరకు కొనుగోలు చేసి ప్రజలపై జగన్మోహన్‌రెడ్డి మోయలేని బారాన్ని మోపారన్నారు. ఐదేళ్ళలో పది సార్లు పైగా విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డివిరిచి మరీ రూ.32.166 కోట్లు దండుకున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలంతా గుర్తిస్తున్నారని నాగార్జున చెప్పారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా ఈ రాష్ట్రాన్ని శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెడతామని నాగార్జున స్పష్టం చేశారు.

# ఈ నెల 30న మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన



బలిజిపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

ఈ నెల 30వ తేదీన మండల స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన బలిజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి సామల సింహాచలం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో నిర్వహిస్తన్న సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతి హైస్కూల్ యుపి స్కూల్ నుంచి విద్యార్థులు ప్రాజెక్టులను టీచర్ ప్రాజెక్ట్, గ్రూప్ ప్రాజెక్టు మూడు ప్రాజెక్టులను ప్రదర్శించేందుకు అవకాశం ఉందన్నారు. కాబట్టి సైన్స్ టీచర్లు విద్యార్థులతో సరికొత్త విద్యా, వైజ్ఞానిక అంశాలను ప్రదర్శించేందుకు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

# రెవెన్యూ సదస్సులు ద్వారా భూ సమస్యలు పరిష్కారం



శృంగవరపుకోట, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

ఏళ్ళ తరబడి పరిష్కారం కాని భూ సమస్యలను రెవెన్యూ సదస్సులు ద్వారా పరిష్కరిస్తామని తహశీల్దార్ అరుణకుమారి తెలిపారు. శనివారం మండలంలోని అలుగుబిల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని అందువల్ల ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం భూ సమస్యలపై పలువురు నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. ఈ కార్యక్మంలో మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, మండల జనసేన పార్టీ నాయకులు వబ్బిన సన్యాసినాయుడు, సర్పంచక్ష బోని ఈశ్వరమ్మ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మనోజ్, సంబందిత శాఖాధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# 30 మంది కళాకారులతో గరివిడిలో మెగా మ్యూజికల్ నైట్ కార్యక్రమం



గరివిడి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

స్థానిక సహాయ్ స్వచ్ఛంద సేవా సంస్థ సంగీత స్వర మాధురి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సీతారామ కల్యాణ మండపంలో 30 మంది కళాకారులతో నాడు నేడు పేరిట మెగా మ్యూజికల్ నైట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సహాయ్ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు తెలిపారు. పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు, గాన గాంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం ఆలపించే గీతాలు మెగా సంగీత విభావరి కార్యక్రమంలో గాయకులు ఆలపించనున్నారని ఉప్పు శ్రీనివాస్ తెలిపారు. కళాకారులు, కళాభిమానులు, సంగీత ప్రియులు మెగా మ్యూజికల్ నైట్ క్యాక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# మహిళలు కోర్టు మెట్లు ఎక్కేందుకు భయపడుతున్నారు..



సాలూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త

పట్టణంలో ఉన్న వెలుగు కార్యాలయంలో శనివారం ఉదయం భారత అత్యున్నత న్యాయస్థానం ప్రవేశ పెట్టిన విదాన్ సే సమాధాన్ కార్యక్రమం నిర్వహించగా సాలూరు జూనియర్ సివిల్ జడ్జి లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ కె.రమేష్ మహిళలు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు హక్కులు కాపాడుకునేందుకు కోర్టు మెట్లు ఎక్కడానికి ఎటువంటి సంకోచం అక్కర్లేదు అన్నారు. మహిళ ఉద్యోగినిల హక్కులపైన అలాగే గృహహింసం, ఫోక్స్, దిశా చట్టాలపైన అవగాహన కల్పించారు. అంతేకాకుండా మహిళలు, మైనర్ బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు వాటిని ఎలా ఎదుర్కోవాలో వివరించారు. అలాగే ఉచిత న్యాయ సలహాల కోసం 15100 టోల్‌ఫ్రీ నెంబర్‌కు డయల్ చేసి తెలుసుకోవచ్చని పలు సూచనలు చేశారు. పట్టణ సిఐ అప్పలనాయుడు, ఎస్.ఐ నరసింహమూర్తి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు టి.తిరుపతిరావు, వి.ఎస్.శర్మ,లక్ష్మణరావు, ఏపీవో జయమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిని సందర్శించిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ



పాచిపెంట, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల వైద్యాధికారి రవిచంద్రతో మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గర్భిణీస్త్రీలలో రక్తహీనత పై ఆరా తీశారు. అలాగే మందులు స్టాక్ రూమ్, రోగులు వార్డును అలాగే ల్యాబ్‌ను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంద హాజరు పట్టిక, రగుల ఓపి రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసిన హెచ్‌వి వై.పద్మావతిని గత కొనిన నెలలుగా జిల్లా డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై నియమించడం వల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని బారం పెరుగుతుందన్నారు. మళ్ళీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి వచ్చే ఉన్నతాదికారులు దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్య పరిష్కరిస్తారని ఆమె విలేకర్లకు తెలిపారు.

# పోర్ట్‌సిటీ పాఠశాలలో లెర్నింగ్ ఫెస్ట్



విజయనగరం, డిసెంబర్ 28 ప్రభాతవార్త

పోర్ట్‌సిటీ పాఠశాలలో లెర్నింగ్ ఫెస్ట్ 2024-25 అంగరంగ వైభవంగా జరిగింది. ఈ లెర్నింగ్ ఫెస్ట్‌లో స్టేట్, సిబిఎస్ఈ విద్యార్థులు కలిపి సుమారు 800 ప్రాజెక్టులను విద్యార్థులు తమ సృజనాత్మకతతో వారం రోజుల్లో తయారు చేసి ప్రదరి శ్చంచారు. విద్యార్థులందరూ ఈ లెర్నింగ్ ఫెస్ట్‌లో పాల్గొని వైజ్ఞానిక, సాంస్కృతిక ఇతర విషయాలను విద్యార్థులు ఉపాధ్యాయులు గాను, తల్లిదండ్రులు విద్యార్థులు గాను తమ పాత్రను పోషించారు. గణితం, సైన్స్‌కు సంబందించిన ప్రాజెక్టులను మాత్రమే కాకుండా తెలుగు, హిందీ, ఇంగ్లీషు, కంప్యూటర్ వ్యాయామ విద్య, ఆర్ట్స్, డ్యాన్స్, సంగీత తదితర విషయాలపై విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాల ఛైర్మన్ కె.ఎ.పి.రాజు విద్యార్థులు తయారు చేసి ప్రాజెక్టులను పరిశీలించి వాటిపై కొన్ని ప్రశ్నలు వేసి వాటి గురించి తెలుసుకున్నారు. ఛైర్మన్ శివ మాట్లాడుతూ ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులో సృజనాత్మకతను పెంపొందిస్తాయని విద్యార్థులు విద్యావ్యాప్తికి బాగా దోహదపతాయన్నారు. ఇటువంటి ప్రాజెక్టు ప్రదర్శించడం వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాద్యత ఒకరినొకరు గౌరవించుకోవడం ఆలోచన శక్తి విద్యార్థుల్లో అలవాడుతుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన కొన్ని ప్రాజెక్టులు నిజ జీవితంలో ఉపయోగపడే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినాఖాన్, డైరెక్టర్లు అశోక్, మధు, నీలిమ పాల్గొని ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇచ్చిన పాఠశాల సిబ్బందికి, సహకరించిన తల్లిదండులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యుత్ చార్జీల పెంపుతో ఆందోళనతో కూడిన కార్యక్రమం

విజయనగరం, డిసెంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి

మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆధ్వర్యంలో కరెంట్ చార్జీల బాదుడుపై వైఎస్సార్‌సిపి నాయకులు డిమాండ్లతో కూడిన ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో గృహ వినియోగదారులు కరెంటు చార్జీల బారం మోయలేకపోతున్నారని, కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీలు బారీగా పెంచడంతో ప్రజలు అల్లాడిపోతున్నాంన్నారు. వేలాది రూపాయలు కరెంటు బిల్ కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైఎస్సార్‌పి పట్టణ అధ్యక్షుడు ఆశపు వేణు, డిప్యూటీ మేయర్ శ్రావణిలు మాట్లాడుతూ కరెంటు చార్జీలు తగ్గిస్తామని చెప్పి ట్రూ ఆప్ చార్జీలు ఎత్తివేస్తామని అవసరమైతే వినియోగదారులే కరెంటు ఉత్పత్తి చేసుకుని అమ్ముకునేలా చేస్తామని ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు కూటమి ప్రార్టీ నేతలు హామీలు ఇచ్చారని, అధికారంలోకి రాగానే కరెంటు చార్జీలు బారీగా పెంచి పేద ప్రజలు, మద్యతరగి కుటుంబీకులు నడ్డి విరిచే నిర్ణయాలు తీసుకుం టున్నారన్నారు. అనంతరం దాన్నన్నపేట వద్దన్న కరంఎటు ఆఫీస్ నందు విద్యుత్‌శాఖాధికారులకు వినతి పత్రానిన అందజేశారు. మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, వి.వి.వి.రాజేష, బంగారునాయుడు, బొద్దాన అప్పారావుతో పాటు పలువురు కార్పొరేటర్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా పేదలకు బట్టలు పంపిణీ



బొబ్బిలి, డిసెంబర్ 28ప్రభాతవార్త

బొబ్బిలి పట్టణపరిదిలోగల మల్లమ్మపేట జయధ్వని పెంత్‌కోస్ట్ చెర్చ ఆధ్వర్యంలో వృద్దులకు విధవ రాలకు చీరలు పంపిణీ చేసారు.నేడు మల్లమ్మపేట చర్చ్‌లో ప్రెసిడెంట్ కోట సూర్యనారాయణ అద్యక్షతన వృద్దులకు పంఫిణీ చేసి ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మా సొసైటీద్వారా పేద ప్రజలకు బొబ్బిలి మండల మేకాకుండా ఇతర మండాలలో మా సేవలను అందజేస్తూన్నామని ఆయన తెలియజేసారు. మేము అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసి ఆదేవునికృఫకు పాత్రులు కాలవాలని మా ప్రఘాఢ నమ్మకమని అయన తెలియజేసారు.సీతానగరం,బొబ్బిలి మండలాలలో కలసి 60 చీరులు పంపిణీ చేసి తమ వితరణ చాటుకొన్నారు

# ఆర్‌బిఎస్‌కె కార్యక్రమం నిర్వహించిన వైద్య సిబ్బంది



మక్కువ, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మార్కొండపుట్టి పంచాయతీ కేంద్రుక గైసిల గ్రామంలో వైద్య సిబ్బంది ఎం.ఎల్.హెచ్.పి అరుణ ఎఎన్ఎం కళావతి పాఠశాల, అంగన్వాడీ విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులు బరువు పొడుగు కంటి చూపు తదితర వాటిని పరీక్షించారు. కిశోర బాలురులలో రక్త నమూనాలు సేకరించి తగు హిమోగ్లోబిన్ శాతాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఎ.బి.హెచ్.ఎ ఐడిను పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆశ వర్కర్లు, సిహెచ్‌డబ్ల్యులు పాల్గొన్నారు.

# చోరీ దొంగలు దొరికారు



గజపతినగరం, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని మధుపాడ గ్రామంలో జరిగిన చోరీ కేసు దొంగలు దొరికారు. ఈ కేసును ఒకే ఒక్క రోజులో గజపతినగరం ఎస్.ఐ కె.లక్ష్మణరావు అత్యంత చాకచక్యంగా చేదించి దొంగలను, చోరీ సొత్తును స్వాదీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబందించి శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ సిఎవి రమణ వెల్లడించారు. ఆ వివరాలు ప్రకారం మధుపాడ గ్రామానికి చెందిన తనే న్నటి నరసింహమూర్తి ఇంట్లో ఈ నెల రెండో తేదీన చోరీ జరిగింది. ఆ సమయంలో హైదరాబాద్ క్యాంపులో ఉన్న నరసింహమూర్తి కుటుంబం ఈ నెల 27వ తేదీన ఉదయం స్వగ్రామమైన మధుపాడ వచ్చారు. ఇంటి తలుపులు తెరచి చూడా బీరువాలు తెరచి, ఇళ్లంతా చిందరవందరగా ఉండటంతో వెంటనే గజపతినగరం పోలీసులకు ఉదయం 11 గంటలకు ఇంటి యజమాని తెన్నేటి నరసింహమూర్తి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మధుపాడ గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో హుండీ చోరీకి గురైనట్లు మరో ఫిర్యాదు అందింది. వెంటనే ఈ కేసును దర్యాప్తు చేపట్టిన ఎస్.ఐ కె.లక్ష్మణరావు తన సిబ్బందితో కలిసి శనివారం మధ్యాహ్నం మధుపాడ పాలదార చెరువు వద్ద దొంగలను చోరీ సొత్తుతో సహ చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి మూడు కేజీల వెంటి, రెండు కేజీల ఇత్తడి సామాగ్రి, ఎల్ఈడి టీవీ స్వాదీనం చేసుకున్నారు. రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. ఈ సమావేశంలో ఎస్.ఐ కె.లక్ష్మణరావు కూడా పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు



మెరకముడిదాం, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలో గొట్టిపల్లి, శ్యామయ్యవలస గ్రామాల్లో శనివారం మండల రెవెన్యూ తహశీల్దార్ ఆజూ రఫీ జాన్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి భూ సమస్యలు పరిష్కరించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తహశీల్దార్ తెలిపారు. ముటేషన్లు, పోతి కేసులు సంబందత రైతులు నుంచి వచ్చిన దరఖ్తాలను 45 రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడిడిఇ, మండల సర్వేయర్ విలేజ్ సర్వేయర్ గ్రామ రెవెన్యూ అధికారి తాడ్డి శ్రీలత, సర్పంచ్ సుంకరి రమేష్ తదితరుల పాల్గొన్నారు.

# సమాజంలో సంక్షేమ నేస్తాలు పాత్ర కీలకం



గరుగుబిల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

తోటపల్లి అననపూర్ణేశ్వరీ గిరిశక్తి సమావేశ మందిరంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలకు చెందిన ఆరు పంచాయతీల పరిధిలో 60 మంది సంక్షేమ నేస్తాలకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం అజీమ్ ప్రేమ్ జీ పౌండేషన్ వారి సహకారంతో జట్టు సంస్థ పర్యవేక్షణలో జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంక్షేమ నేస్రాలతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోని రైతులు వ్యవసాయ కార్యక్రమాలతో పాటు, అనుబంధ కార్యక్రమాల నిర్వహించడం ప్రభుత్వం ద్వారా లభించే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో కుటుంబాలు పొందినప్పుడే ఆర్థికంగా అభివృద్ధి పొందడం జరుగుతుందని అందుకు అవసరమైన పత్రాలను ముందుగా సిద్దం చేసుకుని సమయానుకూలంగా సమర్పించుకుంటే ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్మంలో ఏపిఐఓ సభ్యులు కల్యాణ్ రామ్, వెలుగు ఏపీఎం వెంకటరమణ, ఐటిడిఎ ఏపిఎం యూనిట్ సభ్యుడు కృష్ణప్రసాద్, లోకేష్, జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ప్రహరాజ్, జట్టు సిబ్బంది రెండు మండలాలకు చెందిన సంక్షేమ నేస్తాలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు రైతులు వినియోగించుకోవాలి



రామభద్రపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త

రెవెన్యూ సదస్సులు పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సదస్సులను వినియోగించుకోవాలని బొబ్బిలి ఆర్డీఓ రామ్మోహనరావు కోరారు. మండల పరిధిలో కొండ కెంగువ గ్రామంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదసుస లో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో ఎక్కువగా ముటేషన్లు, ఆర్ఓఆర్ సంబందించి సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని కొన్ని సమస్యలు అక్కడక్కడ పరిష్కరిస్తున్మాని ఇప్పటి వరకు డివిజన్ పరిధిలో 1404 పిటిసన్‌లు రైతులు నుంచి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆకుల సులోచనరాణి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర సాధన దిశగా అడుగులు వేద్దాం



విజయనగరం, డిసెంబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకుని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా అడుగులు వేయాలని 20 సూత్రాలు కార్యక్రమం ఛైర్మన్ లంక దినకర్ పిలుపునిచ్చారు. వికసిత్ భారత లక్ష్య సాధనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలపాలని కోరారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయన శనివారం కలెక్టరేట్‌లో వివిధ ప్రభుత్వ పథకాలు కార్యక్రమాల అమలుపై సంబందిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డుమా, పంచాయతీరాజ్ పనుల, అమృత సరోవర్, జలజీవన్ మిషన్, పిఎం జనమన్, పిఎం సూర్యఘర్, పిఎం కుసుమ్, లక్‌పతి దీది, డ్రోన్స్ గరిబీ కల్యాణ్ అన్నయోజన, సిఎంఎవై తదితర అంశాలపై సమీక్షించారు. ముందుగా జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లాకు సంబందించిన అంశాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. వివిధ కార్యక్రమాల అమలు, తీసుకున్న చర్యలు, లక్ష్య సాధన, భవిష్యత్ కార్యక్మాలను అంకెలతో పాటు తెలియజేశారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, దాని అవసరాలకు తగ్గట్టుగా స్థానిక యువతకు నైపుణ్యశిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు సిద్ధం చేయాలని ఛైర్మన్ సూచించారు. రానున్న కాలంలో డ్రోన్‌లకు భవిష్యత్‌లో మంచి డిమాండ్ ఉంటుందని వీటిపై విస్తరణపై దృష్టిసారించాలన్నారు. అయితే తెల్లకార్డుల జారీలో పలు సంస్కరణలను చేపట్టాల ఇసన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు పూసపాటి అదితిగజపతిరాజు, లోకం మాధవి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ ఛైర్‌పర్సన్ కావలి గ్రీష్మ, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, తూర్పుకాపు ఛైర్మన్ పాలవలస యశశ్వని, ఆర్టీసీ ప్రాంతీయ ఛైర్మన్ దొర తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# అవంతీస్‌లో ప్రతిభ పరీక్షల పోస్టర్ ఆవిష్కరించిన ముత్తెంశెట్టి



గరివిడి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో అవంతి విద్యా సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్, మాజీ మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావు శనివారం ప్రతిభ పరీక్షల పోస్టర్‌ని ఆవిష్కరించారు. పదోతరగతి విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు 2925 జనవరి 5వ తేదీన అవంతీస్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్న నేపథ్యంలో పరీక్షలకు సంబందించిన పోస్టర్‌ని ముత్తెంశెట్టి ఆవిష్కరించారు. విద్యార్థుల్లో నిబిడీకృతమైన విజ్ఞానాన్ని వెలికి తీసేందుకు ప్రతిభ పరీక్షలు ఉపయుక్తంగా నిలుస్తాయని ఆయన అన్నారు. ప్రతి యేటా పోటీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రథమ, ద్వితియ, తృతీయ బహుమతులు అందజేస్తామని యాజమాన్యం పేర్కొంది. గణితం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రంలో ప్రతిభ కలవారికి ప్రోత్సహక బహుమతులు అందజేస్తామని ప్రతిభ పరీక్షలకు సంబందించిన వివరాలకు 8121987431 నెంబర్‌రికి సంప్రదించాలన్నారు. ఈ క్యాక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోయిన బంగారాన్ని అప్పగించిన పోలీసులు



చీపురుపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

పట్టణానికి చెందిన గుడ్ల ఇందిరా అనే మహిళ తన కుటుంబ సభ్యులతో శివరాం రోడ్డులో ఇంటికి వెళుతుండగా తన రెండున్నర తులాల బంగారు గొలుసు, ఉంగరం మార్గమద్యంలో పొగొట్టుకున్నట్లు చీపురుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. గుడ్ల ఇందిరా ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీపురుపల్లి పోలీసులు సిసి కెమెరాల ఆధారంగా పోయిన బంగారాన్ని తీసుకున్న వ్యక్తులను గుర్తించి వారి వద్ద నుంచి శనివారం గొలుసును బంగారు ఉంగరాన్ని బంగారం పొగట్టుకున్న గుడ్ల ఇందిరాకు శనివారం చీపురుపల్లి సిఐ ఎస్.ఐ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సిఐ శంకరరావు ఎస్.ఐ ఎల్.దామోదరరావు కానిస్టేబుల్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌కు ఏకగ్రీవ ఆమోదం



గజపతినగరం, డిసెంబరు 28 ప్రభాతవార్త

2024-25 ఆరిక్థ సంవత్సరానికి సంబంధించిన సవరణ బడ్జెట్, 2025-26 ఆర్దిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌ను ఎంపీపత బెల్లాన జ్ఞానదీపిక అధ్యక్షతన జరిగిన శనివారం నాటి మండల సర్వ సభ్య సమావేశం లో సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎంపీడీఓ బి.కళ్యాణి తొలి బడ్జెట్‌ను సమావేశంలో ప్రవేశ పెట్టగా బడ్జెట్ వివరాలను సూపరింటెండెంట్ పుష్ప సమావేశం చదివి వినిపించారు. 2024-25 సవరణ బడ్జెట్‌లో ప్రారంబ నిల్వ 1,28,57.399 రూపాయిలు కాగా, ఆదాయం 89,44,91,822 రూపాయిలుగా చూపించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి అంచనా బడ్జెట్‌లో ప్రారంభ నిల్వ 1,84,32,621 రూపాయిలుగా, ఆదాయం 91,90,52,000 రూపాయలుగా చూపించారు. అలాగే వ్యయం 91,64,06,000 రూపాయిలుగా అంత్య నిల్వ 2,10,78,621 రూపాయిలుగా చూపించారు ఈ బడ్టెట్ పై సబ్యులందరూ హర్షద్వానాలు వ్యక్తం చేస్తూ ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జెడ్‌పిటిసి గార తౌడు, వైస్ ఎంపీపీ గెద్ద దమయంతి, ఎంపిడీఓ బి.కల్యాణి, ఈఓపిఆర్‌డి సిహెచ్ సుగుణాకరరావు, సర్పంచ్‌లు బెల్లాన త్రినాధరావు,ఎంపీటీసి సభ్యులు గేదెల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి



గజపతినగరం, డిసెంబరు 28 ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని జిల్లా వనరులకేంద్రం వ్యవసాయాధికారిణి గోవిందమ్మ అన్నారు. మండలంలోని పాత బగ్గాం, కొత్త బగ్గాం గ్రామాల రైతులకు శనివారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె పలు అంశాలపై అవగాహన కల్పించారు. అపరాల పంటల్లో సప్య రక్షణ చర్యలమీద వివరించారు. ముఖ్యంగా ఇప్పటి ముంపు పరిస్థితుల్లో నీటిని బయటకు తీసివేసి అపరాల పంటల్లో ఎకరాకు యూరియా 15 కిలోలు చల్లుకోవాలని తెగులు, పురుగు ఉధృతి తగ్గించుకోవడానికి 400 ఎంఎల్ ఫైప్రొనిల్ , 200 ఎంఎల్ ప్రొపికోనజోల్ 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలని అన్నారు. నీరు ఎక్కువగా నిల్వ ఉంటే పోషక, ఇతర సూక్ష్మ ధాతు లోపం ఉంటుందని అన్నారు ఫార్ములా 4 పోషక మందును పిచికారీ చేయాలని అన్నారు అదే విదంగా మొక్క జొన్న పంటలో అయితే ఎకరాకు యూరియా పొటాష్ ఎరువులను వెంటనే అందించాలని పురుగు తెగుల్ల నివారణకు బెంజోయిట్ , ప్రొపికోనజోల్ మందును పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దనలక్ష్మి,గ్రామ వ్యవసాయ సహాయకులు సౌజన్య, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు

# బాలికల హాస్టల్‌కు రక్షణ ఏది!



శృంగవరపుకోట, డిసెంబర్ 28 ప్రభాతవార్త

హాస్టల్ బిల్డింగ్ కట్టారు, బోర్డు బాగానే పెట్టారు. అంతా అయి పోయిందనుకున్నారేమో హాస్టల్‌కు రక్షణ లేకుండా పోయింది. సరైన ప్రహారీ లేదు ఇక మెయిన్ గేటు కూడా లేదు ఈ ప్రశ్నకు సమాధానం ఒక్కటే వినిపిస్తోంది. నిధులు మంజూరయ్యాయి. ప్రహారీ నిర్మాణం జరగలేదు. ఇంతకీ హాస్టల్ ఎవరి కోసం ఏర్పాటు చేశారు. ఈ విషయానికొస్తే ఇది ప్రభుత్వ గిరిజన సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం ఎస్.కోటలోని పుణ్యగిరి వెళ్ళే రహదారిలో బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. వసతి గృహంలో దాదాపు 260 మంది బాలికలు ఉన్నట్లు తలుస్తుంది. ఇక వసతి గృహానికి ప్రహారీ లేకపోవడంతో ఏ సమయంలో చూసిన పశువులు, మేకలు, గొర్రెలు మందలు దర్శనమిస్తున్నాయి. దీంతో వసతి గృహం చుట్టూ నానా అద్వాన్నంగా తయారవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బాలికల వసతి గృహానికి ప్రహారీ, మెయిన్ గేటు ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేకపూఓవడం పై ఇటు ప్రజాప్రతినిధులు అటు సంబందత అధికారులు నిర్లక్ష్య వైఖరిపై పలువురు నుంచి విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా వారు స్పందించి బాలికల వసతి గృహానికి రక్షణ కోసం వెంటనే ప్రహారీని ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# ప్రాణాలు పోతున్న పట్టించుకోరా?



చీపురుపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రం నుంచి శ్రీకాకుళం జిల్లా లావేరు మండలానికి ప్రయాణించే ప్రధాన రహదారిలో అలజంగి మెట్టపల్లి మద్య గల ఈ మలుపు నిత్యం ప్రమాదాలు జరుగుతూ భయంకరమైన మలుపుగా ప్రయాణీకులను బలికుంటుంది. తాజాగా గురువారం నాడు జరిగిన ఆటో ప్రమాదం కూడా ఈ మలుపు వద్ద సంభవించడంతో ఆ రోడ్డులో ప్రయాణించాలంటే చాలు ప్రయాణీకులు భయాందోళన చెందుతున్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు పోతే తప్ప సంబందిత అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోరా అంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరిగి కాళ్లు చేతులు విరిగిన వారు మృత్యువాత పడిన వారు ఉన్నారు. తాజాగా మెటట్టపల్లికి చెందిన బార్గవ సాయి (11) అనే విద్యార్థి ఆటోలో నుంచి జారిపడి ఇదే ప్రాంతంలో మృత్యువాత పడ్డాడు. నిత్యం ఈ రహదారి గుండా ఈ మలుపును దాటుకుంటూ సుమారు పది వరకు ఆటోలు స్కూల్ పిల్లలను చీపురుపల్లిలోని ప్రైవేటు పాఠశాలలకు తరలిస్తూ ఉంటారు. రెప్పపాటులో ఇటువంటి ప్రమాదం సంభవించిన ఈ మలుపులు వద్ద బారీగా ప్రాణం పోయే ప్రమాదం ఉందంటూ పలువురు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ మలుపు వద్ద ఎదురుగా వస్నున్న వాహనాలు కనబడే విధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రత్యేకించి స్పీడ్ బ్రేకర్‌ని కూడా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఏమరుపాటుగా బస్సెక్కి యువకుడు మృతి

రాజాం, డిసెంబర్ 28 ప్రభాతవార్త



ఏమరుపాటుగా బస్సు ఎక్కిన యువకుడు అదే బస్సు చక్రం కింద పడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన రాజాంలో చోటు చేసుకుంది. సీఐ అశోక్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు రేగిడి మండలం బూరాడ గ్రామానికి చెందిన కె.రాజు (25) పట్టణంలో పాలకొండ కూడలివద్ద మరో ముగ్గురు స్నేహితులతో కలిసి తమ స్వగ్రామం బూరాడ వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కాడు. ఆ బస్సు మందరాడ వైపుగా వేరే మార్గంలో వెళ్తుందని తెలుసుకుని దిగిపోయారు. ఈ క్రమంలో రాజు కూడా దిగుతూ కిందపడి మరణించాడని స్థానికులు చెబుతున్నారు. నలుగురు బస్సు దిగి వెళ్లిపోయారని బస్సు డ్రైవర్, కండక్టర్ పోలీసులకు వెల్లడించారు. హైదరాబాద్‌లో తల్లి సురేఖతో కలిసి కూలి పనులు చేసుకుంటున్న రాజు బంధువుల శుభకార్యం నిమిత్తం మూడు వారాల క్రితం స్వగ్రామానికి వచ్చాడు.

## కోటబొమ్మాళి ఎస్సీలకు ఎస్సీ'డి'లోనే కొనసాగించాలి



కోటబొమ్మాళి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

నిరక్షరాస్యత, నిరుద్యోగం అధికంగా ఉన్న మా ఆదిఆంధ్రా కులం అభివృద్ధి చెందాలంటే ఎస్సీ వర్గాకరణ జరిపి ఇతర ఎస్సీ ఉపకులాల కేటగిరిలో కలపకుండా ఎస్సీ డి ఆదిఆంధ్రా కులంగానే కొనసాగించాలని కోటబొమ్మాళి పంచాయతీ హడ్కో కాలనీకి చెందిన ఎస్సీ ఆది ఆంధ్ర కులానికి చెందిన పలువురు స్థానిక తహశీల్దార్ ఆర్.అప్పలరాజుకు వినతిపత్రం అందజేశారు. మా కాలనీలో ఒకే కుటుంబంలో అన్నదమ్ములు ఒకరు ఆదిఆంధ్ర ఎస్సీ డి సర్టిఫికేట్‌ను, మరొకరికి ఎస్సీ మాల సర్టిఫికేట్‌ను వేరువేరుగా కలిగియున్నాయని కనుక మాకు ఆదిఆంధ్రా ఎస్సీ డి సర్టిఫికేట్‌ను ధరఖాస్తు చేసుకొనుటకు తహశీల్దార్ కార్యాలయంలో రివోక్ ఇప్పించవల్సిందిగా వారు కోరారు. మా పూర్వీకులు నిరక్షరాస్యత కారణంగా మా కోటబొమ్మాళి హడ్కో కాలనీలో ఉంటున్న మేము ఎస్సీ మాల కింద చెలామణి అవుతున్నామని, మా రక్త సంబంధీకులు టెక్కలి గ్రామంలో గల ఆదిఆంధ్రా వీధి, గార మండలంలో గోరువానిపేట, నిజమాబాద్ తదితర మరెన్నో గ్రామాల్లో జిల్లా వ్యాప్తంగా నివశిస్తున్న ఆదిఆంధ్రా కులస్తులను అడిగి తెలుసుకుని న్యాయ విచారణ జరిపి మమ్మలను కూడా ఆదిఆంధ్రా ఎస్సీ డీ కేటగిరిలో కలపాలని వారు వినతిపత్రంలో కోరారు. అంతకు ముందు స్థానిక పంచాయతీ కార్యాలయంలో వీఆర్వో రంగస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాళ్ల సంజీవరావు, హడ్కో కాలనీ వాసులు ఉన్నారు.

## ఎంపీడీఓపై దాడి చేసి వారిని కఠినంగా శిక్షించాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 28 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీఓ జవహర్‌బాబుపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన వారిని కఠినంగా శిక్షించాలని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ కుప్పిల ఫణీంద్రకుమార్ ఆధ్వర్యంలో శనివారం కార్యాలయ సిబ్బందితో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎంపీడీఓ తన ఉద్యోగ ధర్మం పాటిస్తే వైసీపీ నేతలు ఎంపీడీఓతో పాటు అటెండర్ ఇమ్రాన్, కారు డ్రైవర్‌లపైన దాడి చేయడం దారుణమని ఏ రాజకీయ నాయకుడైన ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేస్తూ కఠినంగా శిక్షలు ఉంటాయని భయపడేలా దోషులను శిక్షించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు ఎండ వెంకటరామారావు, టైపిస్ట్ జె.వెంకటరావు, కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు డి.బాలకృష్ణ, బి.నరేష్, వి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచిన వైసీపీ ధర్నా హాస్యాస్పదం

సీతంపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త

పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచిన వైసీపీ ధర్నా చేపట్టడం హాస్యాస్పదంగా ఉందని పాలకొండ టీడీపీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పడాల భూదేవి ఆరోపించారు. ఈ సందర్భంగా శనివారం టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 32వేల కోట్ల రూపాయలు భారం వేసి మళ్లీ వైసీపీ ధర్నా చేయడం ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. 2019లో టీడీపీ ప్రభుత్వం మిగులు విద్యుత్‌ను జగన్‌రెడ్డి అప్పగించడం జరిగిందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్ల ధ్వంసం చేశారని పీపీఏలు రద్దు చేయడం వలన 7వేల మెగావాట్ల తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పోవడం జరిగిందన్నారు. పోలవరం జల విద్యుత్ కేంద్రం 2021కి పూర్తి చేయకపోవడం వలనల రూ.4737 కోట్ల నష్టం జరిగిందని విద్యుత్ సంస్థలపై 49వేల కోట్ల పైగా అప్పులు చేసి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం చేయలేదని స్పష్టం చేశారు.

## రక్తహీనత నివారణ చర్యలు చేపట్టండి

### ఎంపీడీఓ వెంకటరమణ



వీరఘట్టం, డిసెంబర్ 28 ప్రభాతవార్త

రక్తహీనతకు నివారణ చర్యలు చేపట్టి, ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రక్తహీనత నివారణ కమిటీలు (ఎనీమియా యాక్షన్ కమిటీ) మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్నారులు, కిషోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు, రక్తహీనత లేకుండా చేయుటకు గాను గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా నివారణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ద్వారా అందించే పోషకాహారం మరియు మందులతో పాటు స్వచ్ఛంద సంస్థల ద్వారా కూడా పోషకాహారాన్ని పంపిణీ చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించేందుకు ఆస్కారం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి ఉమామహేశ్వరి, మండల విద్యాశాఖ అధికారి ఆనందరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి, ఎపిఓ జి.సత్యంనాయుడు, ఎపిఎం కె.రాము, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరిగితే సమాచారం ఇవ్వండి




సీతంపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాల్లో 18 ఏళ్లు నిండకుండా బాల్య వివాహాలు జరిగనట్లయితే సమాచారం ఇవ్వాలని ఎంపీడీఓ గీతాంజలి, సీడీపీఓ రంగ లక్ష్మి స్పష్టం చేశారు. శనివారం స్థానిక సామాజిక భవనంలో మండలస్థాయి కిషోర వికాసం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లలు మంచి ఆరోగ్యంగా ఉండాలంటే మంచి న్యూట్రిషన్ ఆహారం తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్ లీగల్ ప్రొవిజన్ అధికారి పి.శ్రీధర్ సూపర్‌వైజర్లు ఎస్.విషమ్మ, జి.గౌరీ, ఎం.లావణ్య, జియో మునిసా బేగం, ఏఎస్ఐ సంజీవ్, డాక్టర్ నిరోషా, ఎపిఎం పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓపై జరిగిన దాడికి నిరసన

వీరఘట్టం, డిసెంబర్ 28 ప్రభాతవార్త




అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబుపై జరిగిన దాడిని ఖండిస్తూ రాష్ట్ర మండల అభివృద్ధి అధికారుల సంఘం పిలుపు మేరకు శనివారం వీరఘట్టం మండల ప్రజాపరిషత్ కార్యాలయం సిబ్బంది నిరసన తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న ఎంపీడీఓపై దాడి అప్రజాస్వామిక చర్యగా వారు భావిస్తూ ఈ ఘటనను వారు తీవ్రంగా ఖండించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంపీడీఓ బి.వెంకటరమణ, ఎఓ వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ ఉదయాన శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు లీటర్ల నాటుసారా స్వాధీనం

కొత్తూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని ఎన్ని రామన్నపేట గ్రామం వద్ద ముద్దాయి చోడి రాజేష్ వద్ద నుంచి శనివారం కొత్తూరు ఎస్సై మహమ్మద్ అమీర్ అలీ ఐదు లీటర్ల నాటుసారాను పట్టుకున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా నాటుసారాతో పట్టుబడిన ముద్దాయి చోడి రమేష్‌ను రిమాండ్‌కు తరలించామన్నారు. కోర్టు ముద్దాయికి 15 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

## బాలికలూ... చెడు అలవాట్లుకు బానిస కావొద్దు



వీరఘట్టం, డిసెంబర్ 28 ప్రభాతవార్త

విద్యార్థులు మాదకద్రవ్యాలకు, చెడు అలవాట్లుకు బానిసలు కాకూడదని, నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని స్థానిక ఎస్సై జి.కళాధర్ విద్యార్థులకు సూచించారు. శనివారం సంకల్పం కార్యక్రమంలో భాగంగా మండలంలోని రేగులపాడు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు నడవడికే ప్రధాన కారణమని దీన్ని విద్యార్థులు అలవర్చుకుంటే అటు తల్లిదండ్రులకు, ఇటు పాఠశాలకు మంచి పేరు తెచ్చినట్లు అవుతుందని ఆయన హితవు పలికారు. బాలికలు సురక్షితంగా ఉండి విద్యను అభ్యసించాలని అలాగే బెట్టింగులు ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన చెబుతూ క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని తద్వారా భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోరం లేకుండా సంతబొమ్మాళి బడ్జెట్ సమావేశం

### ఆమోదించిన బడ్జెట్ -వేతనాల బకాయిల కోసం నిలదీసిన ఎంపీటీసీ సభ్యులు

సంతబొమ్మాళి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:



మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాలంటే మొత్తం సభ్యుల్లో మూడో వంతు హాజరైతే మాత్రమే సమావేశం నిర్వహించాలి. కోరంకు సరిపడా సభ్యులు హాజరు కాకపోతే ఆ సమావేశం వేరేరోజుకు వాయిదా వేయాలని నిబంధనలు చెబుతున్నాయి. అయితే శనివారం జరిగిన సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయ అధికారులు నిబంధనలు తుంగలో తొక్కి మండల బడ్జెట్ సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ 2024-25 ఆర్థి సంవత్స సవరణ బడ్జెట్ 2025-26 సంవత్సరపు అంచనా బడ్జెట్ ఆమోదం కోసం బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని ఎంపీడీఓ కార్యాలయం అధికారులు సభ్యులకు ఆహ్వానం పలికారు. మండల పరిషత్‌లో 20 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా మూడో వంతు ఏడుగురు హాజరైతే కోరం పూర్తయి అప్పుడు సమావేశం ప్రారంభించాలి. అయితే శనివారం జరిగిన సమావేశం ఉదయం10 గంటలకు ప్రారంభం కావల్సి ఉండగా కోరం సభ్యులు సమయానికి రాకపోవడంతో దాదాపు రెండు గంటలు పాటు ఆలస్యంగా ప్రారంభించారు. అయినప్పటికీ ప్రారంభ సమయానికి కేవలం నలుగురు ఎంపీటీసీ సభ్యులు మాత్రమే సమావేశంలో ఉండగా మరొకొంత మంది సభ్యులు కానివారు ఎంపీటీసీలుగా పరిగణనలోకి తీసుకుని ఎంపీడీఓ సమావేశం ప్రారంభించారు. ఎంపీపీ మేరుగు రాజేశ్వరితో పాటు నౌపడ ఎంపీటీసీ సుధాకర్, లక్కివలస ఎంపీటీసీ చింతల రాజులు, చినతుంగాం ఎంపీటీసీ వాదరేవు జగది మాత్రమే హాజరయ్యారు. కేవలం నలుగురు సభ్యులు మాత్రమే హాజరు కాగా ఏకంగా ఎంపీడీఓ జయంత్‌ప్రసాద్ సభలో తొలి పలుకు పలికి సమావేశం ప్రారంభించడంతో విస్మయం వ్యక్తం చేశారు. సభలో కార్యాలయంలో ఏఓ కుమార్ బడ్జెట్ చదువుతుండగా మధ్యలో ఆర్‌హెచ్‌పురం ఎంపీటీసీ సభ్యుడు నవరాజు వచ్చారు. సభ పూర్తవుతుందన్న సమయంలో మేఘవరం ఎంపీటీసీ సూరాడ రాజారావు వచ్చారు. సమావేశాల అనంతరం మండల పరిషత్ అధికారులు రాజారావుతో రిజిష్టర్‌లో, హాజరుపత్రికలో సంతకం చేశారు. అయినప్పటికీ ఆరుగురు సభ్యులు మాత్రమే ఉండగా కోరం పూర్తి కాకపోయినా ఏకంగా 2024-25 ఆర్థిక సంవత్సరం గాను 51 కోట్ల 8లక్షల 62వేల 804 రూపాయలతో ఆమోదించారు. అయితే ఈ సమావేశంలో తమ వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని ఎంపీటీసీ సభ్యులు అధికారులను నిలదీశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు మేరుగు అప్పారావు, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## హెబిటేట్, రికార్డ్స్ ఆఫ్ రైట్స్‌పై అవగాహన



మెళియాపుట్టి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలం గొట్టిపల్లి పంచాయతీ పరిధిలో గల మూలనేలబొంతు గ్రామంలో శనివారం వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో అటవీ హక్కుల చట్టం-2006 ప్రాప్తికి హీబిటేట్, రికార్డ్స్ ఆఫ్ రైట్స్‌పై అవగాహన కల్పించడం జరిగింది. హెబిటేట్ హక్కు పొందితే కలిగే లాభాలు గురించి, పొందిన వ్యక్తిగత హక్కులు, రికార్డ్స్ ఆఫ్ రైట్స్ అంటే పుస్తకాల్లో నమోదు చేయాలి, రికార్డ్స్ ఆఫ్ రైట్స్ పొందితే కలిగే ఉపయోగాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. గ్రామ బౌండరీ పరిధిలో ఉన్న భూమిలో ఉన్న ఉమ్మడి ఆస్తులుపైన హక్కు పొందాలని, సెక్షన్ 3(1) హెచ్ ప్రాప్తికి ఫారెస్ట్ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంలో మార్చుకునే హక్కు, సెక్షన్ 3(1)ఇ ప్రాప్తికి హెబిటేట్ హక్కు, సెక్షన్ 3(1)సి ప్రాప్తికి అటవీ చిల్లర ఫలసాయంపై హక్కు, సెక్షన్3(1) డి ప్రాప్తికి పశువులు మేపుకునే స్థలంపై, చేపలు పట్టుకునే హక్కుపైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ శిక్షణలో మూలనేలబొంతు, నేలబొంతు, జన్నిపేట గ్రామాల నుంచి 50 మంది ఆదివాసీ రైతులు మరియు మహిళా రైతులు పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్‌గా ఎ.చిరంజీవిరావు, ఏరియా కోఆర్డినేటర్ నాగరాజు, సమన్వయకర్త జి.జగన్నాథం మరియు మొబలైజర్లు పి.కళ్యాణి మరియు పి.హరిచంద్రరావు, సర్పంచ్ జి.జనార్థనరావు పాల్గొన్నారు. ఈ శిక్ష కొత్తూరు వెలుగు అసోసియేషన్ సిబ్బందితో నిర్వహించడం జరిగింది.

## రోగుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నరసన్నపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త:



స్థానిక వీరన్నాయుడు కాలనీ నందు గల కమ్యూనిటీ భవనం ఆవరణలో రోగులు తిరుగుబాటుకు వారి సౌకర్యార్థం సిసి రోడ్డు, ర్యాంపు నిర్మాణం పనులను సుమారు లక్షా 50 వేల నిధులతో నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ప్రతిపాదన మేరకు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్, ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, మేజర్ పంచాయతీ ఈఓ పి.ద్రాక్షాయణి, రావాడ గణపతి, కింజరాపు రామారావు, స్థానికులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ : ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ టీం




ఆముదాలవలస, డిసెంబర్ 28 ప్రభాతవార్త

ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, వ్యవస్థలను ప్రగతి పథంలో నడిపించే పితామహుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు, కె.వి.కె.టి శ్రీహరి, హార్టికల్చరల్ రీఛార్జ్ స్టేషన్ సైంటిస్ట్ డాక్టర్ టి.రాజశేఖర్‌లు అన్నారు. మాజీ ప్రధాని కీ.శే. డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్‌సింగ్ వరుసగా రెండు పర్యాయాలు ప్రధానమంత్రిగా, ఆర్థిక మంత్రిగా, ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ ఛైర్మన్‌గా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా ఇలా ఎన్నో పదవులు చేపట్టి దేశానికి ఘనసీయమైన సేవలందించిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన 1991లో ఆర్థికమంత్రిగా చేపట్టిన ఆర్థిక సంస్కరణల ఫలితంగా దేశం ఎంతగానో అభివృద్ధి చెందిందని అలాంటి మహానీయున్ని దేశం కోల్పోవడం విచారకరమని తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయంతి ఉద్యానవన శాఖ అధికారి అనూప్, బెండి శంకరరావు, సీఈఓ మన్యం సహజ ఎఫ్‌పిసిఎం రవి, సీఈఓ మాతోట వన సహజ ఎఫ్‌పిసి తదితరులు ఉన్నారు.

## బూరాడలో దళితులకు స్మశాన వాటిక లేక నానా అవస్థలు

రాజాం/రేగిడి, డిసెంబర్ 28 ప్రభాతవార్త



బూరాడ గ్రామంలో చాలా ఏళ్లుగా దళితులకు స్మశాన వాటిక లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. గ్రామంలో ఎవరు మృతి చెందిన దహన సంస్కారాలు చేయుటకు ఎటువంటి స్థలం లేకపోవడంతో చెరువుగట్టుపై చాలా దూరంగా వెళ్లవల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. గత రెండు రోజుల క్రితం రాజు దళిత యువకుడు మృతి చెందితే దహనం చేయుటకు స్మశాన వాటిక లేక చాలా ఇబ్బందులు పడ్డామని తెలిపారు. గతంలో స్మశాన వాటిక విషయంలో కలెక్టర్‌కు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పురోగతి లేదని తెలిపారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మా గ్రామానికి స్మశాన వాటికను ఏర్పాటు చేయుటకు అనువైన స్థలంను కేటాయిస్తారని కోరుతున్నాము.

శ్రీకాకుళం వార్త



## 14 గ్రామాల్లో పీసా ఎన్నికలు ఏకగ్రీవం

సీతంపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త



సీతంపేట మండలంలో 15 గ్రామాల్లో పీసా ఎన్నికలు నిర్వహించగా 14 గ్రామాల్లో పీసా ఎన్నికలు నిర్వహించగా 14 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవం అయ్యావని దాసుపురం గ్రామంలో మాత్రం ఎన్నికలు జరిగినట్లు ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి శనివారం తెలిపారు. సోమవారం మరో 17 గ్రామాల్లో పీసా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు జరిగిన పీసా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఈ సందర్భంగా పీఓ తెలిపారు.

## లోఓల్టేజ్ సమస్యను తీర్చి నేరడి గ్రామానికి నూతన వెలుగులు



కొత్తూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని నేరడి గ్రామంలో ఎన్నో రోజుల నుంచి లోవోల్టేజ్ సమస్య ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. లోఓల్టేజ్ సమస్య పరిష్కారానికి విద్యుత్ అధికారులు పలుమార్లు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో విద్యుత్ అధికారులు చేసేదేమీ లేక సమస్య పరిష్కారానికి మరో డిపి ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో లోఓల్టేజ్ సమస్య పరిష్కారమై వీధిలైట్లు సమస్య తీరడంతో పాటు కొత్త బల్బులు వేసి నేరడికి కొత్త వెలుగులు తీసుకువచ్చిన విద్యుత్‌శాఖ ఎస్ఈ, ఏడీ, ఏఈ, ఏఎల్ఎంలకు నేరడి గ్రామస్తులతో సహా టీడీపీ లీడర్లు బుడ్డ ఆదినారాయణరెడ్డి, జి.భాస్కరరావు, చంద్రయ్య, రామరాజులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు తూర్పు కాపుల ఆత్మీయ కలయిక

జలుమూరు/శ్రీకాకుళం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:



తూర్పు కాపు సామాజిక వర్గం ఆదివారం ఆత్మీయ కలయిక ఎచ్చెర్ల కేశవరెడ్డి స్కూల్ పక్కన జరుగుతుందని నిర్వాహక కమిటీ ప్రతినిధులు డోల జగన్మోహన్, సురంగి మోహనరావు, శాసపు జోగినాయాడుడు, లంక గాంధీ, ఐ.శ్రీనివాసరావు, కిలారి నారాయణరావు విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్దఎత్తున తూర్పు కాపులు సామాజిక ప్రతినిధులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి తూర్పుకాపు సామాజిక వర్గానికి చెందిన వారంతా తరలి రావాలని ప్రకటనలో కోరారు.

## ఎస్ఎస్‌సి యాక్షన్ ప్లాన్ పూర్తిస్థాయిలో అమలు చేయాలి



కొత్తూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతం లబ్బ జిటిడబ్ల్యు ఆశ్రమ పాఠశాలను ఏఎంఓ కోటిబాబు శనివారం ఆకస్మిక సందర్శన చేపట్టారు. సందర్శనలో భాగంగా విద్యార్థుల విద్యాస్థాయిని నోటుపుస్తకాలను ఆయన పరిశీలించారు. అలాగే పెండింగ్ సిలబస్‌ను తొందరగా పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు ఆయన సూచించారు. వీటితో పాటు పాఠశాల విద్యాశాఖ రూపొందించిన యాక్షన్‌ప్లాన్‌ను పూర్తిస్థాయిలో అమలు చేసి మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని లబ్బ ఆశ్రమ పాఠశాల సిబ్బందికి ఆయన సూచించారు. అనంతరం ఆయన దొండమానుగూడ జీపీఎస్‌లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.

## విద్యుత్ చార్జీల పెంపు మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిదే

### విద్యుత్ చార్జీలు వారే పెంచి ధర్నాలు చేయడం సిగ్గుచేటు

రాజాం, డిసెంబర్ 28 ప్రభాతవార్త



మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ సూచనల మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గురువాన నారాయణరావు మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపు పాపం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనని అన్నారు. నువ్వే చార్జీలు పెంచి నువ్వే ధర్నాలకు దిగడం హేయమైన చర్య అని దుయ్యపట్టారు.ఐదేళ్లలో పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి 32 వేల కోట్లు భారం మోపి ప్రజల నడ్డి విరిచారని వల్లూరు గణేష్ మండిపడ్డారు. రాష్ట్రంలో 20వేలు మెగావాట్లు గల విద్యుత్ సామర్థ్యంతో విద్యుత్ ప్లాంట్లును చంద్రబాబు హయాంలోనే నిర్మించినవే. ఇందువలనే రైతులకు ఉచిత విద్యుత్, అలాగే ఎస్సీ, ఎస్టీ కొన్ని బిసి వర్గాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నామని తెలిపారు. ఆక్వా రైతులకు 1.50 పైసలకి యూనిట్ విద్యుత్ ఇవ్వగలిగిన ఘనత చంద్రబాబుకు దక్కిందని తెలిపారు. మా నాయకుడు ఒక విజన్‌తో ముందుకు వెళ్తున్నాడని తెలిపారు. విద్యుత్ చార్జీలు పెంచాడనే నెపంతో వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆటో కోటి, కె.రవీంద్ర, రాజేష్, అప్పలనాయుడు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పాపం ముమ్మాటికీ జగన్‌దే

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

జలుమూరు/నరసన్నపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త



జగన్ అసమర్థత, అవినీతి వల్లే విద్యుత్ చార్జీలు పెరిగాయని, ఆయన తుగ్లక్ డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి తెలిపారు. విద్యుత్ చార్జీల పెంపు భారం పాపం ఎవరిదో ప్రజలు అందరూ గమనించి గడచిన ఎన్నికల్లో బుద్ధి చెప్పారని, గత టీడీపీ ప్రభుత్వం హయాంలో ఉన్న ఒప్పందాలను రద్దు చేసి కమిషన్ల కక్కుర్తి కోసం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరిట విద్యుత్ రంగాన్ని కుప్పకూల్చి ప్రజలపై భారం మోపారని, తన పార్టీ ఉనికి కోసం జగన్ సరికొత్త డ్రామాలు ఆడుతున్నారన్నారు. రూ.17వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం పెంచింది జగనేనని మండిపడ్డారు. ఆనాడు జగన్ చేసిన ఒప్పందం ఫలితమే నేడు కరెంటు చార్జీలు పెరిగాయన్నారు. ఎన్నికల తర్వాత విద్యుత్ చార్జీలు పెంచాలని ఈఆర్సీకి చెప్పింది జగన్ పాప ఫలితమే ప్రజలపై రూ.17వేల కోట్లకు పైగా విద్యుత్ చార్జీల పెంపు భారం పడిందన్నారు. కళ్లు మూసి పిల్లి పాలు తాగినట్లు.. ఇప్పుడు కరెంట్ చార్జీలు పెంచారంటూ వైసీపీ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. జగన్ అవినీతి, అసమర్థత వల్ల రాష్ట్ర ప్రజలపై డిస్కమ్‌లపై రూ.1,29,503 కోట్లు భారం పడిందన్నారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు వ్యవసాయ మోటార్లుకు మీటర్లు బిగించే కార్యక్రమానికి అడ్డుకట్ట వేశారన్నారు. 2014-19లో ఏపీని విద్యుత్ మిగులు రాష్ట్రంగా సీఎం చంద్రబాబు తీర్చిదిద్దారని తెలిపారు. ఆ ఐదేళ్లు ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీ పెంచలేదని, తమ నాయకుడి సమర్ధ నాయత్వానికి నిదర్శనమని రమణమూర్తి తెలిపారు. జగన్‌వి తుగ్లక్ డ్రామాలు, జగన్ చేసిన పాపాలు శాపాలై రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్నాయి. తప్పులన్నీ చేసేసి ఏమి ఎరుగనట్లు ధర్నాలకు దిగుతున్నాడని మండిపడ్డారు. ఇటీవల రైతుల పేరుతో నిరసన తెలిపాడని, ఇప్పుడు విద్యుత్ చార్జీల పేరుతో మరో జగన్నాటకానికి తెరతీశాడని ఎద్దేవా చేశారు. విద్యుత్ చార్జీల పెరుగుదలపై దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు మంత్రి సవిత సవాల్ విసిరారు. 6 నెలల కాలంలో తమది మంచి ప్రభుత్వమని నిరూపితమైందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు.

29 -12pg 9 cheli.qxd:29 -12pg 9 cheli.qxd 1/1/02 6:30 AM Page 1



## 2024 మేటి మహిళలు



# స్ఫూర్తిని నింపిన మహిళామణులు..

కాలం.. మరో నూతన అధ్యాయాన్ని ఆవిష్కరించడానికి సిద్ధమవుతోంది. జారిపోతున్న కాలపు క్షణాలను అపురూపంగా ఒడిసిపట్టుకొని ఉన్నతంగా ఎదిగినవారు మరికొందరు... ఉదాత్తంగా జీవనాన్ని మలుచుకున్న వారు ఇంకొందరు ఆర్థిక స్థితి గతులు ఎలా ఉన్నా వెనక్కి తగ్గే పరిస్థితులు కూడా కాలానికి ఎదురు అవకాశాలు నిలిచిపోయాయి. గుర్తుచేసుకుందాం. ఎదనిండా స్ఫూర్తిని నింపుకుందాం. ఆ గాథలను మరోమారు గుర్తుచేసుకుందాం. ఎదనిండా స్ఫూర్తిని నింపుకుందాం.

**డాక్టరమ్మ క్రీడా శిక్షణ ..** నిజామాబాద్ పట్టణంలోని బాలికల క్రీడానైపుణ్యాలను చూసి, వారి కోసం తన పేరుతోనే 2019లో ఫుట్‌బాల్ అకాడమీని ఏర్పాటు చేశారు డాక్టర్ శీలం కవితారెడ్డి. ఈ అకాడమీలో 41 మంది బాలికలకు కోచ్ పర్యవేక్షణలో శిక్షణ ఇస్తున్నారు. ఇంటర్, డిగ్రీ చదువుతున్న గ్రామీణ విద్యార్థులకు ఈ అకాడమీలో ఉచిత వసతి, ఆహారం, దుస్తులు, వైద్యసేవలను అందిస్తారు. ఇతర ప్రాంతాలలో జరిగే టోర్నమెంట్లలో పాల్గొనే క్రీడాకారులకు అవసరమైన ఖర్చులన్నీ చరిస్తున్నారు. ఈ అకాడమీ నుంచి జాతీయఅంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు ఉన్నారు.

**అమ్మాణులను కాపాడుకుంటారు..** గ్రామీణులను నిత్యం కలుపుతూ వారి సంక్షేమానికి కృషి చేస్తూ పరిష్కారాలను సూచిస్తూ మహిళా రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారు డాక్టర్ రుక్మిణరావు, హైదరాబాద్ వాసి అయిన ఈ సామాజిక కార్యకర్త డెక్కన్ డెవలపమెంట్ సొసైటీ ఆడైరక్టరుగానూ, వందకు పైగా మహిళా రైతు సంఘాలతో జాతీయ వేదిక 'మకం' సహ వ్యవస్థాపకురాలిగానూ ఉన్నారు. రీశక్తి పురస్కార గ్రహీత అయిన రుక్మిణీరావు ముప్పై ఏళ్లుగా గ్రామ్య రిపోర్స్ సెంటర్ ఉమెన్ తెలంగాణలోని మండలాల్లో 800 మంది మహిళలు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవడానికి, అలాగే ఆడపిల్లల పెంపకం పట్ల వారి వైజరిని పునరాలోచించటానికి కృషి చేస్తున్నారు.

**అమ్మలాంటి అన్నదాత కోసం..** సాయి ప్రియా చదువుకున్నది హైదరాబాద్‌లో, పోషకాహారం దాని ప్రభావవంతమైన అంశాల గురించి చర్చించడానికి 600 మంది ప్రతినిధులతో కొలంబోలో జరిగే అంతర్జాతీయ సదస్సులో పాల్గొనే అవకాశాన్ని పొందింది. ఖమ్మంవాసి అయిన పగడాల సాయి ప్రియాంక తల్లిదండ్రులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు, కూతురికి వ్యవసాయ రంగంపై ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహించారు. పొంగలలోని రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న గ్రామాలలో రైతులను కలిసి సింద్రీయ వ్యవసాయ విద్యను పరిరక్షి ంచింది. ఢిల్లీలోని ఐవిలారణ (ఇండియన్ అగ్రికల్చర్ రీసర్ ఇన్ డిగ్రీ)లో పీహెచ్‌డి ఏర్పాటు. ప్రస్తుతం జహీరాబాద్ "కృషి జ్ఞాన వ్యవసాయ అగ్రికల్చర్ ఎక్స్ టిన్షన్ సైంటిస్ట్‌గా పనిచేస్తోంది. విభిన్న ఆలోచనలు గల సాయి ప్రియాంక కొత్త దారిలో ప్రయాణించడమే కాదు తన తోటివారి స్ఫూర్తిగా నిలుస్తోంది.

**సవాళ్లే పట్టాలెక్కించేది...** దక్షి ణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ (పిసిసిఎమ్)గా భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ సీనియర్ అధికారిగా కె.పద్మజ ఈ ఏడాది ఆగస్టులో నియమితుల య్యారు. 1991 ఐఆర్ సీఆర్‌లో మొట్టమొదటి మహిళా పిసిసిఎం, ఉద్యోగంలో మహిళగా ఎదుర్కొన్న వివక్షను వివరించారు. సమస్యలు వచ్చేదే మనల్ని ధైర్యంగా ఉంచడానికి, మనకు ఏం కావాలో స్పష్టత ఉంటే ఆ పని కూడా సులువు అవుతుంది అని అన్నారు.

**'మారతాను' అనుకుంటే మాదథాన్ గెలిచినట్టే! .......**
జీవనశైలిని మార్చుకోవాలన్న ఒకే ఒక ఆలోచనతో ఇండియా ఫాసిస్ట్ మారథాన్ రన్నర్గా తినకై తాను ఓ గుర్తింపును సాదించారు కవితారెడ్డి. 50 ఏళ్ల వయసులో ఆరు ప్రపంచ మారథాన్లను పూర్తి చేసి, స్టార్ మెడల్స్‌ను సొంతం చేసుకున్నారు. హైదరాబాద్‌తో పాటు దేశంలోని అన్ని ప్రధానాలలో మాందాస్ రెన్స్‌లో పాల్గొంటున్న కవితారెడ్డి పదేళ్ల క్రితం వరకు గృహిణిగా బాధ్యతల నిర్వహణలో ఉన్నారు. ఆరోగ్యకరమైన జీవనం కోసం జిమ్‌లో చేరి, అటు నుంచి మారదాన్ రన్నర్ దేశ విదేశాల్లో మహిళల్లో క్రీడాస్ఫూర్తిని నింపుతున్నారు.

**అన్నీ తానై.. తానే నాన్నయి........** వ్యవసాయం చేసే తండ్రి అనారోగ్యంతో చనిపోత డిగ్రీ చదువుతున్న అతని చిన్న కూరులు ల రైతు భువనగిరి జిల్లా రాజాపేట మండలం నర్సాపురం గ్రామ వాసి అఖిల ఉన్న రెండెకరాల భూమిని సాగుతో బాధపడుతున్న తల్లినీ, నాయినమ్మనూ సంరక్షి స్తోంది. పనులకు ట్రాక్టర్ నడుపుతూ, వ్యవసాయం పరీక్షలకు సిద్ధపడుతోంది. తండ్రిలేని లోటును తీర్చుతూ కుటుంబానికి అండగా నిలబడింది.

**నానన్న గురించి రాస్తా!**
పన్నెంళ్ళు అమ్మాయి పదహారేళ్ల అమ్మాయి గురించి కథలుగా రాసి, దానిని బురీగాఅందరికి ముందుకు ఏడవ తరగతి చదువుతున్న అక్షయిన్ రెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మనవరాలైన అక్షయి తాను సమాజంలో ఉన్న గాథలను కదలుగా పరిచయం చేస్తాను, నానమ్మ గురించి రాస్తాను.. అంటూ తన భవిష్కర ఆ ముందుంచింది. ఆటపాటలతో రోజులు గడిపి ఎంతో మంది పిల్లల మధ్య ఉంటూనే ప్రపంచంలో పేర్లు పుస్తకాలు చదువుతూ, క్రీడల్లో రాణిస్తూ తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్గాన్ని రూపొందించు కుంటూ. నోవాలు నిలుస్తోంది. చిన్నపిల్లలైన పెద్ద కలలు కనవచ్చు అంటూ తన పుస్తకాన్ని చూపుతూ బావితరానికి చెబుతాం.

**చైతన్య లహరి..** బాసర ట్రిపుల్ ఐట్ ఆర్జీయూకిట్లో ఫైనలియర్ చదువుతోంది లహరి, కూటిలో బ్లాక్ బెల్ట్ కిక్ బాక్సింగ్ ప్రావీణ్యం సాదించింది. వేలో ఇండియాలో ఉషూ ప్లేయర్గా సత్తా చాటింది. అత్యవసరంగా రక్తం అవసరం ఉన్నవారికి సిద్ధిపేటలో 'టహరి బ్లడ్ ఫౌండేషన్' ఏర్పాటు చేసింది. నేర్చుకున్న ఆత్మరక్షణ విద్యలను విద్యార్థులకు నేర్పిస్తోంది. తేటి విద్యార్థులకు అండగా నిలిచేందుకు 'హోప హౌజ్ ఫౌండేషన్' కార్యక్రమం జరుగుతోంది. ✶

## తిరుప్పావై

### 14వ పాశురము



ఉజ్జళ్ కపుళైక్కడై
తోట్టత్తువావియుళ్
శెజ్జకునీర్ వాయ్నెకిళున్దు అమ్బల్
వాయ్ కూమినకాణ్,
శెంగల్ పొడిక్కూటై వెణ్ణల్
తవత్తవర్
తంగళ్ తిరుక్కోయిల్ శింగిడువాన్
పోకిన్గార్,
ఎంగళై మున్నమ్ ఎళుప్పువాన్
వాయ్ పేశుమ్,
నంగాయ్ ! ఎళున్దిరాయ్ !
నాణాదాయ్ !
నావుడైయాయ్! శంగొడు శక్కర
మేన్దుమ్ తడక్కైయన్,
పంగయక్కణ్ణానై ప్పాడేలో
రెమ్బావాయ్.

ఎఱ్ఱతామరలు వికసించినవి. నల్లకలువలు ముడుచుకొన్నవి. జేగురురాళ్ళ పొడితో రంగు అద్దిన వస్త్రమ లతో తెల్లని పలువరుస కలిగిన సన్యాసులు తమ దేవాల యమునకు ఆరాధన చేయుటకు పోవుచున్నారు.
ఓ పరిపూర్ణురాలా, ఓ సిగ్గులేనిదానా, ఓ మాట నేర్పు గలదానా మధురముగా మాటలాడుదానా శంఖ చక్రముల ధరించిన పొడవైన బాహువులగల పుండరీకాక్షుని భజించుటకు రావమ్మా అని వెలుపలి గోపికలు లోపలి గోపికను మేల్కొ లుపుతున్నారు.
ఫలం: "జ్ఞానము కలుగుతుంది"

## రంగవల్లి





- సిందూష
కె.ఆర్.ఆర్ హిల్స్

20 చుక్కలు
4 వరసలు
ఇటు అటు వదిలి 4 వరకు





వకుళాభరణం స్నేహలత,
మల్కాజిగిరి,
హైదరాబాద్

15 చుక్కలు 6 వరుసలు
పైన సూటిచుక్కలు 5 వచ్చే వరకు
కింద 5 చుక్కలు 2 వరుసలు

## చెలి చిట్కా

- ఉలిపిరి వున్నవారు వులపిర్లు వున్నచోట ఉత్తరేణి ఆకు రుద్దాలి. ఇలా ప్రతిరోజూ కొంతకాలం చేస్తే మంచి ఫలితం ఉంటుంది.
- బార్లీగింజలను బాగా ఉడకబెట్టి ఆ నీళ్లలో పాలు పంచదార వేసుకొని రోజూ రెండుపూటలా త్రాగితే వేడి ఎక్కువగా ఉన్నవారికి మంచి ఫలితం ఉంటుంది.
- వేడిచేసినవారు బొడ్డునకు నీరుసున్నం వేసుకుంటే (రాయుట) వేడి 10 నిముషా లలో తగ్గి పోతుంది. ✶


# రుచికరమైన కేకులు!

కొత్త సంవత్సరం అనగానే ఇళ్ల మీద స్టార్ల మెరుపులు. శాంటాక్లాజ్ ఇచ్చే కానుకలను తలచుకుని పిల్లల ముఖాల్లో మైమరపులు. ఇక వంటల సందడి గురించి ఎంత చెప్పినా తక్కువే ఎప్పుడు చేసే డోనట్స్, డైమండ్ బిస్కెట్స్ తో పాటు ఈ స్పెషల్ కేక్స్ లో కొన్ని చేసి చూడండి...

### బ్లాక్ ఫారెస్ట్ కేక్ ..

కావలసినవి: మైదా కప్పున్నర, కోకోవా పావు కప్పు, బేకింగ్ పౌడర్ చెంచా, బేకింగ్ సోడా అర చెంచా, ఉప్పు చిటికెడు, పంచదార పొడి కప్పు + పావు కప్పు + 3 టేబుల్‌స్పూన్లు, పాలు కప్పు బటర్ ముప్పావు కప్పు, వెనీలా ఎసెన్స్ అర కప్పు, క్రీం 2 కప్పులు, చాక్లెట్ బార్ 1 కొద్దిగా, చెర్రీపండ్లు9, చెర్రీపండ్ల ముక్కలు

తయారీ: చెర్రీపండ్ల ముక్కల్లో 3 టేబుల్స్పూన్ల పంచదార, కొన్ని నీళ్లతో చెర్రీ సిరప్ చేయాలి. చాక్లెట్బార్ను తరగాలి. కప్పు పంచదారపొడిలో బటర్ వేసి బీట్ చేయాలి. అందులో మైదా, కోకోవా, పాలు, ఉప్పు, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, సగం వెనీలాఎసెన్స్ వేసి కలపాలి. దీన్ని కేక్ ప్యాన్‌లో 180 డిగ్రీల వద్ద 30 నిమిషాలు బేక్ చేయాలి. చల్లారాక.. చెర్రీ సిరప్ను లేయర్లా వేయాలి. క్రీంలో పావుకప్పు పంచదార, మిగిలిన వెనీలా కలపాలి. ఇందులో కొంత భాగాన్ని పైపింగ్ బ్యాగ్లో వేయాలి. మిగిలిన క్రీంను కేక్ మీద లేయర్ల అదొకటి, ఇదొకటి చొప్పున ఇంకో రెండు పొరలు వచ్చాక.. పైన వేసి, దాని మీద చెర్రీసిరప్ ఇలా.. చెర్రీపండ్లు, మధ్యలో కొన్ని చాక్లెట్ కర్ల్స్ వేసి మిగిలినవి కేక్ చుట్టూ అద్దాలి. పైపింగ్ బ్యాగ్లో ఉన్న క్రీంతో అందంగా బోర్డర్లు, పూలు, డిజైన్లు వేసి.. కొంతసేపు ఫ్రిజ్‌లో ఉంచితే నోరూరించే ఖబ్లాక్ ఫారెస్ట్ కేక్ రెడీ.



### కుక్కర్ కేక్ ..

కావలసినవి: మైదాపిండి కప్పున్నర, పాలు కప్పు, పంచదార ముప్పావు కప్పు, వెన్న అర కప్పు, వెనిగర్, బేకింగ్ పౌడర్ చెంచా చొప్పున, బేకింగ్ సోడా అర చెంచా, ఉప్పు చిటికెడు, వెనీలా ఎసెన్స్ కొద్దిగా, చాక్లెట్ చిప్స్ 100 గ్రాములు



**తయారీ:** ఏడంగుళాల కేక్ ట్రెను వెన్నతో గ్రీజ్ చేసి.. కాస్త పిండి జల్లి అంతటా పరచుకునేలా అటూ ఇటూ కదిలించాలి. ప్రెషర్ కుక్కర్లో ఉప్పు వేసి.. దాని మీద చిన్న స్టాండ్ ఉంచి మూత పెట్టి వేడిచేయాలి. మిక్సింగ్ బౌల్లో మైదాపిండి, పంచదార, పాలు, వెన్న, వెనిగర్, ఉప్పు, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడాలను కలపాలి. ఈ మిశ్రమాన్ని కేక్ ట్రేలో వేసి రెండుసార్లు. కుదించి నట్లు చేసి.. పటకారుతో కుక్కర్లో ఉంచాలి. గ్యాస్‌కట్, వెయిట్ లేకుండా మూతపెట్టి సన్న సెగ మీద సుమారు గంట సేపు ఉడికించాలి. చల్లారాక స్లైసులుగా కట్ చేసుకోవాలి.



### కాఫీ కేక్ ..

కావలసినవి. కేక్ పిండి కోసం మైదాపిండి 3 కప్పులు, పంచదార రెండుంబావు కప్పులు, అన్సాల్టెడ్ బటర్, క్రీం కప్పు చొప్పున, చిక్కటి పాలు పావు కప్పు, బేకింగ్ పౌడర్ ముప్పావు చెంచా, బేకింగ్ సోడా, ఉప్పు అర చెంచా చొప్పున, గుడ్లు 4, వెనీలా ఎక్స్‌ట్రా ట్రాక్ట్ సరిపోతుంది.టాపింగ్ కోసం: మైదాపిండి, బ్రౌన్ షుగర్ కప్పు చొప్పున, అన్సాల్టెడ్ బటర్ అర కప్పు, దాల్చిన చెక్క పొడి చెంచా, ఉప్పు చిటికెడు
**లేయర్ కోసం:** పంచదార పావు కప్పు, మైదాపిండి టేబుల్ స్పూన్, దాల్చిన చెక్క అర
**తయారీ:** చిన్న పాత్రలో మైదా, దాల్చినచెక్క పొడి, బటర్, ఉప్పు, బ్రౌన్ షుగర్లను కలిపి పక్కనుంచాలి. మరో పాత్రలో పంచదార, దాల్చినచెక్క పొడి, మైదాలను కలపాలి. మిక్సీ జార్‌లో మైదాపిండి, పంచదార, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, ఉప్పు, బటర్ వేసి రెండుసార్లు తిప్పాలి. మరో జార్లో క్రీం, పాలు, గుడ్లు, వెనీలాలను గ్రైండ్ చేయాలి. ఈ పిండిలో సగభాగాన్ని వెన్న రాసిన కేక్ ప్యాన్‌లో సమంగా సర్ది.. దాల్చినచెక్క పొడి కొంత చల్లాలి. దాని మీద మిగిలిన పిండి వేసి.. పైన తక్కిన దాల్చినచెక్క పొడి చల్లాలి. ఈ పొర మీద మైదా, బ్రౌన్ షుగర్ మిశ్రమం పరిచినట్లు చేసి.. అవెన్‌లో 350 డిగ్రీల ఫారెన్‌హీట్ వద్ద 55 నిమిషాలు బేక్ చేయాలి. ఆవెన్ లోంచి తీసి.. గది ఇంటికి వచ్చాక పాలిథిన్ కవర్ కప్పి రెండు గంటలు ఫ్రిజ్‌లో ఉంచితే ఖికాఫీ కేక్ తిని ఆనందించవచ్చు.



### కోకోనట్ కేక్ ..

**కావలసినవి:** కొబ్బరి తురుము, ఉప్మారవ్వ, మైదాపిండి, ఆరెంజ్ జ్యూస్ కప్పు చొప్పున, పంచదార కప్పున్నర, వెజిటబుల్ ఆయిల్ పావు కప్పు, ఉప్పు చిటికెడు, కోడిగుడ్లు 4, బేకింగ్ పౌడర్ చెంచా, వెన్న, నిమ్మరసం టేబుల్ స్పూన్ చొప్పున
**తయారీ:** మిక్సింగ్ బౌల్లో కొబ్బరి తురుము, మైదా, ఉప్మారవ్వ, ఉప్పు, బేకింగ్ పౌడర్లను బాగా కలిపి పక్కనుంచాలి. ఆరెంజ్ జ్యూస్లో పచ్చ సొన, వెజిటబుల్ ఆయిల్ వేసి బీట్ చేసి.. కొబ్బరి మిశ్రమంలో కలపాలి. మరో పాత్రలో తెల్లసొన, పంచదారలను ఎలక్ట్రిక్ మిక్సర్తో కలపాలి. మెత్తటి పేస్టులా అయ్యాక.. దీన్ని కూడా కొబ్బరి మిశ్రమానికి జతచేసి కలియబెట్టాలి. అందులో నిమ్మరసం జోడించి ఇంకోసారి కలిపి.. వెన్న రాసిన ప్యాన్‌లో సమంగా సర్దాలి. అవెన్లో 180 డిగ్రీ సెల్సియస్ వద్ద 30 నిమిషాలు బేక్ చేయాలి. బయటకు తీసి.. కాస్త కొబ్బరి తురుము చల్లాలి. అంతే.. ఖికోనట్ కేక్ తిని ఆనందించడమే తరువాయి.



### లెమన్ కేక్ ....

**కావలసినవి.** మైదాపిండి కప్పున్నర, పంచదార కప్పు, పాలు ముప్పావు కప్పు, వెన్న ఆర కప్పు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ తగినంత, గుడ్లు 2, బేకింగ్ పౌడర్ చెంచా, నిమ్మరసం, లెమన్ జెస్ట్ టేబుల్ స్పూన్ చొప్పున రువా.
**తయారీ,** పంచదార, వెన్నలను ఎలక్ట్రిక్ మిక్చర్ కలపాలి. అందులో కోడిగుడ్లు, వెనీలా ఎక్స్ ట్రాక్ట్ జతచేసి మళ్లీ కలపాలి. మరో పాత్రలో మైదా, బేకింగ్ పౌడర్లను కలపాలి. దానికి పాలు, నిమ్మరసం, లెమన్ జెస్ట్ జతచేసి మెత్తటి పేస్టులా చేయాలి. ప్యాన్‌లో వెన్న రాసి.. మిశ్రమాన్ని సమంగా సర్దాలి. అవెన్ను హీట్ చేసి.. 175 డిగ్రీల సెల్సియస్ వద్ద 35 నిమిషాలు బేక్ చేస్తే... 'లెమన్ కేక్' తయారైనట్లే. ✶

మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్- 80.
Gmail: cheli@vaartha. com

# ఇన్సులిన్ సూది గుండెకు చేటు

**ఇన్సులిన్ సూది..**
గుండెకు చేటుడయాబెటిస్ రోగులు లేని వీధి లేదు. దేశంలో రోజు రోజుకూ చక్కెర వ్యాధిగ్రస్తులు పెరిగిపోతున్నారు. దీని నివారణ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరికి ఇన్సులిన్‌తో జీవితకాలం నెట్టుకురావాల్సిన దుస్థితే. ఇప్పటికి ఇన్సులిన్‌కి ప్రత్యామ్నాయం లేదు. డయాబెటిస్‌తోపాటు ఎన్నో ఇబ్బందులు పడుతున్న వారికి మరో చేదువార్త చెప్పారు ఫిన్లాండ్‌లోని కువోపి యూనివర్సిటీ హాస్పిటల్ వైద్యులు. ఇన్సులిన్ ప్రభావం వల్ల గుండె కవాటాల పనితీరు తగ్గుతుందని వాళ్లు నిర్వహించిన ఓ అధ్యయనంలో గుర్తించారు. ఇన్సులిన్ ఉపయోగిస్తున్న 45 ఏళ్ల పైబడిన రోగుల గుండె పనితీరుపై వాళ్లు అధ్యయనం చేశారు. ఇన్సులిన్ ప్రభావం వల్ల ధమని కుంచించుకుపోతున్నట్లుగా గమనించారు. ఇలా జరగడం వల్ల ధమని పూర్తిగా తెరుచుకోదు.అప్పుడు గుండె నుంచి శరీరానికి జరిగే రక్త సరఫరాకు ఆటకం కలుగుతుంది. దీంతో గుండె విఫలమవడం (హార్ట్ ఫెయిల్యూర్) జరగుతుందని, చివరికి ప్రాణహానీ ఉంటుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్య మొదలైనప్పుడు గుండె కొట్టుకోవడం (పంపింగ్) కొంచెం కష్టంగా ఉంటుంది. (అధిక) రక్తపోటు, వికలం చెందిన ధమనులు ఉన్నవాళ్లు డయాబెటిస్ వల్ల ఇన్సులిన్ తీసుకుంటూ ఉంటే ధమని మూసుకుపోయే ప్రమాదం మరింత తీవ్రంగా ఉంటుందని కూడా ఈ పరిశోధకులు చెబుతున్నారు.

డయాబెటిస్ రోగులు లేని వీధి లేదు. దేశంలో రోజు రోజుకూ చక్కెర వ్యాధిగ్రస్తులు పెరిగిపోతున్నారు. దీని నివారణ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరికి ఇన్సులిన్‌తో జీవితకాలం నెట్టుకురావాల్సిన దుస్థితే. ఇప్పటికి ఇన్సులిన్‌కి ప్రత్యామ్నాయం లేదు. డయాబెటిస్‌తోపాటు ఎన్నో ఇబ్బందులు పడుతున్న వారికి మరో చేదువార్త చెప్పారు ఫిన్లాండ్‌లోని కువోపి యూనివర్సిటీ హాస్పిటల్ వైద్యులు. ఇన్సులిన్ ప్రభావం వల్ల గుండె కవాటాల పనితీరు తగ్గుతుందని వాళ్లు నిర్వహించిన ఓ అధ్యయనంలో గుర్తించారు.



# పెదిమలు పగిలితే ఏం చేయాలి

- పెదిమలు పగిలితే వెన్నపూసగాని, నెయినయగాని రాసేనత మపెదిమలు పగలడం తదగ్గుతుంది.
- పినట్ బట్టర్, కోకో బట్టర్గాని అప్లై చేస్తే పెదిమలు పగుళ్లపోతాయి.
- గులాబి రేకులు నూరకి పాలమీగడ కలిపి పెదవులకు రాస్తే పగుళ్ళుపోతాయి.
- పాలమీగడలో గ్లిజరన్ రెండుచుక్కలు కలిపి పెదవులకు రాస్తే పగళ్ళుపోతాయి. 5. గ్లిజరిన్ రెండు చుక్కలు, నిమ్మరసం అరస్పూన్ ఈ రెంటి విశ్రమాల్ని పెదవులకు రాసి పావు గంట తర్వాత కడుగుకోవాలి. పగుళల్ళు తగుతాయి
- జాజికాయ, పొడిపసుపు, నెయ్యి సమభాగాలుగాచేసి కలిపి పెదవులకు రాస్తే పగుళ్ళుపోతాయి. ✶

తెర

# ఈ నెల 30న 'సంక్రాంతికి వస్తున్నాం'

విక్టరీ వెంకటేష్ హైలీ యాంటిసిపేటెడ్ హోల్సమ్ ఎంటర్ టైనర్ సంక్రాంతికి వస్తున్నాం. బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. మొదటి రెండు పాటలకు చార్ట్‌బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు గ్లోబల్ టాప్ 20 వీడియోస్ లిస్టులో ప్రవేశించగా, సెకండ్ సింగిల్ మీను కూడా అన్ని మ్యూజిక్ చార్టులలో అగ్ర స్థానంలో ఉంది. మేకర్స్ థర్డ్ సింగిల్ బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ అప్డేట్ ఇచ్చారు. డిసెంబర్ 30న పొంగల్ సాంగ్‌ని రిలీజ్ చేయనున్నారు. సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ హీరో వెంకటేష్, హీరోయిన్స్ మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ కలర్ ఫుల్, సిగ్నేచర్ డ్యాన్స్ మూమెంట్‌తో కనిపించడం అదిరిపోయింది. ఈ సాంగ్ కోసం భీమ్స్ సిసిరోలియో సంక్రాంతి ఫెస్టివల్ వైబ్‌ని హైలైట్ చేసే మరో అద్భుతమైన నంబర్‌ని కంపోజ్ చేశారు. విక్టరీ వెంకటేష్ స్వయంగా ఈ పాట పాడటం బిగ్గెస్ట్ ఎట్రాక్షన్. ఈ ఎనర్జిటిక్, కలర్‌ఫుల్ నంబర్‌కు భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ సాంగ్ సినిమా మెయిన్ హైలైట్‌లలో ఒకటిగా ఉంటుంది. ఈ చిత్రంలో వెంకటేష్ ఎక్స్ పోలీస్ పాత్రలో, ఐశ్వర్య రాజేష్ అతని భార్యగా, మీనాక్షి చౌదరి ఎక్స్‌లవర్‌గా కనిపించనున్నారు. దిల్ రాజు సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమా టోగ్రఫీని సమీర్ రెడ్డి నిర్వహిస్తుండగా, ఎ.ఎస్. ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్రలిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, వీటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్.



# 'ఓ చెలియా మూవీ ఫస్ట్ లుక్ లాంచ్

ఎస్ ఆర్ ఎస్ క్రియేషన్ పతాకం పై నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య హీరో హీరోయిన్లుగా నాగ రాజశేఖర్ దర్శకత్వంలో రూపా శ్రీ, చంద్రమోళి సంయుక్తంగా నిర్మించిన చిత్రం ఓ చెలియా.ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ను జూబ్లీహిల్స్ రోడ్డునెం 5లో ఉన్న హైరిస్‌స్టూడియోలో నటులు కుడితి శ్రీనివాస్,సతీష్ సారిపల్లె చేతులు మీద ఓపెన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ రూపశ్రీ అండ్ చంద్రమోళిమాట్లాడుతూ, ఎస్‌ఆర్‌ఎస్ మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పైన ఈ మూవీ నీ నిర్మిస్తూ ఉన్నాం. ఈ ఓచెలియా సినిమాకి డైరెక్టర్ నాగ రాజశేఖర్ రెడ్డి చాలా కష్టపడ్డారు. అంతా తానే చూసుకొంటూ ఎక్కడ రాజీపడకుండా టైం వేస్ట్ చేయకుండా మంచి టీం నీ సెలెక్ట్ చేసుకొని అనుకొన్న రీతిలో ఔట్పుట్ తీసుకొచ్చారు అన్నారు. డైరెక్టర్ నాగ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రొడ్యూసర్ చంద్రమోళి ఓ చెలియా స్టోరీ లైన్ విని చాలా బాగా ఉంది అని తన ఫ్రెండ్ సహకారంతో ఈ సినిమానీ నిర్మించారు. ఎక్కడ రాజీపడకుండా మంచి ఔట్‌పుట్ కోసం బాగా సపోర్ట్ చేశారు. హీరో నాగ ప్రణవ్ తను డాక్టర్‌గా చదువుతూ యాక్టింగ్ అంటే ఎంతో ప్యాషన్‌తో తన మొదటి సినిమా అయినా కొత్త యాక్టర్ లా కాకుండా ఒక సీనియర్ యాక్టర్ లా సింగిల్ టేక్‌లో డైలాగ్స్ చెప్పడం గానీ, డ్యాన్స్‌లో స్టెప్స్ గానీ, ఫైట్స్ గానీ ఈజీగా సింగిల్ టేక్‌లో చేస్తూ ఫుల్ ఎనర్జీతో చాలా బాగా చేశారు అన్నారు. హీరోయిన్ కావేరి కర్ణిక మాట్లాడుతూ, నాకు హీరోయిన్‌గా ఛాన్స్ ఇచ్చిన డైరెక్టర్ శేఖర్ సార్‌కి నా కృతజ్ఞతలు. ఈ ఓ చెలియా స్టోరీ లైన్ చాలా భాగా ఉంది. నాకు హీరోయిన్‌గా సక్సెస్ ఇస్తాది అని గెట్టి నమ్మకం ఉంది. ఇందులో సాంగ్స్ చాలా చాలా భాగా ఉన్నాయి. ఇందులో నన్ను కెమరామెన్ సార్ చాలా అందంగా చూపించారు. మా హీరో నాగ ప్రణవ్ మొదటి సారి యాక్టింగ్ చేస్తునట్టు అనిపించదు. ఎంతో భాగా చేశారు. నాతో పాటు ఆక్ట్ చేసిన ఆర్టిస్టు లందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. హీరో నాగ ప్రణవ్ మాట్లాడుతూ, తెలుగు సినిమాకి నాకి సరైన కథ కోసం ఎదురుచూస్తున్న టైమ్‌లో వచ్చింది ఓ చెలియ చాలా అద్భుతమైన లవ్ స్టోరీనీ డైరెక్టర్ రెడ్డి సార్ చెప్పారు అన్నారు. సీనియర్ యాక్టర్ అజయ్ ఘోష్ ఇందులో ఇండస్ట్రీలో ఇప్పటి వరకు చేయని వెరైటీ స్పెషల్ రోల్ చేస్తున్నారు. చాలా బాగా సపోర్ట్ చేశారు. కుడితి శ్రీనివాస్, సతీష్ చాలాబాగా సపోర్ట్ చేశారు. మా ఇంకో హీరోయిన్ ఆద్య ఎంతో బాగా ఆక్ట్ చేసింది అన్నారు. కుడితి శ్రీనివాస్ మాట్లాడుతూ, డైరెక్టర్ నాగ రాజశేఖర్ రెడ్డి నాకు మంచి రోల్ ఇచ్చారు. ఓ చెలియా స్టోరీ లైన్ చాలా భాగా ఉంది అని ఎక్కడ సీన్ విష యంలో కాంప్రమైజ్ అవ్వకుండా ఔట్పుట్ వచ్చేంత వరకు నీట్‌గా ఎక్స్‌ప్లయిన్ చేసి ఔట్పుట్ రాబట్టుకొనేవాడు అని డైరెక్టర్ గురించి చెప్పారు.



# కన్నడ చిత్రం 'పిఎంఎఫ్49'

శాండల్‌వుడ్ గోల్డెన్ స్టార్ గణేష్, తన మూవీ కృష్ణం ప్రణయ సఖి ఇటీవల 100 రోజులు జరుపుకున్న థియేట్రికల్ బ్లాక్‌బస్టర్ విజయంతో దూసుకుపోతున్నాడు. ఇప్పుడు ఆయన తన అభిమానులకు ఎక్సయిటింగ్ వార్తను అందించారు. గణేష్ అప్ కమింగ్ కన్నడ చిత్రం 'పిఎంఎఫ్49' కోసం ప్రతిష్టాత్మకమైన తెలుగు నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కోలాబ్రెట్ అవుతున్నారు. కార్తికేయ 2, వెంకీ మామ, ఓ బేబీ, ధమాకా న్యూసెన్స్ వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌లను అందించిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలుగు చిత్ర పరిశ్రమకు గణనీయమైన సహకారం అందించింది. 'పిఎంఎఫ్49'తో, వారు గణేష్ లీడ్ రోల్‌లో గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించడం ద్వారా కన్నడ సినిమా పట్ల తమ నిబద్ధతను చాటారు. టీజీ విశ్వప్రసాద్ నేతృత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ హై క్వాలిటీ స్టోరీ టెల్లింగ్, అత్యాధునిక నిర్మాణం ద్వారా కన్నడ సినిమాను మరో లెవల్‌కి తీసుకు వెళ్లడానికి అంకిత భావంతో ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ కన్నడ సినిమా అపారమైన సామర్థ్యాన్ని ఒక బిగ్ స్టేజ్‌పై ప్రెజెంట్ చేయాలనే వారి లక్ష్యాన్ని తెలియజేస్తోంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ బి. ధనంజయ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం యూనిక్ అండ్ లార్జ్ దెన్ లైఫ్ స్టోరీగా వుండబోతోంది. నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నారు. ఈసినిమా టైటిల్, నటీనటులు, ఇతర సాంకేతిక వివరాలు త్వరలో మేకర్స్ తెలియ జేస్తారు.



మృణాల్ ఠాకూర్ నయా లుక్



దర్శ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ నెల 27వ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణతో విడుదలైన అన్ని చోట్ల విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. డ్రింకర్ సాయి సినిమా సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాక్టర్

# 'డ్రింకర్ సాయి' సక్సెస్ మీట్

రాజేశ్ ఫుల్లి మాట్లాడుతూ, మా డ్రింకర్ సాయి సినిమాను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థ్యాంక్స్. నేను నా ఫ్యామిలీతో కలిసి ఈ మూవీ చూసేందుకు థియేటర్ కు వెళ్లాను. మూవీ క్లైమాక్స్‌లో మా వైఫ్ ఎమోషనల్‌గా ఫీలై ఏడవటం చూశాను. మా మూవీ యూత్‌తో పాటు మహిళలకు బాగా నచ్చుతోంది. మా మూవీని మరింతగా ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. డీవోపీ ప్రశాంత్ అంకిరెడ్డి మాట్లాడుతూ, డ్రింకర్ సాయి సినిమాకు వస్తున్న టాక్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. డీవోపీగా నాకు డ్రింకర్ సాయి సినిమా మంచి పేరు తీసుకొచ్చింది. మా నాన్న ఫోన్ చేసి మూవీ చాలా బాగుంది, గర్వంగా ఉంది అని చెప్పారు. మహిళలు మా మూవీకి బాగా కనెక్ట్ అవుతున్నారు. ఇలాంటి మంచి చిత్రాలకు మీరు ఇంకాస్త ఆదరణ ఇస్తే మరిన్ని చిన్న చిత్రాలు రూపొందే అవకాశం ఉంటుంది. మరో 40, 50 మంది కొత్త వాళ్లకు అవకాశాలు వస్తాయి. మూవీ చూడని వారు థియేటర్స్ కు వెళ్లి డ్రింకర్ సాయి సినిమా చూడాలని కోరుతున్నా అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీవసంత్ మాట్లాడుతూ, డ్రింకర్ సాయి సినిమాకు మా ఆశించి నట్టే మంచి రెస్పాన్స్ వస్తోంది. నా ఫ్రెండ్, డైరెక్టర్ కిరణ్‌కు కంగ్రాట్స్, అలాగే టీమ్ అందరికీ నా విషెస్ చెబుతున్నా. ఈ సినిమాను ఎంతవరకు ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాలో అంత వరకు మా ప్రొడ్యూసర్స్ ప్రయత్నం చేశారు. డే 1 మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. సినిమా చూసిన ఆడియెన్స్ వాళ్లంతట వాళ్లే వచ్చి మేము మా రెస్పాన్స్ చెబుతాం అని ముందుకొస్తున్నారు అన్నారు. ప్రొడ్యూసర్ బసవరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ, నేను ఈ మూవీ ప్రొడ్యూసర్ అయినా ఫస్ట్ టైమ్ మీడియా ముందుకు వస్తున్నాను. భారత సేవా సహకార ఫోరమ్ అనే సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా. లాక్ డౌన్ లో నేను చేసిన సేవలకు మోస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా అనే అవార్డ్ వచ్చింది. పద్మశ్రీ పురస్కారానికి ఫైనల్ లిస్ట్ దాకా నా పేరు వెళ్లింది. ఇలాంటి సేవభావమున్న నేను డ్రింకర్ సాయి టైటిల్ తో సినిమా చేసినప్పుడు కొందరు మిత్రులు సందేహాలు వెలిబుచ్చారు. కానీ ఈ సినిమా ద్వారా ఒక మంచి సందేశాన్ని ఇస్తున్నామని వారికి చెప్పాను అన్నారు.



# 'డ్రీమ్ క్యాచర్' ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్

ప్రశాంత్ కృష్ణ, అనీషా ధామ, శ్రీనివాస్ రామిరెడ్డి, ఐశ్వర్య హోల్కల్, తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా డ్రీమ్ క్యాచర్. ఈ చిత్రాన్ని సియెల్ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై దర్శకుడు సందీప్ కాకుల రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న డ్రీమ్ క్యాచర్ సినిమా జనవరి 3న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవోపీ ప్రణీత్ గౌతమ్ నందా మాట్లాడుతూ, డ్రీమ్ క్యాచర్ సినిమాకు వర్క్‌చేసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ సందీప్ కు థ్యాంక్స్. ట్రైలర్ చూశారు కదా మీకు బాగా నచ్చిందని ఆశిస్తున్నా. జనవరి 3న మామూవీని థియేటర్స్‌లో చూసి ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. ట్రైలర్ మ్యూజిక్ చేసిన వెంకటేష్ మాట్లాడుతూ డ్రీమ్ క్యాచర్ సినిమాలో ర్యాప్ సాంగ్ చేయాలన్న ఆలోచన సందీప్ ఇచ్చారు. ఈ పాటకే కాదు మొత్తం సినిమా అంతా చాలా ఫ్రీడమ్ ఇచ్చి తన టీమ్ కొన్ని సజెషన్స్‌తో వర్క్ చేయించుకున్నారు. ఎడిటింగ్ టైమ్‌లో ఈ సినిమాను వందసార్లు చూశాను. ప్రతిసారీ కొత్తగా అనిపించింది. ఆర్టిస్టులు ప్రశాంత్, అనీషా, శ్రీనివాస్ బాగా నటించారు. అన్నారు. ట్రైలర్ మ్యూజిక్ చేసిన సిద్ధార్థ్ కాకుల మాట్లాడుతూ ట్రైలర్‌లో ఒక మంచి బీట్ తో లౌడ్ గా మ్యూజిక్ వినిపించే సాంగ్ కావాలని సందీప్ అడిగాడు. అలా ఈ ర్యాప్ సాంగ్ చేశాం. ఈ పాట మీ అందరికీ నచ్చడం హ్యాపీగా ఉంది అన్నారు. యాక్టర్ నాగరాజు మాట్లాడుతూ, డ్రీమ్ క్యాచర్ సినిమాలో నిఖిల్ అనే క్యారెక్టర్‌లో నటించాను. ఈపాత్రలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ సందీప్‌కు థ్యాంక్స్. జనవరి 3న మీరంతా థియేటర్స్‌కు వచ్చి తప్పకుండా మూవీ చూస్తారని కోరుకుంటున్నా అన్నారు. యాక్టర్ శ్రీనివాస్ రామిరెడ్డి మాట్లాడుతూ, డ్రీమ్ క్యాచర్ సినిమాలో కార్తిక్ అనే క్యారెక్టర్ చేశాను. మనమంతా జీవితంలో ఏదో ఒక సందర్భంలో జరిగిన ఇన్సిడెంట్‌లో స్ట్రక్ అయి పోయి ఉంటాం. ఆ ఘటన జరిగినప్పుడు మనసులో ఒక సంఘర్షణ మొదలవుతుంది. అలా తన జీవితంలో జరిగిన ఓ ఘటన ప్రభావం నుంచి బయటపడేందుకు హీరో ఎలా ప్రయత్నించాడు అనేది ఈ సినిమాలో ఆసక్తికరంగా మా దర్శకుడు సందీప్ తెరకెక్కించాడు. ఆయన ప్రతి ఫ్రేమ్‌ను డీటెయిల్డ్‌గా తెరకెక్కించారు. ఎడిటింగ్‌లో అనేక వెర్షన్స్ చేశాడు. ఇలాంటి పర్ఫెక్ట్ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీని మీరంతా సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నా. అన్నారు. యాక్ట్రెస్ అవ్యస సిన్హా మాట్లాడుతూ, డ్రీమ్ క్యాచర్ లాంటి గొప్ప చిత్రంలో భాగమవడం సంతోషంగా ఉంది.



# 'విడాముయర్చి' నుంచి లిరికల్ సాంగ్

అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'విడాముయర్చి'. ఈ సినిమా వచ్చే 2025 సంక్రాంతికి విడుదలవుతున్న సంగతి తెలిసిందే. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన విడాముయర్చి సినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ అంచనాలను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళుతూ మేకర్స్ ఈ మూవీ నుంచి సవదీక అనే ఫాస్ట్ బీట్ ఎనర్జిటిక్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుద్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఆయన తనదైన శైలిలో మరో సూపర్బ్ ట్యూన్‌తో సవదీక సాంగ్‌ను కంపోజ్ చేశారు. ఆంథోని దాసన్ పాడిన ఈ పాటను అరివు రాశారు. స్టార్ హీరోలతో భారీబడ్జెట్ చిత్రాలు, వైవిధ్యమైన చిత్రాలతో యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమాలను నిర్మిస్తోన్న ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జి.కె.ఎం.తమిళ్ కుమరన్ నేతృత్వంలో సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. యాక్షన్ కింగ్ అర్జున్, త్రిష ప్రధాన పాత్రల్లో నటించారు. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, రెజీనా కసండ్ర, నిఖిల్ నాయర్ తదితరులు ఇతర పాత్రల్లో మెప్పించనున్నారు. కోలీవుడ్ రాక్ స్టార్ అనిరుద్ సంగీతాన్ని అందిస్తుండగా ఓం ప్రకాష్ ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్, ఎన్.బి.శ్రీకాంత్ ఎడిటర్‌గా, మిలన్ ఆర్ట్ డైరెక్టర్‌గా వర్క్ చేశారు. ఇంకా ఈ చిత్రానికి సుందర్ స్టంట్స్‌ను కంపోజ్ చేయగా, అను వర్దన్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పని చేశారు. సుబ్రమణియన్ నారాయణన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, జె.గిరినాథన్, కె.జయశీలన్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా వర్క్ చేశారు. ఇంకా జి.ఆనంద్ కుమార్ (స్టిల్స్), గోపీ ప్రసన్న (పబ్లిసిటీ డిజైనర్), హరిహరసుతన్ (వి.ఎఫ్.ఎక్స్), సురేష్ చంద్ర (పి.ఆర్.ఒ.తమిళ్), నాయుడు సురేంద్ర కుమార్ ఫణి కందుకూరి (పి.ఆర్.ఒ తెలుగు) సినిమాలో భాగమయ్యారు.



# పింక్ శారీలో శ్రీలీల అల్లరి


ప్రస్తుతం టాలీవుడ్‌లో ఉన్న యంగ్ హీరోయిన్స్‌లో మోస్ట్ వాంటెడ్



హీరోయిన్ ఎవరు అంటే చాలామందికి టక్కున గుర్తొచ్చే పేరు శ్రీలీల. క్రిస్మస్ సందర్భంగా ఇతర ముద్దుగుమ్మల లాగానే శ్రీలీల కూడా కొన్ని స్పెషల్ ఫోటోలు షేర్ చేసింది. పింక్ శారీలో ఉన్న ఫోటోలు షేర్ చేస్తూ నేనే మీ గిఫ్ట్‌ను అంటూ ఫ్యాన్స్‌ను ఆటపట్టించింది. ఇక సినిమాల విషయానికొస్తే.. 2023 చివరి నుండి 2024 మొదటి వారం ప్రతీ నెలా శ్రీలీల నటించిన ఒక సినిమా విడుదల అవుతూ వచ్చింది. తాజాగా పుష్ప 2లో కిస్సిక్ అనే ఐటమ్ సాంగ్ చేసి మళ్లీ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిపోయింది శ్రీలీల. ప్రస్తుతం శ్రీలీల నటించిన దాదాపు మూడు సినిమాలు ఒకే సారి విడుదలకు సిద్ధమవుతున్నాయి.

# 'మార్కో' ట్రైలర్ విడుదల

తెలుగులో పలు సూపర్ హిట్ చిత్రాలలో నటించిన ట్యాలెంటెడ్ మలయాళ యాక్టర్ ఉన్ని ముకుందన్ తన లేటెస్ట్ చిత్రం మార్కోతో బ్లాక్ బస్టర్ సాధించాడు. హనీఫ్ అదేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ ముహమ్మద్ నిర్మించారు, మార్కో డిసెంబర్ 20న మలయాళ థియేటర్లలోకి వచ్చిన భారీ బడ్జెట్ చిత్రం. విడుదలైన తర్వాత ప్రేక్షకులు విమర్శకుల ప్రశంసలను అందుకుని ఘన విజయం సాధించింది. ముఖ్యంగా ఉన్ని ముకుందన్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ప్రత్యేక ప్రశంసలు వచ్చాయి. చిత్రం గ్రిప్పింగ్ యాక్షన్ సన్నివేశాలు, అద్భుతమైన సినిమాటోగ్రఫీ, పవర్ ఫుల్ మ్యూజిక్, మొత్తం టెక్నికల్ కు ప్రశంసలు వచ్చాయి. ఇప్పుడు ఈ బ్లాక్ బస్టర్‌ను జనవరి 1న తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుంది ఎన్వీఆర్ సినిమా. తాజాగా విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ మార్కో ఇంటెన్స్ బ్లడ్ షెడ్ వరల్డ్‌లోకి ఒక గ్లింప్స్‌గా హీరో యాక్షన్‌ప్యాక్డ్ జర్నీని హైలైట్ చేస్తుంది. అది అతని గతాన్ని మనుగడ కోసం హై స్టేక్ బాటిల్‌లో అతను ఎదుర్కోవాల్సిన అనేక మంది శత్రువులను కూడా ప్రజెంట్ చేస్తోంది. ఉన్ని ముకుందన్ టైటిల్ రోల్‌లో ఆదరగొట్టారు, ముఖ్యంగా సినిమా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలలో ఆకట్టుకున్నాడు. అతని పాత్ర సినిమాకు మెయిన్ స్ట్రెంత్‌లో ఒకటి. ఈ చిత్రంలో సిద్దిక్, జగదీష్, అభిమన్యు ఎస్ తిలకన్, కబీర్ దుహాన్ సింగ్, అన్సన్ పాల్, యుక్తి తరేజా కీలక పాత్రలు పోషిస్తున్నారు. చంద్రు సెల్వరాజ్ స్టైలిష్ సినిమాటోగ్రఫీ చిత్రాన్ని విజువల్ ఫీస్ట్‌గా మార్చింది. కెజిఎఫ్, సలార్ ఫేం రవి బస్రూర్ ఇంటెన్స్ స్కోర్‌తో యాక్షన్‌ని ఎలివేట్ చేశాడు. షమీర్ మహమ్మద్ ఎడిటింగ్ నెరేటివ్ వేగంగా సాగేలా చేసింది. ట్రైలర్ తెలుగు ప్రేక్షకులలో సంచలనాన్ని సృష్టించింది, సినిమా గ్రిప్పింగ్ కంటెంట్ విశేషంగా ఆకట్టుకుని హైలీ యాంటిసిపేటెడ్ రిలీజ్‌గా ఆడియన్స్ ముందుకు వస్తోంది. నటీనటులు: ఉన్ని ముకుందన్, సిద్దిక్, జగదీష్, అభిమన్యు ఎస్ తిలకన్, కబీర్ దుహాన్ సింగ్, అన్సన్ పాల్, యుక్తి తరేజా కథ, దర్శకత్వం: హనీఫ్ అదేని, నిర్మాత: షరీఫ్ మహమ్మద్, బ్యానర్: క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: జుమానా షరీఫ్.



29-12pg10exTWLQB.qxd OK:29-12pg10exTWLQB.qxd 1/1/02 7:06 AM Page 1



# వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో.. టాప్-5లో హారిక, రౌనక్



**ఢిల్లీ:** ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్ షిప్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఓపెన్‌విభాగంలో భారత్ నుండి 9 మంది గ్రాండ్ మాస్టర్లు, మహిళల విభాగంలో 8 మంది క్రీడాకారిణులు ఈ మెగా ఈవెంట్‌లో పోటీపడుతున్నారు. న్యూయార్క్‌లో తొలి రోజు ఓపెన్ విభాగంలో 5 రౌండ్ గేమ్‌లు, మహిళల విభాగంలో 4 రౌండ్ గేమ్‌లు జరిగాయి. ఐదు రౌండ్లు ముగిశాక ఓపెన్ విభాగంలో భారత గ్రాండ్ మాస్టర్ రౌనక్ సాధ్వాని 4 పాయింట్లతో ఐదో స్థానంలో ఉన్నాడు. భారత్‌కే చెందిన ఇరిగేశి అర్జున్ 4 పాయింట్లతో 12వ ర్యాంక్‌లోను, ప్రణవ్ 3.5 పాయింట్లతో 32వ ర్యాంక్‌లోను ప్రజ్ఞా ప్రజ్ఞానంద 3 పాయింట్లతో 56వ ర్యాంక్‌లోను, దీప్తాయన్ ఘోష్ 3 పాయింట్లతో 69వ ర్యాంక్‌లోను, హర్ష భరతకోటి 2 పాయింట్లతో 108వ ర్యాంక్‌లో, అరవింద్ చిదంబరం 2 పాయింట్లతో 120వ ర్యాంక్ కార్తీక్ వెంకటరామన్ 1.5 పాయింట్లతో 144వ ర్యాంక్‌లో, 1.5 పాయింట్లతో 156వ ర్యాంక్లో ఉన్నారు. ప్లేయర్ల పాయింట్లు సమంగా ఉంటే మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకులను వర్గీకరిస్తున్నారు. హెల్గీ గ్రేటర్సన్ (ఐస్లాండ్), అలీరెజా ఫిరూజా (ఫ్రాన్స్), షాంగ్లీలు (చైనా)లపై గెలిచిన రౌనక్, సామ్యూల్ సెవియన్ (అమెరికా), రేరాబ్సన్ (అమెరికా)లతో గేమ్‌లను డ్రా చేసుకున్నాడు. డేవిడ్ బ్రాడ్‌స్కయ్ (అమెరికా), విక్టర్ బోలోగన్ (మాల్డోవా), ఫిడేల్ జిమెనెజ్ (అమెరికా), ఎల్తాజ్ సఫార్లీ (అజర్ బైజాన్)లపై గెలిచిన అర్జున్ సామ్యూల్, సెవియన్ (అమెరికా) చేతిలో ఓడిపోయాడు. కాగా మహిళల విభాగంలో నాలుగు రౌండ్ల తర్వాత తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారిక 3.5 పాయింట్లతో నాలుగో ర్యాంక్‌లో నిలిచింది. ఇనా అగ్‌రెస్ట్ (స్వీడన్), నటాలియా జుకోవా (ఉక్రెయిన్), ఉల్వియా ఫతాలియెవా (అజర్‌బైజాన్)లపై నెగ్గిన హారిక, టియోడోరా ఇన్‌జాక్ (సెర్బియా)తో గేమును డ్రా చేసుకుంది. భారత్‌కే చెందిన వైశాలి 3 పాయింట్లతో 15వ ర్యాంక్‌లో, వంతిక అగర్వాల్ 2.5 పాయింట్లతో 35వ ర్యాంక్‌లో, కోనేరు హంపి 2.5 పాయింట్లతో 38వ ర్యాంక్‌లో, సాహితి వర్షిణి 2 పాయింట్లతో 57వ ర్యాంక్‌లో, నూతక్కి ప్రియాంక 2 పాయింట్లతో 61వ ర్యాంక్‌లో, దివ్య దేశ్‌ముఖ్ 2 పాయింట్లతో 70వ ర్యాంక్‌లో, పద్మిని రౌత్ 1.6 పాయింట్లతో 78 ర్యాంక్‌లో ఉన్నారు.



కీలక బాక్సింగ్ డే టెస్టు..

# తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 358

**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ నాలుగో మ్యాచ్‌లో ఎట్టకేలకు టీమిండియా ఫాలో ఆన్ ప్రమాదం నుండి బయటపడింది. మెల్‌బోర్న్‌లో మూడో రోజు శనివారం నితీష్, వాష్టింగ్టన్ సుందర్‌ల వీరోచిత ఇన్నింగ్స్ ఆధారంగా టీమిండియా ఆస్ట్రేలియాపై పునరాగమనం చేసింది. ఓ దశలో ఫాలో ఆన్ ప్రమాదంలో పడిన భారత్ జట్టు అనూహ్యంగా 116 పరుగుల వెనుకంజలో నిలిచేలా చేశారు. దీంతో శనివారం నాడు ఆట ముగిసే సమయానికి టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు నష్టానికి 358 పరుగులు చేసింది. క్రీజులో నితీష్‌రెడ్డి 105 పరుగులతో, మహ్మద్ సిరాజ్ 2 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు. మరో రెండు రోజుల ఆట మిగిలి ఉంది. ఇక ఓవర్‌నైట్ స్కోరు 5 వికెట్లు నష్టానికి 164 పరుగులతో భారత్ మూడో రోజు ఆట ప్రారంభించింది. రిషబ్ పంత్ 6 పరుగులు, రవీంద్ర జడేజా 4 పరుగులు చేసి తమ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లారు. తొలి సెషన్‌లో 28 పరుగుల వద్ద రిషబ్ ఔట్ కాగా, 17 పరుగుల వద్ద రవీంద్ర జడేజా ఔటయ్యారు. ఆ సమయంలో ఇండియా స్కోరు 7 వికెట్లు నష్టానికి 221 పరుగులుగా ఉంది. ఇక్కడ నుండి నితీష్‌రెడ్డి, వాషింగ్టన్ సుందర్ 8వ వికెట్‌కు 285 బంతుల్లో 127 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడం ద్వారా ఫాలో ఆన్‌ను తప్పించారు. 162 బంతుల్లో 50 పరుగులు చేసి సుందర్ ఔటయ్యాడు. ఆస్ట్రేలియా తరపున పాట్ కమిన్స్ 3 వికెట్లు, స్కాట్ బోలాండ్ 3 వికెట్లు తీశారు. నాథన్ లియాన్ 2 వికెట్లు దక్కించుకున్నాడు. కాగా ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగులు చేసింది. ఫలితంగా ఆస్ట్రేలియా 116 పరుగుల స్కోరుతో ఆధిక్యంలో కొనసాగుతోంది.

# క్రికెట్‌లో కాంట్రవర్సీ

## విమర్శల నిర్ణయాలు

## వివాదాల్లో ప్లేయర్లు




**ఢిల్లీ:** క్రికెట్ వందల కొద్దీ వికెట్లు, అంటే టన్నుల కొద్దీ పరుగులు, కళ్లు చెదిరే ఫీల్డింగ్ విన్యాసాలు, అరుదైన రికార్డులు. ఇవి మాత్రమే కాదు, క్రికెట్‌లో అనేక రకాల వివాదాలు కూడా ఉంటాయి. ఈ ఏడాదిలో క్రికెట్‌లో ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌లతో పాటు కొన్ని కాంట్రవర్సీలను కూడా అందించింది. అటు అభిమానులు, ఇటు ఎక్స్‌పర్ట్‌లు తెగ చర్చించేసుకున్న టాప్ 5 వివాదాల గూర్చి తెలుసుకుంటే బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టుల జాబితా నుంచి శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌ను తప్పించి సంచలన నిర్ణయం తీసుకుంది. గత సీజన్‌లో రంజీ ట్రోఫీకి వారు గైర్హాజరవడం వల్ల బీసీసీఐ ఆగ్రహించింది. అయితే నేషనల్ క్రికెట్ అకాడమీ రాబోయే దేశీయ సీజన్ కోసం తమ హై పెర్ఫార్మెన్స్ మానిటరింగ్ ప్రోగ్రామ్‌లో ఇద్దరు ఆటగాళ్లను చేర్చింది. విమర్శకులు ఈ చర్యను తప్పుబట్టారు. మినహాయించిన ఆటగాళ్లకు అకస్మాత్తుగా ఎందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రశ్నించారు. అలాగే 2024 టీ20 ప్రపంచ కప్‌లో దక్షి ణాఫ్రికాపై భారత్ విజయం సాధించింది. సూర్యకుమార్ యాదవ్ బౌండరీ లైన్ అందుకున్న సూపర్ క్యాచ్‌తో మ్యాచ్ మలుపు తిరిగింది. ఈ క్యాచ్ అందుకునే క్రమంలో సూర్యకుమార్ రోప్‌ని టచ్ చేశాడా? లేదా? అని థర్డ్ అంపైర్ చాలా యాంగిల్స్‌లో టెస్ట్ చేశాడు. చివరికి అవుట్ అని ప్రకటించాడు. అయితే సూర్యకుమార్ యాదవ్ రోప్‌కి తగిలాడని, భారత్‌కు ప్రయోజనం చేకూర్చేలా నిర్ణయం ఉందనే ఆరోపణలు వినిపించాయి. ఇక కీలక మ్యాచ్‌లో డెసిషన్ రివ్యూ సిస్టమ్ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ఆస్ట్రేలియన్ ఉమెన్స్ ప్లేయర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ ఎల్‌బీడబ్ల్యూగా అవుట్ అయింది. అంపైర్ అవుట్ ఇచ్చాక, ఆమె రివ్యూ కోరింది. లెగ్ స్టంప్ వెలుపల బంతి పిచ్ అయిందని థర్డ్ అంపైర్ అవుట్ కాదని ప్రకటించాడు. అయితే లిచ్‌ఫీల్డ్ బాల్ ఆడేముందు స్టాన్స్ మార్చిందని, ఆమె రైట్ హ్యాండ్ బ్యాటింగ్ ఆడినట్లు పరిగణించాలని భారత ప్లేయర్లు వాదించారు. అంపైర్ వ్యవహరించిన తీరుపై పెద్ద ఎత్తున చర్చలు నడిచాయి. కాగా ఐపీఎల్ మాజీ కమీషనర్ లలిత్ మోదీ షాకింగ్ పాడ్‌కాస్ట్‌తో క్రికెట్ ప్రపంచాన్ని షేక్ చేశారు. చెన్నై సూపర్ కింగ్స్ యజమానులు అంపైర్ నిర్ణయాలను తారుమారు చేయడం, బంతులను మార్చడం, వేలంలో రిగ్గింగ్ చేయడం వంటి అనైతిక పద్ధతులను అనుసరించినట్లు ఆరోపించారు. ఈ ఆరోపణలు తీవ్ర చర్చలకు దారితీశాయి. కొందరు లలిత్ వ్యాఖ్యలను నిరాధారమైనవని కొట్టిపారేశారు. మరికొందరు పూర్తి విచారణకు డిమాండ్ చేశారు. మరో సంఘటనలో 2024లో ఐపీఎల్ అభిమానులకు హార్దిక్ పాండ్య టార్గెట్ అయ్యాడు. దాదాపు ప్రతి మ్యాచ్‌లో పాండ్యపై ముంబయి ఫ్యాన్స్ వ్యతిరేకత వ్యక్తం చేశారు. ముంబయి ఇండియన్స్‌కి తిరిగి రావడానికి గుజరాత్ టైటాన్స్‌ను వదిలేశాడనే పుకార్లు వినిపించాయి. రోహిత్ శర్మ ఉండగా కెప్టెన్సీ తీసుకోవడం వివాదాస్పమైంది. ఈ తీరు ముంబయి అభిమానులకే కాదు, ఐపీఎల్ అభిమానులకు కూడా నచ్చలేదు.



# కబడ్డీ లీగ్ టైటిల్ పోరుకు రెడీ

## అర్హత సాధించిన హరియానా, పాట్నా

**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పికేఎల్)-2024 టైటిల్ పోరుకు రంగం సిద్ధమైంది. సెమీ ఫైనల్స్ ముగిసిన అనంతరం టైటిల్ పోరులో ఏఏజట్లు ఉన్నాయనేది తేలిపోయింది. సెమీఫైనల్స్‌లో హరియాణా స్టీలర్స్ వరుసగా రెండో సారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. పూణేలో జరిగిన తొలిసెమీఫైనల్లో హరియాణా స్టీలర్స్ 28-25 పాయింట్ల తేడాతో యూపీ యోధాస్‌ను ఓడించింది. తాజా సీజన్లో తిరుగులేని ఆధిపత్యంతో గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన హరియాణా స్టీలర్స్ సెమీస్‌లోనూ అదేజోరు కొనసాగించింది. ఆద్యంతం హోరాహోరీగా సాగిన పోరులో తొలి అర్ధభాగం ముగిసేసమయానికి హరియాణా 12-11తో ముందంజలో నిలిచింది.

ద్వితీయార్థంలో ప్రత్యర్థిని ఆలౌట్ చేసి ఒత్తిడితోకి నెట్టి చివరి వరకూ దాన్ని కొనసాగించిన స్టీలర్స్ తుది పోరుకు చేరింది. హరయాణా తరపున శివమ్ పతారె 7 పాయిం ట్లు, వినయ్ 6 పాయింఉట్లు సాధించారు. రాహుల్ సత్పా ల్ 5 పాయింట్లతో ట్యాక్లింగ్‌లో అదరగొట్టాడు. ఓవరరాల్‌గా ఈ మ్యాచ్లో స్టీలర్స్ 15 రెయిడ్ పాయింట్లు సాధించగా, యూపీ యోధాస్ 18 రెయిడ్ పాయింట్లు ఖాతాలో వేసుకుంది. అయితే డిఫెన్స్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన స్టీలర్స్ ప్రత్యర్థిని ఒకేసారి ఆలౌట్ చేయడంతో పాటు, మరో రెండు ఎక్స్ట్రా పాయింట్లు సాధించి ముందంజ వేసింది. యూపీ యోధాస్ తరపున స్టార్ రెయిడర్ గగన్‌గౌడ 10 పాయింట్లతో పోరాడగా, భవానీ రాజ్‌పుత్, హితేశ్ చెరో 5 పాయింట్లు సాధించారు. కాగా రెండోసెమీ ఫైనల్లో మూడు సార్లు చాంపియన్ పట్నా పైరెట్స్ 32-28 పాయింట్ల తేడాతో మరో మాజీ చాంపియన్ దబంగ్ ఢిల్లీపై గెలుపొందింది. ఆధిక్యం చేతులు మారుతూ సాగిన పోరులో ఆఖర్లో ఒత్తిడిని అధిగమించిన పైరెట్స్ విజయతీరానికి చేరింది.

# టెస్టులో జింబాబ్వే జోరు

## అఫ్ఘానిస్థాన్ మ్యాచ్‌లో 586 పరుగులు



**ఢిల్లీ:** అఫ్ఘానిస్థాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో రెండో రోజు కూడా జింబాబ్వే జోరే కొనసాగింది. దీంతో ఆ జట్టు తమ టెస్టు చరిత్రలో అత్యధిక స్కోరు నమోదు చేసింది. కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ (176 బంతుల్లో 104; 10 ఫోర్లు), బ్రియాన్ బెనెట్ (124 బంతుల్లో 110 నాటౌట్; 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీలతో మొత్తం మూడు శతకాల మోత మోగింది. తొలిరోజు ఆటలో సీన్ విలియమ్స్ సెంచరీ సాధించాడు. ఓవర్‌నైట్ స్కోరు 4 వికెట్లు నష్టానికి 363 పరుగులతో రెండో రోజు ఆట కొనసాగించిన జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 135.2 ఓవర్లలో బారీగా 586 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. 2001లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో జింబాబ్వేచేసిన 9 వికెట్ల నష్టానికి 563 పరుగుల స్కోర్ ఇప్పటి వరకూ అత్యధిక పరుగులు కాగా, ఇప్పుడు దాన్ని సవరించింది. ఓవర్‌నైట్ బ్యాటర్లలో విలియమ్స్ ఎంతోసేపు నిలువలేదు. ఇర్విన్ తర్వాత వచ్చిన బెనెట్‌తో ఇన్నింగ్స్ను నడిపించాడు. ఈ క్రమంలో ఇద్దరు సెంచరీలు పూర్తిచేసుకున్నారు. టెయిలెండర్లు న్యుమన్ న్యామ్‌హురి (26; 2 ఫోర్లు, 1 సిక్స్), ముజరబని (19; 1 ఫోర్, 1 సిక్స్) చేసిన పరుగులతో జింబాబ్వే అత్యధిక స్కోరు సాధించింది. అఫ్ఘానిస్థాన్ బౌలర్లలో ఘజన్ఫర్ 3, నవీద్ జద్రాన్, జహీర్ ఖాన్, జియావుర్ రహ్మాన్ తలా 2 వికెట్లు తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన అఫ్ఘానిస్థాన్ ఆట ముగిసే సమయానికి 30 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 95 పరుగులు చేసింది. ఓపెనర్లు సిదిఖుల్లా అతల్ (3), అబ్దుల్ మాలిక్ (23; 1 ఫోర్) నిష్క్రమించగా, రహ్మ త్ షా (49 బ్యా టింగ్; 5 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ హష్మతుల్లా షాహిది(16 బ్యాటింగ్; 3 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. అఫ్ఘాన్ ఇంకా 491 పరుగులు వెనుకబడిఉంది.

# వాణిజ్యం

# బంగారానికి పెరిగిన డిమాండ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** నిఫ్టీ, ఎస్అండ్ పీ 500 ఇండెక్స్ కంటే ఎక్కువ రాబడి ఈ ఏడాది బంగారం అందించింది. మార్కెట్ నిపుణుల లెక్కల ప్రకారం దాదాపు 27 శాతం రాబడితో ఈ ఏడాదిని ముగించనుంది. బంగారం వినియోగం పెరగడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక పరిస్థితులు దీనికి కారణం గా చెప్పవచ్చు. 2024వ సంవత్సరం బంగారానికి బాగా కలిసి వచ్చింది. మరి 2025లో ఈ మార్కెట్ మరింత పెరగవచ్చనే అంచనాలు నెలకొన్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత ఊహించిన విధంగానే డాలర్ బలపడింది. దీంతో నవంబర్ నుంచి బంగారానికి కొంతమెరుపువచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలోని మూడో త్రైమాసికంలో బులి యన్ మొత్తం డిమాండ్ వంద బిలియన్ డాలర్ల ను దాటింది. 2010 తర్వాత 2024లోనే బంగారం ధర బాగా పెరిగింది. ఈ లోహానికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దానికి పలుకారణాలున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని దేశాలలో యుద్దాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఒక దేశంపై మరొకటి దాడులు చేసుకుంటున్నాయి ఇజ్రాయెల్ - ఇరాన్, ఉక్రెయిన్ - రష్యాల మధ్య జరుగుతున్న యుద్దాలతో భయాందోళనలు కలుగుతున్నాయి. అలాగే సిరియాలో బషర్ అల్ అసద్ పాలన పతనంతో రాజకీయ గందరగోళం నెలకొంది. ఇలాంటి సమయంలో బంగారంపై పెట్టుబడులు పెట్టడమే సురక్షి తమని ప్రజలు భావిస్తున్నారు. వివిధదేశాలకు చెందిన సెంట్రల్‌బ్యాంకులు ఈ యేడాది బంగారాన్ని బాగా కొను గోలు చేశాయి. అలాగే యూఎస్ ఫెడ రల్ రిజర్వ్ బ్యాంకు రేటు తగ్గింపులు కూడా బంగారాన్ని ఆకర్షణీయంగా మార్చాయి. ద్రవోల్బణం నుంచి రక్షణ కోరుకునే పెట్టుబడిదారులు బంగారం కొనుగోలుకు ఆసక్తి చూపారు. ఈ యేడాది అక్టోబర్ 30వ తేదీన బంగారం ఔన్సు ధర ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 2788.54 డాలర్లకు చేరింది. వచ్చే యేడాది ఈధర మరింత పెరుగుతుందనే అంచనాలు ఉన్నాయి. 2025 డిసెంబర్ నాటికి 30,000డాలర్లకు చేరుతుందని చెబుతున్నారు. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజీసీ) అంచనాల ప్రకారం, ఆసియాలోని ఈక్విటీలు, రియల్‌ఎస్టేట్ నుంచి వచ్చే యేడాది బంగారానికి పోటీ ఎదురవుతుంది.



# మార్కెట్‌కు తొలి ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్స్ వచ్చే యేడాది జనవరిలో తన ప్రీమి యం ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారు సైబర్ స్టర్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు పూర్తి చేసింది. ఈ నేపథ్యం లో ఈ కారు ప్రత్యేకతలు, ఫీచర్ల ను వెల్లడించింది. మంచి డ్రైవింగ్ అనుభూతి కలిగేలా కొత్త కారును రూపొందించారు. దీని పనితీరు, పరిధి. ఇతర అంశాల గురించి తెలుసుకుందాం. దేశంలోనే అత్యంత ఖరీదైన ఎలక్ట్రిక్ కారుగా సైబర్ స్టర్ ఎంజీ ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఈకంపెనీ నుంచి జేఎస్ ఈవీ, కామెట్ ఈవీ, విండ్సర్ ఈవీ కార్లు విడుదలైన సంగతి తెలిసిందే. వీటి జాబితాలో కొత్తగా సైబర్ స్టర్ చేరనుంది. దేశంలోని ఎంజీ కంపెనీకి చెందిన డీలర్ షిప్‌ల ద్వారా మాత్రమే ఈ కారు విక్ర యాలు జరుగుతాయి. ఇందు కోసం 12 ప్రధాన నగరాల్లో 12 కొత్త, ప్రత్యేకమైన లగ్జరీ షోరూమ్‌లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. సైబర్ స్టర్ కార్లను ప్రారంభంలో పరిమిత సంఖ్యలోనే సరఫరా చేస్తారు. ఎంజీ ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారు ప్రత్యేకతల విషయానికి వస్తే ఈవీ వెనుక ఐదు లింక్ ఇండిపెండెంట్ సస్పెన్షన్, ఫ్రంట్ డబుల్ విష్ బోన్, ఏరో డైనమిక్ కమ్ బ్యాక్ డిజైన్ తో ఆకట్టుకుంటోంది. అలాగే దేశంలో సీజర్ డోర్లు కలిగిన మొట్టమొదటి ఎలక్ట్రిక్ కారు ఇదే కావడం విశేషం. భద్రత కోసం డ్యూయల్ రాడార్ సెన్సార్లు, యాంటీ పించ్ మెకానిజం ఏర్పాటు చేశారు. ఈ ఓపెన్ టాప్ స్పోర్ట్స్ కారు పొడవు 4,533ఎంఎం, వెడల్పు 1,912 ఎంఎం, ఎత్తు 1,328 ఎంఎం, వీల్ బేస్ 2,689 ఎంఎం ఉంటాయని సమాచారం. ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారు ప్రీమియం సెగ్మెంట్‌లో సైబర్ స్టర్ అత్యంత శక్తివంతంగా ఉంటుందని భావిస్తున్నారు. దీనిలో 77 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. ఇది సన్నగా ఆకట్టుకునేలా ఉంటుంది. దీన్ని ఒక్కసారి పూర్తిగా ఛార్జింగ్ చేస్తే 570 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. కారు ముందు, వెనుక చక్రాలపై డ్యయల్ ఎలక్ట్రిక్ మోటారును అమర్చారు. దీని నుంచి 503 బీహెచ్ పీ శక్తి, 710 ఎన్ఎం టార్కు విడుదల అవుతుంది. గంటకు 200 కిలోమీటర్ల కంటే ఎక్కువ గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు.



# పిఎం సహాయనిధికి పోటెత్తిన విరాళాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** కోవిడ్ మహమ్మారి తర్వాత పీఎం సహాయనిధికి విరాళాలు పోటెత్తాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పీఎం సహాయనిధికి రూ.912 కోట్ల విరాళాలు వచ్చాయి.స్వచ్ఛందవిరాళాలుగా రూ.909.64 కోట్లు, విదేశీ విరాళాలుగా రూ.2.57 కోట్లు వచ్చాయి. విరాళాలతో పాటు, వడ్డీ ఆదాయంగా రూ.170.38 కోట్లు కూడా పీఎం కేర్స్‌కు ముట్టాయి. ఇందులో రూ.154 కోట్లు సాధారణ ఖాతాలపై వడ్డీ ద్వారా, విదేశీ విరాళాల ఖాతా నుంచి 16.07కోట్లు వచ్చాయి. ఇంకా రూ.225 కోట్లు రీఫండ్‌ల రూపంలో వచ్చాయి. కేంద్రం సహా ఇతర రాష్ట్రాలు నిర్వహించే ప్రభుత్వ ఆస్పత్రులకు 50 వేల మేడ్ ఇన్ ఇండియా వెంటిలేటర్లు అందజేయడంతో రూ.202 కోట్లు రీఫండ్‌లుగా వచ్చాయి. రూ.439కోట్లు పంపిణీ కాగా.. 2022-23ఆర్థిక సంవత్సరంలో పీఎం సహాయనిధి నుంచి అవసరాలకోసం మొత్తం రూ.439 కోట్లను పంపిణీ చేసింది. పిల్లల కోసం రూ.346 కోట్లు, 99,986 ఆక్సిజన్ కాన్సం ట్రేటర్ల సేకరణకు రూ.91,87కోట్లు.. రీఫండ్‌లపై రూ.1.51కోట్లు, ఇతర ఛార్జీలరూపంలో రూ.24 వేలు ఖర్చయ్యాయి. 2022-23 ఆర్థిక సంవత్సరం చివరినాటికి బ్యాలెన్స్ రూ.6,284 కోట్లుగా ఉంది. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరం చివరినాటికిరూ.5,416 కోట్లతోపోలిస్తే 16శాతం ఎక్కువ. 2020-21 చివరినాటికి రూ.7,014 కోట్లు,2019-20 చివరి నాటికి రూ.3,077 కోట్లుగా పీఎం సహాయనిధి ముగింపు బ్యాలెన్స్ ఉంది. మొత్తంమీద పీఎం సహాయనిధికి 2019-20నుండి2022-23వరకు ఇలా నాలుగేళ్లలో మొత్తం రూ.13,605కోట్లు విరాళాలు అందాయి. స్వచ్ఛంద విరాళాలు రూ.13,067 కోట్లు కాగా.. విదేశీ విరాళాలు రూ.538 కోట్లుగా ఉన్నాయి.





# వచ్చే యేడాదిలో భారత్ ఎగుమతులకు కొత్త అవకాశాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** భారత్ ఎగుమతులు భవిష్యత్తులో మరింత వేగంగా పెరగనున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా అధిక విలువైన మెషినరీ, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో సామర్థ్యాన్ని పెంచుకుంటున్న నేపథ్యంలో అంతర్జాతీయ సవాళ్లను అధిగమించి అవకాశాలను భారత్ అందిపుచ్చుకోగలదని వారు చెబుతున్నారు. ప్రపంచ అనిశ్చితి, ఇతరసంఘర్షణలు ఉన్నప్పటికీ, 2025లో దేశం నుంచి ఎగుమతులు గణనీయంగా పెరగనున్నాయి. వచ్చే నెలలో అమెరికాలో కొత్త ప్రభుత్వం చైనా, మెక్సికో, కెనడాలపై అధిక సుంకాలను విధిస్తే, ఆ అవకాశాలను భారతీయ ఎగుమతిదారులు అందిపుచ్చుకుని ప్రయోజనం పొందవచ్చు. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రయత్నిస్తే ఎర్ర సముద్ర సంక్షోభం ఓ కొలిక్కి రావొచ్చు. తద్వారా రవాణాలో ఉన్న ఇక్కట్లు తొలగుతాయి. ప్రపచం సరఫరా మెరుగుపడి, వ్యాపారులకు షిప్పింగ్ ఖర్చులు తగ్గుతాయి. ఇదే సమయంలో అదనపు సుంకాలు ఎగుమతిదారులపై ప్రభావం చూపుతున్నాయి. భారతీయ వస్తువులపై మన ప్రభుత్వం తరహాలోనే సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ధోరణి ఎగుమతి రంగంపై ఒత్తిడి కలిగించవచ్చు. మరో వైపు యూరోపియన్ యూనియన్ గ్రీన్ రెగ్యులేషన్స్, కార్బన్ బోర్డర్ అడ్జస్ట్‌మెంట్ మెకానిజం (సిబిఎఎం),అటవీ నిర్మూలన చట్టాలు కూడా ఎగుమతి ఖర్చుల పెంపు, స్వేచ్ఛావాణిజ్య చర్చలను క్లిష్టతరం చేయనున్నాయి. అంతర్జాతీయంగా వివిధ సవాళ్లు ఉన్నప్పటికీ అధిక విలువైన రంగాల మద్దతుతో భారత్ ఎగుమతుల రంగంలో తన సత్తాను చాటుందని థింక్ ట్యాంక్ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ చెప్పారు.



# ఈ యేడాదిలో లగ్జరీ కార్ల విక్రయాలు రయ్..రయ్

**ముంబై, డిసెంబరు 28:** దేశంలో లగ్జరీ కార్లపై మోజు పెరుగుతోంది. రూ.50 లక్షలకు పైబడి ప్రీమియం మోడల్ విక్రయాలు ఈ ఏడాది మెరుగైన వృద్ధిని నమోదు చేశాయి. 2024లో గంటకు సగటున ఆరు కార్లు చొప్పున అమ్ముడయ్యాయి. ఐదేళ్ల క్రితం గంటకు రెండు చొప్పున మాత్రమే లగ్జరీ కార్ల అమ్మకాలు జరగ్గా.. నేడు అవి రెండు రెట్లు పెరిగాయి. సంపన్నులు పెరగడం, అభిరుచులు మారడం ఇందుకు కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో మరిన్ని కొత్త మోడల్స్‌ను తీసుకొచ్చేందుకు కార్ల కంపెనీల తయారీ ఆలోచన చేస్తోంది. 2020లో దేశీయంగా ప్రీమియం విక్రయాలు 20,500గా నమోదయ్యాయి. 2021లో ఆ సంఖ్య 28,600కు చేరగా, 2022లో 38వేలు, 2023లో 48 వేలుగా నమోదయ్యాయి. 2024లో ఈ సంఖ్య తొలిసారిగా 50వేల మార్కు దాటొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఇందులో మెర్సిడెస్ బెంజ్ అత్యధిక మార్కెట్ వాటాతో ముందు వరుసలో నిలిచింది. 2024లో సుమారు 20 వేల యూనిట్ల మార్కును అందుకోబోతోంది. ఈ కేలెండర్ సంవత్సరం తొలి 9 నెలల్లోనే 13శాతం వృద్ధితో 14,379 వాహనాలను ఈ సంస్థ విక్రయించింది. బీఎం డబ్ల్యూ 5శాతం వృద్ధితో తొలి 9 నెలల్లో 10,556 కార్లను విక్రయించింది.సప్లయ్ చైన్ అవరోధాల మూలంగా ఆడియా ఇండియా సంస్థ.. విక్రయాల్లో 15 శాతం క్షీణత నమోదు చేసింది.



# థర్డ్ పార్టీ యాప్స్‌తో చెల్లింపులకు ఓకే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** యూపీఐ లావాదేవీల విషయంలో భారత్ దూసుకుపోతోంది. రోజురోజుకు యూపీఐ చెల్లింపు వ్యవస్థ మరింత మెరుగు పడుతోంది. ఈ యూపీఐ చెల్లింపుల విధానంలో ఆర్బీఐ కీలక మార్పులు చేసింది.ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ (పిపిఐ) లను అందిస్తున్న కంపెనీల వాలెట్లలో ఉన్న మొత్తాన్ని ఇక నుంచి థర్డ్ పార్టీ మొబైల్ అప్లికేషన్లను వినియోగించి చెల్లింపులు చేసుకునే విధానంమార్పులు చేసింది. ఈ మేరకు ఆర్బీఐ ఓ సర్క్యులర్ జారీ చేసింది. కేవైసీ చేసుకున్న వినియోగదారులు ఈ థర్డ్ పార్టీ యాప్స్ నుంచి లావాదేవీలు చేసుకోవచ్చని ఆర్బీఐ తెలిపింది. సాధారణంగా కొంత డబ్బును ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాల్లో (పిపిఐలు) ముందుగా డిపాజిట్ చేయవచ్చు. వాటిని వాలెట్లు లేదా ప్రీపెయిడ్ కార్డులు అని పిలుస్తారు. మీరు వాటి ద్వారా యుపిఐ, ఆన్‌లైన్ లావాదేవీలకు చెల్లింపులు చేయవచ్చు. మీ బ్యాంక్ ఖాతాతో సంబంధం లేకుండా పిపిఐ డబ్బును ఖర్చు చేసుకునే వెలుసుబాటు ఉంటుంది. ప్రస్తుతానికి, ఈ చెల్లింపులను పీపీఐ ప్రొవైడర్ నుండి యూపీఐ ద్వారా చేయవచ్చు. ఇప్పటి నుండి ఈ పీపీఐలను ఏదైనా యూపీఐ యాప్‌కి లింక్ చేసుకుని లావాదేవీలు జరుపుకోవచ్చని ఆర్బీఐతెలిపింది. వాలెట్, యూపీఐ యాప్ వేర్వేరు కంపెనీల యాజమాన్యంలో ఉన్నప్పటికీ, వినియోగదారులు తమ వాలెట్‌లను యూపీఐ యాప్‌కి కనెక్ట్ చేయవచ్చు. అంటే వాలెట్‌లోని మొత్తాన్ని వినియోగదారు ఇతర యూపీఐ అప్లికేషన్‌లలో కూడా ఉపయోగించవచ్చు. ఉదాహరణకు.. మీరు మీఫోన్‌పే, పేటిఎంవాలెట్‌లో ఒక మొత్తాన్ని డిపాజిట్ చేశారని అనుకుందాం. ఇంతకుముందు,కంపెనీలు ఉపయోగించినప్పుడు మాత్రమే ఈ మొత్తాన్ని చెల్లింపుల కోసం ఉపయోగించుకునేందుకు అవకాశం ఉండేది. ఇప్పుడు మీరు మీ ఫోన్‌పే వాలెట్‌లోని డబ్బుతో చెల్లించడానికి ఇతర యుపిఐ యాప్‌లను ఉపయోగించవచ్చు. ఇది డిజిటల్‌గా చెల్లించేటప్పుడు వినియోగదారులకు కొత్త సౌలభ్యాన్ని అందిస్తుంది. ముఖ్యంగా గిఫ్ట్ కార్డులు, మెట్రో రైల్ కార్డులు, డిజిటల్ వాలెట్‌లను ఉపయోగించే పీపీఐ వినియోగదారులు మరింత ఉపయోగకరంగా ఉంటుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.